
వేదాంగాలు

జ్యోతిష్యం

300 ముఖ్యమైన యోగములు



సదాశివ సమారంభాం
గురు దక్షిణామూర్తి
గురు వేదవ్యాస మహర్షి
గురు శుక మహర్షి
గురు నారద మహర్షి
గురు వాల్మీకి మహర్షి
గురు శ్రీకృష్ణ
శంకరాచార్య మధ్యమాం
గురు దత్తాత్రేయ
గురు బాబాజీ
గురు గౌతమ బుద్ధ
గురు ఆదిశంకరాచార్య
గురు రామానుజాచార్యులు
గురు జ్ఞానేశ్వర్
గురు రవిదాస్
గురు కబీర్ దాస్
గురు చైతన్య మహా ప్రభువు
గురు నానక్
గురు రాఘవేంద్ర స్వామి
గురు వీరబ్రహ్మేంద్ర స్వామి
యోగి వేమన
అస్మదాచార్య పర్యంతాం
గురు త్రైలింగ స్వామి
గురు లాహిరి మహాశయ
గురు రామకృష్ణ పరమహంస, అమ్మ శారదాదేవి
గురు వివేకానంద
గురు సాయి బాబా
గురు అరబిందో
గురు రమణ మహర్షి
గురు యోగానంద
గురు భక్తివేదాంత ప్రభుపాద
గురు మళయాళస్వామి
గురు విద్యాప్రకాశానందగిరి
గురు చంద్రశేఖర పరమాచార్య
వందే గురుపరంపరాం..

నన్ను "నేను" తెలుసుకోవటానికి

నన్ను "నేను" మార్చుకోవటానికి

"నేను" గా ఉండటానికి

మరియు అత్యుత్తమ జీవన విధానానికి

కావలసిన భక్తి,జ్ఞాన,కర్మ,ధర్మ సమాచారం ఒకచోట తెలుగులో ఉచితంగా!

సాధారణంగా వేదాంతం తెలుసుకోవాలనే కోరిక వుంటుంది, కాని గ్రంధాలు అందుబాటులో లేవు. ఇంకొకరి దగ్గర గ్రంధాలు వుంటాయి, కాని జిజ్ఞాసువులకి ఎక్కడ ఉన్నవో తెలియదు. అలాగే కొన్ని లైబ్రరీ లో కొన్ని రకాల పుస్తకాలు మాత్రమే లభ్యం అవుతున్నాయి. కనుక తమవంతుగా భక్తి,జ్ఞాన ప్రచారార్ధం మహానుభావులైన **మోహన్ పబ్లికేషన్స్** వెబ్ సైట్ వారు ఉచితంగా విలువైన గ్రంధాలను ఆన్ లైన్ ద్వారా eBOOK(PDF) రూపంలో అందిస్తున్నారు. వారు చేస్తున్న జ్ఞాన యజ్ఞానికి సాయి రామ్ కూడా తమవంతుగా సహాయం చేసే కార్యక్రమంలో భాగంగా వారి గ్రంధాలను సాయి రామ్ ద్వారా కూడా అందచేస్తున్నాము, ఇందుకు మేము వారికి కృతజ్ఞత తెలియచేసుకుంటున్నాము. కనుక ప్రతి ఒక్కరు ఈ సదవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. ఇందుకు సహాయం చేసిన అర్కైవ్ వెబ్ సైట్(https://archive.org), గూగుల్ వెబ్ సైట్(https://www.google.co.in),మైక్రోసాఫ్ట్ సైట్(http://www.microsoft.com) వారికి కూడా మేము ఋణపడివున్నాము. సాయి రామ్ సేవక బృందం కోరుకొనేది ఒక్కటే, ప్రతి ఇల్లు ఆధ్యాత్మిక జ్ఞాన గ్రంధాలతో నిండిపోవాలన్నదే మా కోరిక.

ఈ గ్రంధాలను ఉచితంగా ఆన్ లైన్ లో చదువుటకు, దిగుమతి(డౌన్లోడ్) చేసుకొనుటకు గల మార్గాలు:

1) **మోహన్ పబ్లికేషన్స్** వారి వెబ్ సైట్: http://www.mohanpublications.com/
2) సాయి రామ్ వెబ్ సైట్: http://www.sairealattitudemanagement.org
3) సాయి రామ్ గూగుల్ సైట్: https://sites.google.com/site/sairealattitudemanagement
4) అర్కైవ్ వెబ్ సైట్: https://archive.org/details/SaiRealAttitudeManagement

ఈ జ్ఞాన యజ్ఞం పై గల సలహాలు,సూచనలకు సేవక బృందాన్ని సంప్రదించుటకు: sairealattitudemgt@gmail.com
సాయి రామ్ భక్తి,జ్ఞాన సమాచారం: https://www.facebook.com/SaiRealAttitudeManagement
సాయి రామ్ భక్తి,జ్ఞాన సంబంధ వీడియోలు: https://www.youtube.com/user/sairealattitudemgt


ఈ జ్ఞాన యజ్ఞంలో ప్రతి ఒక్కరు పాల్గొని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని,మీరు సంతృప్తులైతే మరొక సాధకునికి, జిజ్ఞాసువులకు మార్గం చూపించగలరని ఆశిస్తున్నాము.

SaiRealAttitudeManagement(SAI RAM) - సాయి నిజ వ్యక్తిత్వ నిర్వహణ(సాయి రామ్)

* సర్వం శ్రీ సాయి నాథ పాద సమర్పణమస్తు *

మోహన్ పబ్లికేషన్స్ వారి వెబ్ సైట్:


http://www.mohanpublications.com/



అతి విశిష్టం ఈ దానం!

"దానాలలోకెల్లా ఆధ్యాత్మిక విద్యాదానం చాలా శ్రేష్ఠమైంది! దాని తరువాతిది లౌకిక జ్ఞానదానం, ప్రాణదానం, అన్నదానం" అని వ్యాసమహర్షి చెప్పారు.

మన ఆధ్యాత్మిక జ్ఞానం భారతదేశ హద్దులలో నిలిచి పోకూడదు. లోకమంతటినీ ఆవరించాలి! ఇలా లోకవ్యాప్తమైన ధర్మప్రచారాన్ని మన పూర్వులు చేశారు. హైందవ వేదాంతం ఎన్నడూ ఈ దేశం దాటి పోలేదని చెప్పేవారూ, మతప్రచారార్థం తొలిసారిగా, పరదేశాలకు వెళ్ళిన సన్న్యాసిని నేనే అని చెప్పేవారూ, తమ జాతిచరిత్ర నెరుగని వారే! ఇలాంటి సంఘటనలు ఎన్నోసార్లు జరిగాయి. అవసరమైనప్పుడల్లా, భారతీయ ఆధ్యాత్మిక జ్ఞానప్రవాహం వెల్లువలా లోకాన్ని ముంచెత్తుతూ వచ్చింది.



రాజకీయ ప్రచారాన్ని రణగొణధ్వనులతో, యోధులతో సాగించవచ్చు. అగ్నిని కురిపించి, కత్తిని ఝళిపించి, లౌకిక జ్ఞానాన్నీ, సంఘనిర్మాణ విజ్ఞానాన్నీ విరివిగా ప్రచారం చేయవచ్చు. కానీ ఆధ్యాత్మిక జ్ఞానదానం కళ్ళకు కనిపించకుండా, చెవులకు వినిపించకుండా కురుస్తూ, రోజా పువ్వుల రాసుల్ని వికసింపజేసే మంచులాగా నిశ్శబ్దంగా జరగవలసి ఉంది. భారతదేశం నిరాడంబరంగా, లోకానికి మళ్ళీ మళ్ళీ చేస్తూ వచ్చిన దానమిదే!

మిత్రులారా! నేను అవలంబించే విధానాన్ని తెలియజేస్తాను వినండి. భారతదేశంలోనూ, ఇతర దేశాల్లోనూ మన పారమార్థిక ధర్మాలను బోధించడానికి తగినవారుగా మన యువకుల్ని తయారు చేయడానికై భారతదేశంలో కొన్ని సంస్థలను నెలకొల్పాలి! ఇప్పుడు మనకు కావలసింది బలిష్ఠులు, జవసంపన్నులు, ఋజువర్తనులు, ఆత్మ విశ్వాసపరులు అయిన యువకులు. అలాంటి వారు నూరుమంది దొరికినా, ప్రపంచం పూర్తిగా పరివర్తన చెందగలుగుతుంది!!

ఇచ్ఛాశక్తి తక్కిన శక్తులన్నిటి కన్నా బలవత్తరమైంది. అది సాక్షాత్తూ భగవంతుని దగ్గరి నుండి వచ్చేదే కాబట్టి దాని ముందు తక్కినదంతా లొంగిపోవలసిందే. నిర్మలం, బలిష్ఠం అయిన 'ఇచ్ఛ' (సంకల్పం) సర్వశక్తిమంతమైంది. దానిలో మీకు విశ్వాసం లేదా? ఉంటే మీ మతంలోని మహోన్నత ధర్మాలను ప్రపంచానికి బోధించడానికై కంకణం కట్టుకోండి. ప్రపంచం ఆ ధర్మాల కోసమై ఎదురుచూస్తోంది. అనేక శతాబ్దాలుగా ప్రజలకు క్షుద్రసిద్ధాంతాలు నేర్పడం జరిగింది. వారు వ్యర్థులని ప్రపంచమంతటా బోధలు జరిగాయి. ఎన్నో శతాబ్దాల నుండి వారు ఈ బోధనల వల్ల భయభ్రాంతులై, పశుప్రాయులైపోతున్నారు. తాము ఆత్మస్వరూపులమనే మాటను వినడానికైనా వారెన్నడూ నోచుకోలేదు. "నీచాతినీచుడిలో కూడా ఆత్మ ఉంది. అది అమృతం, పరమ పవిత్రం, సర్వశక్తిమంతం, సర్వవ్యాపకమైనది" అని వారికి ఆత్మను గురించి చెప్పండి. వారికి ఆత్మవిశ్వాసాన్ని ప్రసాదించండి. ❖

మూలం: శ్రీ రామకృష్ణ ప్రభ - ఫిబ్రవరి 2014

గ్రంథ పరిచయం

డాక్టర్ **బి.వి. రామన్** జ్యోతిష గ్రంథావళి

మూడు వందల ముఖ్యమైన యోగములు

THREE HUNDRED IMPORTANT COMBINATIONS

ఆంగ్ల మూలము

డాక్టర్ బెంగుళూరు వెంకట రామన్

తెలుగు అనువాదం

పుచ్చా శ్రీనివాసరావు ఎమ్.ఏ. జ్యోతిషం

ఈ గ్రంథం కావలసిన యెడల :

మోహన్ పబ్లికేషన్స్

కోటగుమ్మం, అజంతాహోటల్ ఎదురుగా

రాజమండ్రి. 1. ఫోన్ : 2462565

వెల రు. **125-00**

మూడువందల ముఖ్యమైన యోగములు

Three Hundred Importanat Combinations

ఆంగ్ల మూలం : డాక్టర్ బి.వి. రామన్

తెలుగు అనువాదం :

పుచ్చా శ్రీనివాసరావు

ఎమ్.ఏ.జ్యోతిషం

ప్రథమ ముద్రణ :

జూన్, 2007

ప్రచురణ కర్తలు

ఋషి ప్రచురణలు

సోల్ డిస్ట్రిబ్యూటర్స్ :

మోహన్ పబ్లికేషన్స్

కోటగుమ్మం, అజంతాహోటల్ ఎదురుగా

రాజమండ్రి. 1. ఫోన్ : 2462565

అనువాదకుని మనవి

డా॥బి.వి.రామన్ గారి గ్రంథములన్నీ అత్యంత ప్రజాదరణ పొందినవైనప్పటికి వీటిలో కొన్ని గ్రంథములు వాసి చేత విషయముచేత అత్యుత్తమమైనవిగా పరిగణించబడ్డాయి. జ్యోతిష్యంలో పాండిత్యము కలిగిన పండితులనుండి జ్యోతిష విద్యార్థులు,ఔత్సాహికులకు అత్యంత ఉపయోగకరమైన యోగములు గురించి తెలియచేయబడిన ప్రామాణిక గ్రంథము మీ చేతులలో ఉన్న "**మూడువందల ముఖ్యమైన యోగములు**" అనే గ్రంథము. శ్రీ బి.వి.రామన్‌గారి ప్రతిభ పాఠకులకు తెలిసి ఉండడంతో వారిని గురించి ప్రత్యేకముగా వివరించనవసరము లేదని భావిస్తున్నాను.

ప్రామాణిక గ్రంథములలో చెల్లాచెదురుగా ఉన్న అనేక యోగాలను క్రమపద్ధతిలో కూర్చి తగు ఉదాహరణలతో వివరణలతో కూర్చడం ఈ రచన యొక్క విశేషము. ఇంతకు ముందు శతయోగమంజరి అని 100యోగాలను వివరించే చిన్న పుస్తకము లభ్యము వుతున్నా అది పాఠకుల అవసరాలను సంపూర్ణముగా తీర్చలేదనే చెప్పవచ్చును.

ఈ పుస్తకంలో యోగములు,అరిష్టములు వాటి లక్షణములు, ఫలితములు,వాటికి సంబంధించిన వివరణలు అవసరమైన చోట ఉదాహరణలతో సవివరంగా సాగుతుంది. అంతేకాక యోగముల బలాబలములను నిర్ణయించే విధానము తెలియచేయబడింది. ఈ యోగములు వర్తమానములో ఏ విధంగా ఉపయోగిస్తున్నది, ఈనాటి పరిస్థితులలో ఏ విధంగా మార్పులు చేసుకోవలసింది తెలియచేసినది చక్కగా వివరించారు.

బి.వి.రామన్ గ్రంథాలన్నిటిని తెలుగు పాఠకులకు అందివ్వాలనే కోరిక కలిగిన ఋషి ప్రచురణల అధినేత శ్రీ ఆకుల పవన్‌కుమార్‌గారు ఎంతైనా అభినంద నీయులు. నా ఈ కృషికి కారకులైన మా గురువు గారు రాష్ట్రపతి సన్మాన గ్రహీత,జ్యోతిష విజ్ఞాన భాస్కర బ్రహ్మశ్రీ మధుర కృష్ణమూర్తి శాస్త్రిగారికి నా మనః పూర్వక ప్రణామాలు తెలియచేస్తున్నాను.

ఈ గ్రంథము మీ అభిప్రాయములను తెలియచేయవలసిందిగా కోరుతూ..

జ్యేష్ఠ శు.దశమి — **పుచ్చా శ్రీనివాసరావు**

23-5-13, వందనపువారి వీధి, సత్యన్నారాయణపురం,విజయవాడ.11, సెల్-89777 65444

10వ ప్రచురణకు ముందుమాట

"**మూడు వందల ముఖ్య యోగములు**" (Three Hundred Important Combinations) 10ముద్రణను మీ ముందు ఉంచుతున్నందుకు నేను సంతోషి స్తున్నాను. ఈ ముద్రణలో కొన్ని పుటలను తిరిగి వ్రాయడం,అవసరమైన కొన్ని చోట్ల సంస్కరించడం జరిగింది.

ఈ పుస్తకము చివరలో అనుబంధములో కాలసర్పయోగమును గురించి వివరించడంతో ఎటువంటి సందేహము లేకుండా ఈ రచన విలువ మరింత పెరిగిందని తలుస్తున్నాను. సులభముగా గ్రహించడానికి వీలుగా వరుస క్రమములో యోగములను ఇవ్వడం జరిగింది.

నా పుస్తకాలపై చూపుతున్న మక్కువకు, నాపై చూపుతున్న ఆదరణకు పాఠక మహాశయులకు నేను సర్వదా కృతజ్ఞుడను. ఈ పుస్తకము 9వ ప్రచురణ తాలుకు మలి ముద్రణ అమ్మకాలు ఈ గ్రంథ ముద్రణకు ముందు కొన్ని మాసములలోనే పూర్తవ్వడం, నా ప్రచురణలపై ప్రజలకు గల ఆసక్తిని తెలియ చేస్తున్నాయి.

ఈ పుస్తక మలిముద్రణ సమయంలో నాకు సహకరించిన నా కుమార్తె గాయత్రిదేవి(రామన్)వాసుదేవ్‌కు, అచ్చుతప్పులు లేకుండా శ్రద్ధతో ప్రూపులు చూసి, సవరించిన నా కుమారులు బి.నిరంజన బాబు మరియు బి.సచ్చిదానందబాబులకు మరియు ఆకర్షణీయముగా ముద్రించిన మెసర్స్ ఐ.బి.హెచ్ ప్రకాశన్‌కు చెందిన శ్రీపి.యన్.కామత్ మరియు శ్రీ అనంతరామ్ గార్లకు నేను సర్వదా కృతజ్ఞుడను.

బెంగుళూర్ — **బి.వి.రామన్**

25.7.1983

ముందుమాట

మానవుని సాంఘిక జీవితంలో వివిధ రకాలుగా ప్రయోజనాన్ని కలిగించే శాస్త్రములలో అత్యంత ప్రాధాన్యత కలిగినది జ్యోతిష్యశాస్త్రము. మానవుని అవసరాలు కోరికలు జ్యోతిష్యపరమైన విచారణకు, పరిశీలనకు ఎల్లప్పుడు ప్రేరేపణ శక్తులుగా ఉంటున్నాయి. ఈ కారణములే మానవజీవితంలో వివిధ సందర్భాలలో ఏర్పడే ఘటనలకు జ్యోతిష్యఫలశాస్త్రమునకు గల అవినాభావ సంబంధాన్ని తెలియ చేస్తున్నాయి. జీవితంలో విజయం సాధించడంలో శుభాశుభ సంఘటనల పాత్రవిశేషంగా ఉంటుంది. జ్యోతిషార్ధంలో యోగము అనే మాటకు సంపదలు, కీర్తి, స్థితి, అధికారము, అన్నిటా వ్యతిరేకత, అనారోగ్యం, దురదృష్టం అని చెప్పుకున్నా ఇవన్ని -పూర్వ జన్మలలో చేసుకున్న పాపపుణ్యాలకు ఫలితములుగా ఈ జన్మలో అనుభవించవలసినవని చెప్పవచ్చును. మరో మాటలో చెప్పాలంటే వర్తమాన పరిస్థితులను ప్రభావితం చేసే భౌతిక, మానసిక స్థితులు గ్రహముల యొక్క విభిన్నమైన కలయికలు లేదా గ్రహయోగములుగా చెప్పవచ్చును. కొంత ప్రయత్నంతో ఈ లక్షణాలను కొనసాగించవచ్చును. ఆధిక్యతను సూచించే ఈ లక్షణాలు ఎల్లప్పుడు ఫలితాలను కలిగిస్తూ ఉంటాయని చెప్పవచ్చును. ఖచ్చితంగా చెప్పాలంటే యోగములన్ని గ్రహముల కలయికలైనా, అన్ని గ్రహముల కలయికలు యోగములు అవ్వవు. కొన్ని గ్రహముల ప్రత్యేకమైన కలయికలే యోగములుగా చెప్పబడ్డాయి. ఈ పుస్తకములో ప్రత్యేకమైన యోగములు అంటే ఉన్నతిని కలిగించేవి మానసిక శారీరక లక్షణాలుగా లేదా సంపదలకు సూచనలుగా శుభాశుభములను సూచించే వాటిని గురించి వివరంగా చర్చించడం జరిగింది. ఈ యోగములను సేకరించి కూర్చడం సులభమైన విషయమైనా అందులో ముఖ్యమైనవి జీవితంలోని వివిధ సంఘటనలకు సంబంధించిన వాటిని ఏర్చి కూర్చడం అత్యంత క్లిష్టమైన, ఇబ్బందులతో కూడుకున్న విషయములని చెప్పవచ్చును.

ఈ కారణములచే విశేషమైన పరిశోధనతో కూడిన ఈ రచన, కూర్చబడిన పద్ధతి ఆధారంగా ఈ గ్రంథమును పరిశోధనా గ్రంథమని నేను భావిస్తున్నాను. నా ఉద్దేశంలో ఆధునిక జ్యోతిషశాస్త్రవేత్తలు పరిశోధనలకు అవకాశము కలిగి జ్యోతిష ఫలశాస్త్రముయొక్క సారముగా నిర్దుష్టంగా ఫలితాలను తెలియచేయగలిగిన గ్రహయోగములు అవికూర్చిన విధానము వంటి విషయములపై పరిశోధనలను ఉపేక్షిస్తున్నారు. ఆధునిక రచయితలుసైతం ఏవో కొన్నిముఖ్యమైన

రాజయోగములు, అరిష్టయోగములపై వ్యాఖ్యానించడం మినహా మిగిలిన మిగిలిన యోగముల విషయమై నిర్లిప్తతగా ఉన్నారని చెప్పవచ్చును. ఈ కారణములచే కొన్ని సంవత్సరములుగా ఫలిత భాగమునకు అవసరమైన యోగములకు సంబంధించిన నిర్దుష్టమైన వివరణాత్మకమైన గ్రంథముయొక్క అవసరం ఏర్పడడం జరిగింది. ఈ అవసరాన్ని ఈ గ్రంథము సమర్ధవంతంగా తీర్చిందనే తలుస్తున్నాను. చాలాకాలం క్రితమే ఈ అవసరాన్ని గమనించినవారు మా పితామహులు. ప్రొఫసర్ బి.సూర్యనారాయణ రావు గారు శతయోగమంజరి అనే అద్భుతమైన గ్రంథమందు ముఖ్యమైన యోగముల గురించి చర్చించడం జరిగింది. అయినే ఖచ్చితమైన ప్రణాళికతో ముఖ్యమైన యోగములను క్రమ పద్ధతిలోకూర్చి అనుభవ ఉదాహరణలతో ఒక గ్రంథమునందు అంద చేయాలని, అది జ్యోతిష విద్యార్ధుల భవిష్యత్ పరిశోధనలకు ఉపకరించాలని కోరుకుంటూ నిర్మించినది.

ఈ కారణముచే 300 ముఖ్య గ్రహయోగములు అనే ఈ గ్రంథమును పలు ఉదాహరణలతో తెలియచేయడం వలన అనుభవముతోకూడిన జ్ఞానమును కలిగిస్తుందని చెప్పవచ్చును. ఈ యోగములను తెలుసుకోవడానకి సాధరణ గణిత జ్ఞానము సరిపోతుంది. విలక్షణమైన విషయములతో కూడిన అనేక ఉదాహరణలను ఇందు తెలియచేయుటచే ఏ మాత్రము కష్టము లేకుండా ఆయా యోగములను సమర్ధవంతంగా అర్ధంచేసుకునే వీలువుంటుంది. అనుభవములో ఈ యోగములను ఏవిధంగా ఉపయోగించుకోవచ్చునో పలు ఉదాహరణలను అనుసరించి తెలుసుకునే అవకాశము కల్పిస్తుంది.

అన్ని గ్రహముల కలయికలను ప్రధానముగా రెండు విభాగములుగా విభజించ బడ్డాయి. అవి యోగములు మరియు అరిష్టములుగా చెప్పబడ్డాయి.. సాధరణముగా యోగము అనే మాటకు కలయిక అనే అర్ధం ఉన్నా అనుభవములో అదృష్టమును కలిగించేది అనే అర్ధంలో ఈ పదము వాడబడుతోంది. అరిష్టములు అనగా దురదృష్టమును కలిగించేది అనే అర్ధం చెప్పుకున్నా దీనిని ఒక విధంగా యోగమనే చెప్పవచ్చును. ఈ యోగములు రాజయోగములు (రాజకీయాధికారము కలిగించేవి) ధనయోగములు(సంపదలను కూర్చేవి)జ్ఞానయోగములు (ఆధ్యాత్మికోన్నతిని కలిగించేవి) గా చెప్పబడ్డాయి.

యోగములను ఏ విధముగా విచారణ చేయవచ్చుననే విషయాన్ని మొదటి పుటలలో తెలియచేయబడింది. ప్రత్యేకమైన పద్ధతిలో జ్యోతిష్యాన్ని అభ్యసించే జ్యోతిష్య విద్యార్ధుల ఉపయోగార్ధం వివిధ యోగములను విచారణ చేసే విధానము తెలియచేయబడింది. ప్రత్యేక యోగములైన నాభసయోగములును

అనుభవ ఉదాహరణల సాయంతో తెలియచేయడం జరిగింది. ఆశ్రయ అకృతి యోగములను సరియైన వివరణలతో వివరించడం గమనించవచ్చును.

ఈ గ్రంథములోని రెండవ భాగములో జ్యోతిష విద్యార్థులకు అత్యంత ముఖ్యమైన రాజయోగములు, అరిష్టయోగములు, నీచభంగరాజయోగములను వివరించడం జరిగింది. ఈ గ్రంథము చివరలో గ్రంథములోని విషయాన్ని సంక్షిప్తీకరించి వివరించడం జరిగింది. అదే విధంగా ఇందులోనే ఒక ఉదాహరణ జాతకమునందు వివిధయోగములను నిర్ణయించి బలసాధనచేసి ఫలితములు తెలియచేసే విధానము, ఆ యోగములు ఎప్పుడు అనుభవములోకి వచ్చేది తెలియచేయబడింది.

ప్రామాణిక గ్రంథములందు వివరించబడిన యోగములను క్రమపద్ధతిలో పేర్చి ఈ గ్రంథము కూర్చబడినది. మొట్ట మొదటగా చెల్లాచెదురుగా అనేక చోట్ల ఉన్న విషయాలను ప్రణాళికా బద్ధమైన రూపమునిచ్చి వినియోగించడానికి వీలుగా అమూల్యమైన గ్రంథముగా యోగ్యత పొందుటకు కారకుడైన నేను తగిన గుర్తింపు పొందడానికి అర్హత కలిగిన వానినని భావిస్తున్నాను. ప్రత్యక్షముగా గమనించవలసిన మరో అంశము ఈ రచనలో 150 మంది జీవించి ఉన్న వ్యక్తుల జాతకములను సందర్భానుసారము వివిధ యోగములందు విచారణచేయడం జరిగింది.

నా పాఠకులలో పండితులు,మేధావులు,విద్యార్థులు, అనునిత్యం వీటిని అనుభవంలో పరిశీలిస్తున్నవారు ఉన్నారు. వీరందరిలో వేరువేరుగా ఉన్న ఆలోచనా సరళిని, సమస్యల నివారణ పద్ధతులను అనుసరించి అనుభవములో ఉపయోగించుకునే విధముగా ఈ గ్రంథము వివరించబడినది. అత్యంత క్లిష్టమైన విషయములు సులభ గ్రాహ్యముగా తెలియచేసే ప్రయత్నం చేయుటచే సాధరణ పాఠకుల మెప్పు పొందగలదని ఆశిస్తున్నాను. ఈ గ్రంథములో తెలియచేసిన యోగములు జ్ఞానమును పెంపొందించుకోవడంలో పాఠకులకు మరింత ప్రేరణ కలిగిస్తుందని ఆశిస్తున్నాను.

బెంగుళూర్ — బి.వి. రామన్

21 జూలై 1947

విషయసూచిక

ఓం శ్రీ మహాగణాధిపతయే నమః

అధ్యాయము 1

పరిచయం

మానవ జీవితముతో ముడిపడిన ముఖ్య వ్యవహారములైన అదృష్టము, దురదృష్టము, మరణము, అనేక శారీరక మానసిక ఒత్తిడులు మరియు సంబంధాలు, ఆర్థిక విజయములు లేదా ఇబ్బందులు, వంటి ముఖ్య సంఘటనలకు కారణమైన గ్రహ యోగములను "**మూడువందల ముఖ్యయోగములు**" అనే పేరుతో ఈ పుస్తకమును పాఠకుల ముందు ఉంచడమే దీని ఉద్దేశం.ప్రతి మనిషికి తనజీవితము గురించి, బంధువులు ఆత్మీయుల గురించి ప్రతి విషయము ఎంతో కొంతైనా తెలుసు కోవాలని ఉంటుంది. ఈ మూడు వందల యోగములు జీవితానికి సంబంధించి వివిధ ఘట్టాలను గురించిన జ్ఞానమును, అవి తనకు ఏవిధంగా శుభత్వమును కలిగించేది అశుభములైన సమయానుకూలముగా చేసుకోవలసిన నివారణలను తెలుసుకునే అవకాశము ఉంటుంది.

మానవ జీవితము రెండు ప్రధాన భాగములుగా విభజించవచ్చును. అవి యోగములు మరియు అరిష్టములు లేదా అదృష్టము దురదృష్టములు. యోగమనగా ప్రతి విషయములోను అంటే ఆరోగ్యము,వ్యక్తిత్వము,రాజరీయంగా విజయము, ఆర్థిక లాభములు, మంచి విద్య, మానసిక స్థైర్యం, శరీరారోగ్యం, మంచి భార్య, యోగ్యులైన సంతానము,మంచి మిత్రులు, బంధువులు మంచి ప్రవర్తన మరియు ఇతర మార్గములలో సుఖసంతోషాలు మొ.న విషయాలలో విజయము పొందడం- ఇవన్ని అదృష్టములుగానే పరిగణింపబడతాయి.

అరిష్టములు అనబడే దురదృష్టమంటే అనేక రకములైన కష్టాలు, చింతనలు, ఇబ్బందులు,శారీరక మానసిక ఇబ్బందులై అనారోగ్యము,మానసిక వైకల్యములు, ఆర్థికనష్టములు, దుస్సంతానము,కటుత్వము కలిగిన భార్య, బంధుమిత్రులతో సఖ్యత లేకపోవడం, క్రూర స్వభావము,పాపబుద్ధి మరియు ఇతర మార్గములలో ఏర్పడే ఇబ్బందులను కష్టములుగా పరిగణించబడతాయి. ఈ కారణములచే ఈ 300 ముఖ్య యోగములు జ్యోతిష్య విద్యార్థులకు మరియు పాఠకులకు విశేషంగా ఉపయోగిస్తుందని చెప్పవచ్చును. ఈ యోగములను సులువుగా అర్థంచేసుకునే ఉద్దేశంతో అవసరము అనుకున్న చోటుల తగు వివరణలను వివరములను ఇవ్వడానికి ప్రయత్నించాను.

సాధారణ పరిశీలన

ఈ పుస్తకములో 12 భావములకు సంబంధించి సాధారణ కలయికల కంటే భిన్నంగా ప్రామాణిక గ్రంథములలో చెప్పబడిన 300 ముఖ్యయోగములను లేదా గ్రహముల కలయికలను ఎక్కువ భాగం నేను వివ రించడం జరిగింది. '**యోగము**' అనే మాటకు అర్థం వివరించడం కష్టం. అయినా యోగము అనే మాటకు మాములు అర్థం చెప్పుకుంటే జాతకమునకు బలము కలిగించే లేదా అందలి జీవమును తొలగించే(అవయోగము) కొన్ని గ్రహముల ఖచ్చితమైన లేదా ప్రత్యేకమైన కలయిక అని చెప్పవచ్చును.

మీరు జ్యోతిశ్శాస్త్రమునకు సంబంధించిన ప్రామాణిక గ్రంథమును పరిశీలిస్తే అందు ప్రతి లగ్నమునకు కొన్ని గ్రహములను యోగకారకులు అని చెప్పడం గమనించి ఉంటారు. ప్రత్యేకమైన యోగములకు సంబంధించి ఈ పుస్తకములో ఇటువంటి విషయములను పరిగణనలోకి తీసుకోలేదు. కేంద్ర కోణాధిపతుల కలయికలు రాజయోగమునకు కలిగిస్తాయి. ఇవి ఆ యోగము యొక్క విలువను మరింతగా పెంచుతాయనే విషయాన్ని కొంతమేర పరిగణనలోకి తీసుకోవడం లేదా మార్పులతో తీసుకోవడం జరిగింది.

రాహు		చంద్ర శని	
ల	రాశి		రవి
			కుజ బుధ శుక్ర
	గురు		కేతు

ఉదాహరణకు ఇక్కడ తెలియచేసిన జాతకమును పరిశీలించండి. గురు, చంద్రులు కలసి కేంద్రములందు లేదా కోణములందున్న అది గజకేసరియోగము అవుతుంది. ఇక్కడ చంద్ర గురులు షష్ఠ లాభాధిపతులుగా ఈ జాతము నందు 4, 9 అధిపతులుగా ఉన్నపుడు ఇచ్చే యోగముతో సమానమైన యోగము కలిగించలే లేరు. మరొలా చెప్పాలంటే ఆధిపత్యముచే ఏర్పడిన పాపత్వం గజకేసరి యోగ ప్రభావమును విశేషంగా తగించిందని చెప్పవచ్చును.ఇటువంటి వివరణను తెలియచేయడానికి ఎటువంటి పద్ధతులు పాటించవలసి ఉంటుంది. వాటి ఫలితములు ఎలాఉంటాయి? ఇటువంటి ముఖ్యమైన ప్రశ్నలకు సవివరముగా సమాధానములు చెప్పే ప్రయత్నం చేస్తాను.

యోగము యొక్క బలము

యోగము ఒకటి కంటే ఎక్కువ గ్రహముల కలయికచే ఏర్పడుతుంది. స్వభావాన్నిబట్టి గ్రహములు మూడు రకాలని చెప్పబడ్డాయి. అవి శుభులు, పాపులు మరియు సములు.

నైసర్గిక విభజనను అనుసరించి గురుడు,శుక్రుడు,శుభులతో కలసిన బుధుడు, పూర్ణ చంద్రుడు శుభులైతే, రవి కుజ,శని, పాపులతో కలసిన బుధుడు పాపగ్రహములు అవుతారు. ప్రత్యేకముగా పేర్కొన్న సందర్భములలో తప్ప

శుభులు పాపులు అనేది పాపాధిపతులు శుభాధిపతులు అనే అర్థములో గ్రహించవలసి ఉంటుంది.

(1) లగ్నాధిపతి (2) 5,9 స్థానములకు అధిపతులు, (3) నైసర్గిక పాపులైన కేంద్రాధిపతులు శుభులు లేదా శుభాధిపతులు అవుతారు. (1) 3,6,11 స్థానములకు అధిపతులు, (2) నైసర్గిక శుభులైన కేంద్రాధిపతులు పాపులు లేదా పాపాధిపతులు అవుతారు.

2,12పతులైన గ్రహములు నైసర్గిక సమగ్రహములుగా చెప్పబడి మిగిలిన గ్రహముల కలయికతో శుభాశుభఫలితములలో దేనినైనా కలుగచేస్తారు. జాతక చంద్రికను అనుసరించి 8పతి పూర్ణ పాపగ్రహము అని చెప్పబడినా అనుభవములో సమ గ్రహముగా తీసుకోవచ్చును. వీటినన్నిటిని ఈ విధంగా విభజించవచ్చును.

శుభ గ్రహములు	లగ్నాధిపతి, 5,9లకు అధిపతులు మరియు 4,7,10 స్థానములకు అధిపతులైన పాపగ్రహములు.
పాపగ్రహములు	3,6,11లకు అధిపతులు మరియు 4,7,10లకు అధిపతులైన శుభగ్రహములు.
సమగ్రహములు	2,8 మరియు 12వ స్థానాధిపతి.

అష్టమాధిపతిగా రవి,చంద్రులు మినహా మిగిలిన గ్రహములు పాపగ్రహములు అవుతాయి. ఈ విషయంలో వివాదములకు పోకుండా అష్టమాధిపతిని యోగముల విషయమై చేసే పరిశీలనలో సమ గ్రహముగా తీసుకోచ్చును.

ఇక్కడ ఒక ముఖ్య విషయమును గమనించవలసి ఉంది.

పైన చెప్పుకున్న శుభ,పాప,సమ గ్రహములలో మనము రెండు భావములకు ఆధిపత్యము వచ్చిన గ్రహములను విడిచిపెట్టాము. ఉదాహరణకు కుంభ లగ్నము వారికి కుజుడు దశమాధిపతిగా–కేంద్రాధిపతిగా–శుభుడు. దీనితో పాటు తృతీయ స్థానమునకు ఆధిపత్యము రావడంతో పాపగ్రహముగా చెప్ప వచ్చును. మరోలా చెప్పాలంటే నైసర్గిక పాపిగా కుజుడు కేంద్రాధిపత్యము పట్టడంచే శుభునిగా చెప్ప బడినను తృతీయాధిపత్య ఫలితములను ప్రభావితం చేస్తాడు. రవి. చంద్రులు కాకుండా మిగిలిన గ్రహములకు రెండేసి స్థానములకు ఆధిపత్యము ఏర్పడుటచే ఆ గ్రహము శుభుడా లేదా పాపగ్రహమా అనే విషయాన్ని రెండు ఆధిపత్యములను పరిగణనలోకి తీసుకుని పరిశీలించవలసి ఉంటుంది. దీనిని రెండు కారణములను ప్రభావితం చేస్తాయి. అవి (1) ఏర్పడిన మరొక ఆధిపత్యము (2) కలయికలు. మరొక ఆధిపత్యం అనేది ఆయా లగ్నములపై ఆధారపడి ఉంటుంది. ఉదాహరణకు మీనము లగ్నము వారికి కుజుడు

ద్వితీయ,భాగ్యాధిపతి అయితే మేష లగ్నమువారికి లగ్న అష్టమాధిపతి అవ్వడం జరిగింది. కాబట్టి శుభాశుభగ్రహములను నిర్ణయించడంలో లగ్నంయొక్క పాత్ర అత్యంతముఖ్యమైనది.

ఇపుడు వివిధ గ్రహముల యొక్క స్థితిని వివరంగా పరిశీలిద్దాం.

రవి–1,4,7,10,9 స్థానములకు అధిపతిగా అంటే సింహ,వృషభ,కుంభ, వృశ్చిక, మేష ధనుర్లగ్నము వారికి శుభుడు. 2,12,8వ స్థానములకు అధిపతిగా కర్కాటక,కన్య,మకర లగ్నములవారికి సముడు. 3,6,11 స్థానములకు అధిపతిగా మిధున తులలకు పాపి అవుతాడు.

చంద్ర–1,5,9 స్థానములకు అధిపతిగా కర్కాటక,మీన,వృశ్చికముల వారికి శుభుడు. 2,12,8 స్థానములకు అధిపతిగా మిధున,సింహ,ధనుర్లగ్నములవారికి సముడు. 3,6,11,4,7,10లకు అధిపతిగా వృషభ,కుంభ,కన్య,మేష,మకర,తులా లగ్నములవారికి శత్రువు అవుతాడు.

కుజ–1,8(మేషము) 2,7(వృషభము) 2,9(మీనము) 3,10(కుంభము) 4,9 (సింహము) 5,10(కర్కాటకము) 5,12(ధనస్సు) మరియు 7,12 (వృషభము) లగ్నముల వారికి శుభుడు.రెండవ భావమునకు ఆధిపత్యముచే శుభాశుభత్వములలో మార్పుచేయడం జరిగింది.(ఉదాహరణకు ధనుర్లగ్నమునకు పంచమ కోణాధిపతిగా శుభత్వము వ్యయాధిపత్యముచే సమత్వం ఏర్పడినవి. వీటిలో త్రికోణాధిపత్యము బలీయము కనుక వ్యయాధిపత్య సమబలము చేరడంతో కుజుని శుభునిగా పరిగణించబడినది.)1,6(వృశ్చికము)లకు అధిపతిగా కుజుడు సముడైతే,3,11 (కన్య)4,11 (మకరం) మరియు 6,11(మిధునము) వారికి శత్రువు అవుతాడు.

బుధుడు–2,5 (వృషభం) 9,6(మకరం) 9,12(తుల) స్థానములకు అధిపతిగా శుభుడు. 1,4(మిధునం) 1,10(కన్య) 5,8(కుంభము) స్థానములకు అధిపతిగా సముడవుతాడు. 3,12 (కర్కాటకం) 4,7(మీనం) 7,10 (ధనస్సు) 8,11(వృశ్చికం) 2,11 (సింహం) మరియు 3,6 (మేషము) లకు అధిపతిగా శత్రువు అవుతాడు.

గురుడు–2,5(వృశ్చికం) 6,9(కర్కాటకం),9,12(మేషం)స్థానములకు అధిపతిగా శుభుడు. 1,4(ధనస్సు) 1,10(మీనం) 5,8(సింహం)స్థానములకు అధిపతిగా సముడవుతాడు. 2,11(కుంభం),3,6(తుల) 3,12(మకరం) 4,7(కన్య) 7,10(మిధునం) 8,11(వృషభము) స్థానములకు అధిపతిగా శత్రువుఅవుతాడు.

శుక్రుడు–1,8 (తుల) 2,9(కన్య) 4,9(కుంభం) 5,10(మకరం) 5,12 (మిధునం) స్థానములకు అధిపతిగా శుభుడు అవుతాడు. 1,6(వృషభం)

స్థానములకు అధిపతిగా సముడు అవుతాడు. 3,10(సింహం) 4,11 (కర్కాటకము) 6,11 (ధనస్సు) 7,12(వృశ్చికం) స్థానములకు అధిపతిగా శత్రువు అవుతాడు.

శని-1,2(మకరం) 1,12(కుంభం) 4,5(తుల) 9,10(వృషభం) స్థానము లకు అధిపతిగా శుభుడు అవుతాడు. 3,4(వృశ్చికం) 5,6((కన్య) 6,7(సింహం) 7,8 (కర్కాటకము) స్థానములకు అధిపతిగా సముడవుతాడు. 2,3((ధనస్సు) 11,12 ((మీనం) 8,9(మిధునం) 10,11(మేషలగ్నము)ల వారకి శత్రువు అవుతాడు.

పైన తెలియచేసిన పధకమును అనుసరించి ప్రతి జాతకమునందలి శుభా శుభాగ్రహములను(నైసర్గిక శుభాశుభగ్రహములు అనే విషయంలో సందిగ్ధం లేకుండా) తెలుసుకోవచ్చును.

ఈ క్రింద ఉదాహృత జాతకములో కుంభ లగ్నమువారికి శుభ,పాప సమ గ్రహముల నిర్ణయించే విధానము పరిశీలించండి.

రాహు		చంద్ర శని	
ల	**రాశి**		రవి
			కుజ బుధ శుక్ర
	గురు		కేతు

శుభులు-రవి(సప్తమాధిపతి),కుజుడు(3,10),శుక్రుడు(4,9) శని(1,12)
సములు-బుధుడు(5,8)
శత్రువులు-చంద్రుడు(6), గురుడు(2,11)

యోగములను విచారణ చేసే విధానము

యోగములను గురించి సరియైన విచారణ చేసేముందు వివిధ గ్రహ ముల బలాబలములను విచారణ చేయవలసి ఉంటుంది. గ్రహముల బల మును తెలుసుకోడానికి రెండు పద్ధతులను'సన్నిహితము' (approximate) మరియునిర్దుష్టము(accurate) అనే పద్ధతులను తెలియచేస్తున్నాను. నిర్దుష్టమైన బలమును సాధించే విధానమును నా '**గ్రహ మరియు భావ ఫలములు**' Graha and Bhava Phalas) అనే పుస్తకములో గణించే విధానముతో గ్రహముల

షడ్వర్గబలసాధనగా తెలియచేసాను. యోగములను విచారణ చేయడానికి గాను షడ్బల సాధన చేసి గ్రహముల బలము సాధించడం కొంత లెక్కలతో కూడుకుని ఉండడం కొందరికి ఈ గణితము కష్టము కలిగించడంతో ఈ సన్నిహిత్వ పద్ధతిని అనుసరించి బలమును సాధించవచ్చును. ఈ పద్ధతిలో సప్తవర్గజ బలసాధనద్వారా సాధించబడుతుంది. ఈ సప్తజవర్గ పద్ధతి పైన తెలియచేసిన గ్రహ మరియు భావఫలములు అనే పుస్తకములో వివరణా త్మంగా తెలియచేయడంతో దానిని ఇక్కడ చర్చించడం లేదు.

నిర్దుష్టముగా బలసాధనచేయలేనివారు మాత్రమే ఈ సన్నిహిత పద్ధతిని పాటించాలని నేను ప్రత్యేకంగా తెలియచేస్తున్నాను. సప్తవర్గ బలమంటే రాశి, హోర, ద్రేక్కాణ, సప్తాంశ, నవాంశ,ద్వాదశాంశ,త్రింశాంశలో గ్రహము లకు స్థితిరీత్యా ఏర్పడిన మిత్ర,శత్రు, సమబలముల సాధన. ఇక్కడ పాఠకులకు ఒకప్రశ్న ఉదయిస్తుంది. సప్తవర్గ బల సాధనలో బలము ఏర్పడి షడ్వర్గబలసాధనలో బలహీనమైనపుడు దేనిని పరిగణించ వలసి ఉంటుంది? దీనికి సమాధానము షడ్వర్గ బలమే ఖచ్చితమైన బలము కావునా దీనినే పరిగణించవలసి ఉంటుంది. ఇకనుండి ఇటువంటి గ్రహబలములను 'స్వాభావిక బలము(Inherent Strength)గా పేర్కోవడం జరుగుతుంది. ఇక తరు వాత బలము గ్రహములున్న స్థానమును అనుసరించి నిర్ణయించే స్థాన బలము (Residential Strength). అనగా భావస్ఫుటము,భావ సంధులు,భావము పొడవులపై ఆధారపడి ఉంటుంది. దీని గురించి నా భారతీయ జ్యోతిష్య సర్వస్వము (Manual of Hindu Astrology) అనే పుస్తకములో సవివరముగా పరిశీలించవచ్చును. యోగబలమును సాధించడానికి ఈ క్రింది వివరములు కావలసివస్తుంది.

1. జాతకములోని శుభాశుభగ్రహములు
2. గ్రహముల అంతర్గత బలము.
3. గ్రహముల స్థాన బలము.

యోగమనేది రెండు గ్రహముల కలయికతో ఏర్పడుతుంది. ఏర్పడిన యోగము శుభగ్రహములతో ఏర్పడినదా లేక పాపగ్రహములతో ఏర్పడినదా అనే విషయాన్ని పరిశీలించవలసి ఉంటుంది. శుభగ్రహములతో ఏర్పడిన యోగము శుభఫలితాలను, పాపగ్రహములతో ఏర్పడిన యోగము వ్యతిరేక ఫలితాలను కలిగిస్తుంది.ఏ గ్రహముల కలయికతో యోగము ఏర్పడుతుందో

ఆ గ్రహములు ఏ గ్రహములచే చూడబడు తున్నది ఏగ్రహములతో కలసినది వారు శుభులా అశుభులా అనే విషయాన్ని పరిశీలించాలి. శుభదృష్టికి 1 రూపము(పాజిటివ్) (అవసరార్థం 1/2,1/4,2/3 బలములను పరిశీలించ వచ్చును) పాపదృష్టికి 1రూపము (నెగెటివ్) బలమును తీసుకోవలసి ఉంటుంది. అదేవిధంగా యోగకారకగ్రహము ఉచ్చలో లేదా నీచలో మిత్ర లేదా శత్రుస్థానములో ఉన్నపుడు ఏ విధంగా బలము ఏర్పడేది ఈ క్రింద వివరముగా పరిశీలించవచ్చును.

ధన బలము(పాజిటివ్ బలము)

(అ) యోగకారకుడు శుభగ్రహమైతే ...1 రూపము
(ఆ) యోగకారకుడు శుభగ్రహంతో కలిస్తే ...1 "
(ఇ) యోగకారకుడు శుభగ్రహంచే చూడబడిన ...1 "
(ఈ)యోగకారకుడు ఉచ్చ లేదా మిత్రస్థానంలో ...1 "

ఋణ బలము (నెగెటివ్ బలము)

(అ) యోగకారకుడు పాపగ్రహమైతే ...1రూపము
(ఆ) యోగకారకుడు పాపగ్రహంతో కలిస్తే ...1 "
(ఇ) యోగకారకుడు పాపగ్రహంచే చూడబడిన ...1 "
(ఈ)యోగకారకుడు నీచ లేదా శత్రుస్థానంలో ...1 "

ధనబలము అధికంగా ఉంటే యోగకారకులుగా శుభయోగములందు విశేషమైన శుభఫలితాలను కలిగిస్తారు. శుభయోగముపై ఋణబలము అధికంగా ఉంటే శుభఫలితముతలు కలిగించడంలో బలహీనులైనా పాప ఫలితములను కలిగించరు. రెండు గ్రహముల కలియికచే ఏర్పడిన యోగములో ఒకగ్రహమునకు స్వాభావికబలము ఎక్కువగాఉంటే ఆ యోగఫలితములను ఆ గ్రహమహాదశలో చూపించగా, షడ్బలంగా బలహీనంగాఉన్న గ్రహఅంతర్దశలలో కొంతమేర ఫలితాలను కలిగిస్తారు. ఈ ఫలితములు ఏవిధంగా ఉండేది ఆగ్రహమున్న రాశని అనుసరించి స్వాభావిక బలమును అనుసరించి ఉంటాయి. పైన చెప్పబడిన పద్ధతిని అనుసరించి ఫలితములను తెలియచేసే విధానము ప్రాచీన ప్రామాణిక గ్రంథములనుండి గ్రహించడం జరిగింది. దీనిని ఒక సరియైన ఉదాహరణతో తెలియచేస్తాను.

జాతకము 1.పుట్టినతేది 8-8-1912 రాత్రి 7,35(ఐ.యస్.టి) 13^0ఉ0, 77^0 తూ 34'.

రాహు		చంద్ర శని	
ల	రాశి		రవి
			బుధ కుజ శుక్ర
	గురు		కేతు

	శని	శుక్ర	
రవి రాహు	అంశ		
ల			చంద్ర బుధ కేతు
	గురు	కుజ	

స్వాభావిక బలము		స్థానబలము	
రవి	6.2	రవి	24 శాతం
చంద్ర	8.9	చంద్ర	40 "
కుజ	6.4	కుజ	31 "
బుధ	6.3	బుధ	80 "
గురు	6.9	గురు	90 "
శుక్ర	5.0	శుక్ర	37 "
శని	6.8	శని	95 "

శుభాశుభగ్రహములు-కుంభ లగ్నమువారికి శుక్ర,రవి,శని,కుజులు శుభులు. బుధుడు సముడు. గురు,చంద్రులు శత్రువులు అవుతారు.

గురు,చంద్రులు పరస్పర కేంద్రములలో ఉండడంచే గజకేసరియోగము ఏర్పడడం గమనించవచ్చును.

యోగకారకులు-

గజకేసరియోగమును సూచించే గ్రహములు గురు,చంద్రులు.

పాపాధిపతిగా చంద్రుడు	...	- 1 రూపము
శుభాధిపతి శనితో చంద్రుని కలయిక	...	+1 "
చంద్రుని ఉచ్చస్థితి	...	+1 "
చంద్రుని దృష్టి బలము	...	-1/2 "
మొత్తం బలం		+1/2 రూపము

పాపధిపతిగా గురుడు	...	-1 రూపము
మిత్రస్థానములో గురుని బలము	...	+1 "
గురునిపై శుభుడైన శని వీక్షణ	...	+1 "
శుభుడైన కుజ మరియు ఇతర దృష్టులు	...	+11/4 "

మొత్తం బలం	...	+21/4 "

అయితే చంద్రుడు శుభగ్రహమైనా గురుడు మరింత శుభగ్రహమని చెప్పవచ్చును. షడ్బలరీత్యా చంద్రుడు గురునికంటే ఎక్కువ బలము కలిగి ఉండడం జరిగింది. ఈకారణంచే చంద్రుడు ఎక్కువుగా యోగించి ప్రత్యే కంగా చతుర్థస్థాన ఫలితములను ప్రభావితం చేస్తే గురుడు దశమాధిపత్య ఫలితములను ఎక్కువగా ప్రభావితం చేసాడు. అయినప్పటికి చంద్రమహాదశ ఈజాతకులకు యోగించక పోవడం, ఇతర గ్రహఅంతర్దశలలో అంతర్దశా నాధునిగా 40% ఫలితాలను మాత్రమే కలిగించడం మరొకవైపు గురుడు 90%ఫలితాలను కలుగచేసే బలము కలిగి తనదశలో ద్వితీయ, లాభాధి పతిగా దశమాధిపతి ఫలితాలను ప్రభావితం చేసాడు.

వీటిని క్రోడీకరిస్తే

(1) గురుమహాదశలో మిగిలినఅంతర్దశల బలాన్ని అనుసరించి సంపూర్ణ ఫలితాలను పొందడం జరిగింది.

(2) ఈ యోగమునకు సంబంధించి గురుమహాదశ చంద్రాంతరం అత్యున్న తమైన ఫలితాలను కలిగించింది. చంద్రుడు 40% బలముతో చతుర్థ భావ ఫలితాలను కలిగించడం జరిగింది.

(3) ఇతర గ్రహమహాదశలలో చంద్రాంతరములందు కొద్దిమేర మాత్రమే ఫలితములను కలిగించింది.

(4) ఇతర గ్రహముల మహాదశలు గురు అంతర్దశలు చక్కగా యోగించి నవి. పైన తెలియచేయబడినపద్ధతి అనుకూలమైనదైనను జాగ్రత్తగా పరిశీలించ వలసి ఉంటుంది. ఈవిషయంలో పాఠకులు మరింతగా పరిశీ లించమని కోరుతున్నాను. ఇదే విధంగా పరిశీలించడం ద్వారా మిగిలిన యోగములను చక్కగా పరిశీలించవచ్చును.

ఈక్రింద తెలియచేయబోయే యోగములు ప్రత్యేకమైన పద్ధతిలో కాకుండా ఇచ్చినా(కొన్ని అరుదైనయోగములు) కొన్ని యోగములు సాధరణ జాతకములలో సులువుగా పరిశీలించే విధంగా రూపొందించడం జరిగింది.

1. గజకేసరి యోగము

నిర్వచనం-చంద్రుని నుండి కేంద్రములలో గురుడు ఉన్నపుడు ఈ కలయికను గజకేసరియోగము అంటారు.

ఫలితములు-అనేకసంబంధబాంధవ్యములు, సభ్యత,ఉదారగుణము, గ్రామ పట్టణ నిర్మాణములు చేయుట లేదా వీరిపై అధికారము,ఆమరాణా నంతం పేరు ప్రఖ్యాతులు కలిగి ఉంటారు.

వివరణ-ఈ యోగ ఫలితములను నిర్వచించడంలో అనేకచోట్ల భేదాలు కనిపిస్తున్నాయి. ప్రామాణిక గ్రంథకర్తలు ఈ యోగములో జన్మించినవారు గ్రామ పట్టణములను నిర్మించేవారని పేర్కొన్నా, అనుభవంలో ఇటువంటి ఫలితాలు కలగడం లేదనే చెప్పవచ్చును. ఈ యోగములను ఈనాటి సామాజిక పరిస్థితులకు అనుగుణంగా నిర్వచించవలసి ఉంటుంది. ఈ యోగములో జన్మించినవారు మున్సి పాలిటి మెంబర్లుగా ఇంజనీర్లుగా, యోగము మరీబలంగా ఉంటే నగరమేయర్లుగా ఉంటారు. ఇది యోగకారకు లైన గ్రహముల బలాబలములను అనుసరించి ఇందు మార్పులు చేసుకో వలసి ఉంటుంది. గ్రామన్యాయాధికారికి జిల్లాన్యాయాధికారికి అధికారము లోను తేడాలు ఉండడం చూడవచ్చును. ఏదైనా సత్రములు వంటి నిర్మాణ ములు చేసేవారికి పెద్దపెద్ద దేవాలయములు నిర్మాణముచేసేవారికి చాలా తేడాలు ఉంటాయి. ఇది ఆయాగ్రహముల బలాబలములు,భావముల, నక్షత్ర ముల బలముపై ఆధారపడి ఉంటుంది. గజకేసరియోగము ఏర్పడిన రెండు భిన్నమైన జాతకములను ఉదాహరణగా పరిశీలిద్దాం.

జాతకము 2. పుట్టినతేది 13-8-1894 మద్యాహ్నం 2.30 (యల్.యమ్.టి) 23^0ఉ0, 75^0 తూ0'.

రాహు	కుజ		గురు
	రాశి		రవి బుధ శుక్ర
చంద్ర	ల		శని కేతు

ల రవి	కేతు		కుజ
	అంశ		శుక్ర
గురు	చంద్ర	బుధ రాహు	శని

జననకాల శుక్ర మహాదశా శేషం. సం.2-4-24 రోజులు.

జాతకము 2-యోగకారకులు గురు,చంద్రులు. లగ్నము వృశ్చికము,
ఈ లగ్నానికి శుభులు చంద్ర,రవి,గురులు.
పాపగ్రహములు బుధ,శుక్రులు.
సమ గ్రహములు కుజ శనులు.

చంద్రుడు

శుభాధిపతిగా చంద్రుడు	...	1 రూపము
మిత్రక్షేత్రములో చంద్ర స్థితి	...	1 "
చంద్రుని దృష్టి బలము	...	5/8 "
చంద్రునికి ఏ గ్రహ కలయిక లేకపోవడం	...	0 "
మొత్తం బలం		25/8 రూపము

గురుడు

శుభాధిపతిగా గురుడు	...	1 రూపము
గురునికి ఏ గ్రహ కలయిక లేకపోవడం	...	0 "
గురుని దృష్టి బలము	...	1 "
గురుని సమరాశి స్థితి	...	3/4 "
మొత్తం బలం	...	23/4 "

గురు, చంద్రులు శుభస్థానములో ఉండడం, గురుడు ప్రత్యేకించి చంద్రుని కంటే ఎక్కువ బలము పొందడం జరిగింది. ఈ జాతకులు పుట్టినది లగాయితు శుక్రమహాదశ 2 సం తరువాత 8నుండి 18 సం. వరకు చంద్ర మహాదశ నడిచింది. ఈ దశా కాలంలో ఆర్థికంగా ఉన్నతి అదృష్టము కలిగినవి. తరువాత 43వ సం. రం నుండి వచ్చిన గురుమహా దశలో ఎక్కువభాగం యోగించడం జరిగింది. ఈ ఫలితములపై స్థానబలము విశేషంగా ప్రభావితం చేసింది.

జాతకము 3. పుట్టినతేది 9-8-1911 ఉదయం గం. 6.07(ఐ.యస్.టి) 29^0 ఉ1, 77^0 తూ41'.

రాహు	కుజ		గురు
	రాశి		రవి బుధ శుక్ర
చంద్ర	ల		శని కేతు

ల రవి	కేతు		కుజ
	అంశ		శుక్ర
గురు	చంద్ర	బుధ రాహు	శని

జననకాల చంద్ర మహాదశా శేషం. సం. 8-8-21 రోజులు.
జాతకము 3-లగ్నము కర్కాటకము.
ఈ లగ్నమునకు కుజ,గురులు శుభులు.
శుక్ర,బుధులు శత్రువులు.
రవి,చంద్ర,శనులు సములు అవుతారు.

చంద్రుడు

సమునిగా చంద్రుడు	...	1/2రూపము
చంద్రుని శత్రుక్షేత్ర స్థితి	...	-1 "
చంద్రుని దృష్టి బలము	...	3/4 "
చంద్రునికి ఏ గ్రహ కలయిక లేకపోవడం	...	0 "
మొత్తం బలం		1/4 రూపము

గురుడు

శుభాధిపతిగా గురుడు	...	1 రూపము
గురువు కేతువుతో కలయిక	...	-1 "
గురుని దృష్టి బలము	...	11/8 "
గురుని సమరాశి స్థితి	...	-1 "
మొత్తం బలం	...	1/8 "

గురు, చంద్రులు బలము విషయులో దుర్బలురనే చెప్పవచ్చును. గురుడు కంటే చంద్రుడే ఎక్కువ ఫలితాలను కలిగించడం జరిగింది. చంద్రుడు తన దశలో కాకుండా గురు మహాదశ చంద్రాంతరంలో మంచి ఫలితాలను కలుగచేసాడు. ఈ జాతకములో ధన,ఋణ బలాలు సమానంగా ఉండి సమ ఫలితాలను కలిగించడంతో సమఫలితాలను కలిగించారు.

2. సునఫాయోగము

నిర్వచనం–రవి కాకుండా ఇతరగ్రహములు చంద్రుని నుండి ద్వితీయ స్థానములో ఉన్నపుడు ఏర్పడే యోగము సునఫాయోగము.

ఫలితములు–స్వార్జిత ధనం సంపదలు, ప్రభువులు లేదా ప్రభు సమానులుగా స్థితి, తెలివితేటలు,సంపదలు మరియు కీర్తి కలిగి ఉంటారు.

వివరణ–ఈయోగము తరువాత తెలియచేయబోయే రెండు యోగము లలో చంద్రునిపాత్ర చాలా ముఖ్యమైనది. ఈ యోగములో చంద్రుని నుండి ద్వితీయంలో రవికాకుండా మిగిలిన గ్రహములుండగాఏర్పడేది. ఆ గ్రహ ములు కుజ,బుధ, గురు,శుక్ర,శని కలసి లేదా ఒకొక్క గ్రహమున్నను ఈ యోగము ఏర్పడుతుంది. దీనితోపాటు ద్వితీయంలోఉన్న గ్రహములకు గల ఆధిపత్యములను అనుసరించి ఈ యోగము బలమును కలిగిస్తుంది. ఉదాహరణకు చంద్రరాశి వృషభం, ద్వితీయంలో గురు,బుధ,శుక్రుల స్థితి ఏర్పడింది. ఇది ప్రబలమైన సునఫాయోగంగా విశేషమైన సంపదలను కలిగిస్తుంది. ఈయోగములో లగ్నము సింహమైనది అనుకుంటే ఈ యోగము 11లో(10లో) ఏర్పడడం గమనించవచ్చును. యధాప్రకారం ఈయోగము వారివారి అంతర్దశలలో ఈ యోగము ఫలితములను కలిగి స్తుంది.

జాతకము 4.పుట్టినతేది 31–10–1910 మద్యాహ్నం గం.1.21.31 (యల్.యమ్.టి) 13^0ఉ0, 77^0 తూ34'.

	శని రాహు		
ల	**రాశి**		
		రవి బుధ శుక్ర గురు కుజ కేతు	చంద్ర

రవి			కేతు
	అంశ		శని
బుధ గురు శుక్ర రాహు	కుజ	ల	చంద్ర

జననకాల కుజ మహాదశా శేషం. సం.4–7–10 రోజులు.

ఇదొక ప్రత్యేకమైన జాతకము. చంద్రాత్తు ద్వితీయములో 5గ్రహముల స్థితి సునఫాయోగమునకు కారణమైంది. అనుభవంలో ఈ యోగము నిర్జీవ మైనదనిచెప్పవచ్చును. ద్వితీయంలో రవి నీచలో కేతువుతో కలసి శని రాహువులచే చూడబడడంతో ఈ యోగము అస్తిత్వము లేనివానిని చేసినవి.

జాతకము 5.పుట్టినతేది 28–05–1903 ఉదయం గం.1.19 (యల్.యమ్.టి) 9^0ఉ0, 77^0 తూ42 '.

ఈజాతకములో చంద్రాత్తు ద్వితీయంలో శుక్రుని స్థితి సునఫాయోగము నకుకారణమైంది.చంద్రాత్తుద్వితీయంలో శుక్రుడు యోగకారకుడు అవ్వడంచే

కేతు ల$1^0$55'		రవి చంద్ర బుధ	శుక్ర
గురు	**రాశి**		
శని			
			కుజ రాహు

కుజ	రవి	శుక్ర	గురు శని
	అంశ		ల రాహు
కేతు			చంద్ర బుధ

జననకాల కుజ మహాదశా శేషం. సం.4–7–10 రోజులు.

ఆర్థిక పరిపుష్టికి కారణమైంది. సునఫాయోగము ఆర్థిక పురిపుష్టి కలుగడం లేదా వ్యతిరేక స్థితికి కారణమవ్వచ్చును.

3. అనఫా యోగము

నిర్వచనం– రవి కాకుండా ఇతర గ్రహములు చంద్రాత్తు 12వ స్థానములో ఉన్నప్పుడు ఏర్పడే యోగము అనఫాయోగము.

ఫలితములు–చక్కని అయవయ సౌష్టవం, సౌమ్యమైన రూపం,మంచి కీర్తి, గౌరవం, మంచితనము, ఆత్మగౌరవము, సుఖాభిలాషులై ఉంటారు. జీవితం చివర్లో స్వార్ధత్యాగం,కఠోరనియమాలను అవలింబిస్తారు.

గమనిక–అనఫాయోగములో రవిని పరిశీలించకూడదు. కొద్ది మార్పులతో సునఫాయోగము చెప్పబడిన గమనికలనే ఇక్కడా పరిశీలించ వచ్చును.

జాతకము 6.పుట్టినతేది 20–08–1902 మధ్యాహ్నం గం. 11.53.00 (యల్.యమ్.టి) 9^0ఉ58, 78^0 తూ10 '.

ఈ జాతకములో చంద్రాత్తు వ్యయస్థానములో చంద్ర,శనుల స్థితి అనఫా యోగమునకు కారణమైనట్లు చెప్పవచ్చును. గురునికి ఈ స్థానము నీచ అవ్వడంతో దుర్బలమైన ఫలితాలను కలిగించేదిగా ఉన్నప్పటికి- గురుదున్న స్థానాధిపతి శని లగ్నాత్తు కేంద్రములో ఉండడంచే గురుడు నీచ భంగము చెందడం జరిగిందని చెప్పవచ్చును. ఈ యోగము శని మహా దశలో తనవంతుగా అధిక శుభ ఫలితాలనే కలిగించడం జరిగింది. మోక్ష స్థానముగా ఆధ్యాత్మికోన్నత స్థానముగా వ్యయస్థానం సంసారిక బంధాల నుండి విముక్తికి, చివరిదశలో ఎటువంటి భవ బంధాలకు దగ్గర చేయలేదనే చెప్పవచ్చును.

	కేతు		కుజ
చంద్ర	రాశి		శుక్ర
శని గురు			రవి బుధ
		ల రాహు	

చంద్ర	కేతు	రవి	గురు ల కుజ
	అంశ		
శని			బుధ
		రాహు	శుక్ర

జననకాల రాహు మహాదశా శేషం. సం.3-7-22 రోజులు.

4. దురాధురయోగము

నిర్వచనం-చంద్రునికి 2,12స్థానములందు రవి కాకుండా మిగిలిన గ్రహము లున్నపుడు ఏర్పడే యోగము ధురాధురయోగము అవుతుంది.

ఫలితములు-జాతకులు ఔదార్యము కలిగి ఉంటారు. అన్ని రకములుగా సంపదలు వాహనసౌఖ్యము కలిగి ఉంటారు.

వివరణ-వివిధయోగములలో చెప్పబడిన ఫలితములు విషయములో ఒక్క నిజమును గ్రహించవలసి ఉంటుంది. ఈ యోగములలో చెప్పినట్లు సంపదలు, కీర్తి, అధికారము, గౌరవములలో ఆయా జాతకులు పొందడంలో భేదాలుంటాయి. అయితే ఈ సూచన పరివ్రాజకాది యోగములలో పాటించ నవసరములేదు. కుజాది పంచగ్రహములతో అనఫా, సునఫా, దురాధుర యోగములలో అనేక యోగములు ఏర్పడి ఫలితములలోను మార్పులు ఉంటాయి. కుజుడు 2లోను, బుధుడు 12లోను ఉండగా ఏర్పడిన ధురాధుర

యోగమునకు, కుజుడు 12లోను బుధుడు 2లో ఉండగా ఏర్పడిన ధురాధుర యోగానికి తేడా ఉంటుంది.గురుడు 12లోను బుధుడు 2లోను ఉండగా ఏర్పడే యోగ ఫలితములోను తేడా ఉంటుంది. ఈ విధంగా వివిధ గ్రహములతో ఏర్పడే యోగములు వివిధ ఫలితాలను కలుగచేస్తాయి. చిన్న ఉదాహరణను పరిశీలించండి. కుజుడు ద్వితీయంలో మకరంలోను, గురుడు వ్యయంలో వృశ్చికంలో మిత్రస్థానములోను,. అలాగే గురుడు ద్వితీయ స్థానంలో మకరంలోను కుజుడు వ్యయస్థానంలో స్వక్షేత్రంలోను ఉన్నపుడు రెండుచోట్ల ఒకేరకమైన ఫలితాలు ఏర్పడతాయా? ఈ ఫలితాల ప్రస్తారాలలో మార్పులను జాగ్రత్తగా పరిశీలించవలసి ఉంటుంది. కుజాది పంచగ్రహములతో 31 సునఫా యోగములు, ఇదే సంఖ్యలో అనఫాయోగములు సుమారు 180 రకముల ధురాధుర యోగములు ఏర్పడతాయి. మరిన్ని వివరములు కావలసిన వారు ప్రొఫసర్ బి. సూర్యనారాయణ గారు అనువాదం చేసిన బృహజ్జాతకమును పరిశీలించగలరు.

జాతకము 7. పుట్టినతేది 31-07-1910 సూర్యోదయాది ఘ. 32.15. 8^0ఉ44, 77^0తూ44'.

	శని	చంద్ర రాహు	శుక్ర
	రాశి		రవి బుధ
ల			కుజ
	కేతు		గురు

బుధ		చంద్ర కుజ	గురు
శుక్ర రాహు	అంశ		
			ల కేతు శని
	రవి		

జననకాల చంద్ర మహాదశా శేషం. సం.6-3-23 రోజులు.

ఈ జాతకములో ఏర్పడిన ధురాధురయోగము ప్రత్యేకముగా పరిశీలించ దగినది. చంద్రుడు వృషభములో ఉచ్ఛస్థానములో ఉండగా శుక్రుడు 2లోను శని 12లో నీచలో ఉన్నా నీచభంగము జరిగింది. చంద్రుని నుండి శని యోగ కారకుడవ్వడంచే శని మహాదశ శుక్రాంతరంలో విశేష యోగాన్ని కలిగించింది.

5. కేమద్రుమయోగము

నిర్వచనం – చంద్రునికి ద్వి ద్వాదశములందు గ్రహములు లేకపోయి నపుడు ఏర్పడే యోగమును కేమద్రుమయోగము అందురు.

ఫలితములు –జాతకులుమలినులు,కష్టములు కలిగినవారు, పాపకార్యములు చేయువారు, ధనము లేనివారు, ఇతరులపై ఆధారపడిన వారు, మోసబుద్ధి,వైర గుణము నీచకార్యములు చేయువారుగా ఉందురు.

వివరణ–కొందరు గ్రంథకర్తల ఉద్దేశంలో లగ్నాత్తు లేదా చంద్రాత్తు కేంద్రము లందు గ్రహములున్నపుడు లేదా చంద్రుడు ఏ గ్రహముతోనైనా కలసినపుడు కేమద్రుమయోగము వర్తించదని తెలియచేయబడింది. మరికొందరు ఈ యోగముకేంద్రముల నుండి, నవాంశనుండి కూడా పరిశీలించవలసి ఉంటుందని తెలియ చేసినా ఇవన్ని ఆమోదయోగ్యమైనవి కావు. వరాహమిహిరుడు ఈ యోగ ప్రాధాన్యాన్ని తెలియచేస్తూ రాజవంశ ములలో పుట్టినవారికే ఇటువంటి ఫలితములు ఏర్పడినపుడు సామాన్యులకిక చెప్పనేల అని తెలియచేసాడు. ఇక్కడ దుఃఖము లేదా విచారము అనే మాటకు మానసిక లేదా శారీరకమైన కష్టాలను చెప్పవచ్చును. అదే విధముగా 'నీచ' అనే మాటకు సమాజము వ్యతిరేకించిన పనులు చేయడం లేదా నైతికవర్తన లేకపోవడం అని అర్థం చెప్పుకోవచ్చును.

జాతకము 8. పుట్టినతేది 28-07-1896 సూర్యోదయాది ఘ.10.00. 13°ఉ0, 77°తూ34'.

	కుజ		
చంద్ర రాహు	రాశి		రవి బుధ గురు శుక్ర
			కేతు
		శని	ల

	ల శని	చంద్ర కేతు	
గురు	అంశ		
కుజ శుక్ర	రవి రాహు	బుధ	

జననకాల గురు మహాదశా శేషం. సం.10-9-4 రోజులు.

ఈ జాతకములో విచిత్రమైన కేమద్రుమయోగము ఏర్పడడం గమనించ వచ్చును.చంద్రునికి 2,12 లందు ఏ గ్రహము లేకపోవడం, అదే విధముగా చంద్రునికి కేంద్రములలోను ఏ గ్రహములేకపోవడం, మరొక విషయము

పరిశీలిస్తే లగ్నమునుండి ఏ కేంద్రములందు గ్రహములు లేకపోవడం జరిగింది.

జాతకము 9. పుట్టినతేది 26-02-1908 మధ్యాహ్నం గం. 02.56.13°ఉ 0, 77°తూ34'.

శుక్ర శని	కుజ		రాహు ల
రవి బుధ	రాశి		గురు
చంద్ర కేతు			

	చంద్ర బుధ రాహు		
రవి	అంశ		ల కుజ
శుక్ర			శని
	గురు	కేతు	

జననకాల కేతు మహాదశా శేషం. సం.6-3-15 రోజులు.

ఈ జాతకములో చంద్రునికి 2,12లందు ఏ గ్రహములు లేకపోవ దంతో కేమద్రుమయోగం ఏర్పడింది. అయితే (1)చంద్రాత్తు కేంద్రములందు గ్రహముల స్థితి, (2) లగ్నాత్తు కేంద్రములందు గ్రహములు ఉండడం ఈ కారణములచేత కేమద్రుమయోగము భంగమైనదని చెప్పవచ్చును.

6. చంద్ర మంగళయోగము

నిర్వచనం–కుజునితో చంద్రుడు కలసివున్నపుడు ఏర్పడే యోగము.

ఫలితములు–ఇతరులను నొప్పించి ధనము సంపాదనచేయుట, స్త్రీలతో వ్యాపారము, తల్లిని దుర్భాషలాడుట లేదా తల్లిని, బంధువులను మోసం చేయుట.

వివరణ–పైన తెలియచేసిన ఫలితములు ప్రాచీన గ్రంథకర్తలచే తెలియచేయ బడినవి. ప్రాచీనాచార్యులచే ఈ విధముగా తెలియచేయబడి నను వర్తమానములో ఈ యోగము చక్కని ఆర్థిక స్థితిని సూచిస్తోందని నేను గ్రహించాను. అయితే ఈ ఉన్నత స్థితికి సూచనగా వీరి వృత్తులు సారా, మత్తు పదార్థములు వంటి వ్యాపారముల వంటివి సూచించబడు తున్నాయి. చంద్ర, కుజులు శుభస్థితిలో ఉన్నపుడు న్యాయమార్గంలో సంప దలు కలిగి ఉంటారు. చంద్ర, కుజుల కలయికతో ఈ యోగము ఏర్పడు తుందని చెప్పబడినను చంద్ర, కుజుల పరస్పరము వీక్షించుకున్నను ఈ యోగము ఏర్పడుతుంది. ఉదాహరణకు చంద్రుడు వృషభములోను, కుజుడు

వృశ్చికములోను, అదే విధంగా చంద్రుడు కర్కాటకములోను,కుజుడు మకరములోను –ఇవి చక్కటి చంద్రమంగళయోగములకు ఉదాహరణగా చెప్పవచ్చును. ఈ చంద్ర మంగళయోగము 2,9,10,11స్థానములలో పట్టిన మరింతగా యోగిస్తుంది.

జాతకము 10. పుట్టినతేది 24–08–1890 సూర్యోదయాది ఘ.37.10. 13°ఉ0, 77°తూ34'.

ల		రాహు	
	రాశి		
గురు			రవి శని
	చంద్ర కుజ కేతు		బుధ శుక్ర

కేతు	గురు		
ల చంద్ర బుధ	**అంశ**		రవి
కుజ			శుక్ర శని
			రాహు

జననకాల బుధ మహాదశా శేషం. సం.7–3–24 రోజులు.

పై జాతకములో చంద్ర మంగళయోగము భాగ్యస్థానమైన వృశ్చికంలో ఏర్పడింది.ఇక్కడ కుజుని స్వక్షేత్రస్థితి చంద్రునికి నీచస్థితి ఏర్పడింది. చంద్రుని శుక్లపక్షస్థితి, కుజుని స్వక్షేత్రస్థితి ఈ యోగమునకు బలాన్ని కలిగించాయి. వీరికి కుజ మహాదశలో చక్కని ఫలితాలు అనుభవించారు.

చంద్ర మంగళయోగము దుస్థానములలో ఏర్పడిన శీలరహితులై ఉంటారు. అన్యాయమార్గములలో ధనసంపాదన, సోదరిని,భార్యను సైతం అమ్మేవారగుదురు.

7. అధియోగము

నిర్వచనం–చంద్రాత్తు 6,7,8 స్థానములలో శుభగ్రహములన్న అది అధియోగం అవుతుంది.

ఫలితములు–జాతకులు గౌరవము కలిగి నమ్మదగినవారుగా ఉండడం, సంతోషకరమైన ఆనందకరమైన జీవితము,సుఖాదులు, శత్రువులపై జయము, ఆరోగ్యము, దీర్ఘాయుర్దాయము కలిగి ఉందురు.

వివరణ–అధియోగము ముఖ్యమైన యోగము. ప్రాచీన గ్రంథకారులు ఈ అధియోగమును రెండు రకములుగా విభజించారు. అవి శుభాధియోగము మరియు పాపాధియోగములు. వరాహమిహిరుడు వీరి అనుయాయులు ఈ రకమైన విభజనను ఆమోదించలేదు. అయితే వరాహమిహిరుని గ్రంథాలకు వ్యాఖ్యానకర్త అయిన భట్టోత్పలుడు పాపాధియోగాన్ని సమర్థించినట్లు తెలుస్తోంది.దీనికి హేతువుగా వరాహ మిహిరుడు పేర్కొన "సౌమ్యైహి" అనగా శుభులు అనగా బుధ, గురు, శుక్రులువల్ల అధియోగము చెప్పబడడం గమనించవచ్చును. శుభగ్రహములు 6,7,8లలో ఏరెంటియందున్నను లేదా ఏ ఒక్కరాశియందున్నను ఈ యోగము పడుతుంది. ఈ స్థానమనందున్న గ్రహములలలో ఒక గ్రహము బలము కలిగిఉన్న జాతకులు నాయకులు అవుతారు. రెండుగ్రహము బలము కలిగిఉన్న ఆమాత్యులగుదురు. మూడు గ్రహములు బలము కలిగిఉన్న విశేషమైన కీర్తి కలిగి ఉంటారు. ఈ స్థానములోఉన్న శుభగ్రహములు బలహీనులైన ఉన్నపుడు సాధరణ ఫలితాలు మాత్రమే ఏర్పడతాయి. అధియోగమును రాజయోగములతో సమానముగా పరిగణించదగిన యోగమని చెప్పవచ్చును.

జాతకము 11. పుట్టినతేది 24–09–1871 సూర్యోదయాది ఘ.07.00. 10°ఉ0, 77°తూ34'.

			రాహు
	రాశి		గురు
చంద్ర			బుధ
శని కేతు	కుజ	ల	రవి శుక్ర

రవి	ల చంద్ర శుక్ర	కేతు	
	అంశ		శని
			గురు
బుధ	రాహు		కుజ

జననకాల చంద్ర మహాదశా శేషం. సం.8–8–07 రోజులు.

ఈ జాతకములో అధియోగము బలముగా ఉండడం చూడవచ్చును. గురుడు సప్తమ స్థానములో ఉచ్చలో ఉండడం, బుధుడు చంద్రాత్తు అష్టమ స్థానములో ఉండడం జరిగింది. గురు మహాదశ విశేషంగా యోగించి జీవితంలో ఉన్నత స్థాయిని కలిగించింది. ఈ జాతకములో గజకేసరి యోగము ఏర్పడడం, చంద్రాత్తు గురుడు సప్తమంలో ఉచ్చ స్థానములో ఉండడం జరిగింది. గురుడు ఉచ్చలో ఉండి రెండు చక్కటి యోగాలకు కారకుడైనాడు.

జాతకము 12. పుట్టినతేది 07–08–1887 మధ్యాహ్నం గం.01.30. (ఎల్.ఎమ్.టి) 11°ఉ0, 77°తూ 2 '.

చంద్ర			కుజ
	రాశి		రవి బుధ శని రాహు
కేతు			
	ల	గురు	శుక్ర

రాహు		కుజ	
రవి శుక్ర	అంశ		చంద్ర
గురు	ల	బుధ	శని కేతు

జననకాల గురు మహాదశా శేషం. సం.0-7-06 రోజులు.

ఈ జాతకములో (12) అధియోగము చక్కగా ఏర్పడడం, శుక్ర గురులు చంద్రాత్తు 7,8 స్థానములలో ఉండడంచూడవచ్చును. శుక్రుడు నీచలో ఉన్నప్పటికి నవాంశలో మిత్రనవాంశలో ఉండడంచే నీచభంగమవ్వడం జరిగింది. ఈ జాతకులు శుక్ర మహాదశలో అత్యంత సమర్థవంతుడని పేరు కలిగి రాజకీయరంగంలో ప్రముఖులుగా పేరు గాంచారు.

8. చతుస్సాగరయోగము

నిర్వచనం-నాలుగు కేంద్రములందు గ్రహములున్నపుడు ఈయోగము పదుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు పుట్టినవారు గౌరవము,ప్రభుసమాన కీర్తి, దీర్ఘాయుర్దాయము, సంతానసౌఖ్యము, చక్కని ఆరోగ్యము కలిగి నాలుగు సముద్ర ప్రాంతములందు సంచారము చేయు వారగుదురు.

వివరణ - ప్రామాణిక వచనానుసారం "**కేంద్రస్థితిబలస్యుహుహు**" అనగా కేంద్రములందున్న గ్రహములు జాతకమునకు బలము కలిగిస్తాయి. నాలుగు కేంద్రములందున్న గ్రహములు భవనానికి నాలుగు గోడలవలె బలాన్ని కలిగిస్తాయి.

అయితే పైన తెలియచేయబడిన సూత్రాన్ని యధాప్రకారం అన్వయించ లేము. 10లోఉన్న గ్రహములు 7ఉన్న గ్రహములకంటే బలమైనవి, సప్త మంలో గ్రహాలు చతుర్థంలో కంటే, చతుర్థంలో గ్రహాలు లగ్నంలో కంటే (మినహాయింపుతో) బలమైనవి. అంతేకాకుండా ఈ కేంద్రములు శుభగ్రహ స్థానములైన ఆ గ్రహములు పాపులు అవుతారు. కావునా శుభాశుభనిర్ణయం చేసి ఫలితాలను నిర్ణయించవలసివస్తుంది. చతుస్సాగరయోగము ఆర్థిక పరిపుష్టిని మంచి పేరును కలిగిస్తుందే కాని ప్రభువులు లేదా తత్సమాన పదవిని కలగించలేదని చెప్పవచ్చును.

జాతకము 13. పుట్టినతేది 19-07-1816 సూర్యోదయాది ఘ గం.15.45. 17^{0}ఉ0, తూ 5గం.10ని.20సె.

	చంద్ర	రాహు	బుధ
	రాశి		రవి శుక్ర
శని			కుజ
	కేతు	ల గురు	

	కుజ		
కేతు	అంశ		
గురు			రవి శుక్ర శని రాహు
బుధ	చంద్ర	ల	

జననకాల శుక్ర మహాదశా శేషం. సం.1-9-26 రోజులు.

ఈ జాతకము ప్రొఫసర్.బి.సూర్యనారాయణరావు గారి తండ్రిది. ఈ జాతకములో నాలుగు కేంద్రములందు గ్రహములు ఉండడం చూడవచ్చును. ఆత్మ గౌరవము కలిగిన వారు దివాన్‌స్థాయి ఉన్నతోద్యోగము అంతేకాక యోగిగా, ఎనిమిది భాషలు తెలిసిన పండితునిగా కీర్తి పొందారు.

9. వసుమతి యోగము

నిర్వచనం-శుభగ్రహములన్ని చంద్రాత్తు లేదా లగ్నాత్తు ఉపచయస్థాన ములలో (3,6,10,11) ఉండగా ఏర్పడిన యోగము వసుమతి యోగమన బడును.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించిన జాతకులు ఎవ్వరిపైనా ఆధార పడకుండా స్వయంకృషితో విశేష సంపదలను పొందువారగుదురు.

వివరణ-వసుమతి యోగము విశేషసంపదలను మాత్రమే కలిగిస్తుం దని మాత్రమే చెప్పడం జరిగింది. చంద్రునినుండి వసుమతి యోగము ఏర్పడడం కంటే లగ్నాత్తు ఈ యోగమేర్పడిన చక్కని ఫలితాలను కలిగిస్తుంది. రెండు శుభ గ్రహములవల్ల తక్కువ సంపదలను, ఒకే గ్రహమువల్ల సాధరణ ఫలితాలు ఏర్పడ తాయి. ఉపచయములందున్న గ్రహాలకు ఆ స్థానములు ఉచ్ఛక్షేత్రమైన, ఈ యోగము మరింత ప్రబలమైన ఫలితాలను కలిగిస్తుంది. చంద్రునినుండి ఈ యోగము ఏర్పడుతున్నపుడు నాలుగు నందు కాకుండా కేవలము మూడు ఉపచయస్థానము లందు మాత్రమే గ్రహములు ఉండడం సంభవిస్తోంది. ఈ విషయంలో ప్రామాణిక గ్రంథాలు ఎటువంటి చర్చను చేయక పోవడం గమనించవచ్చును. వరాహమిహిరుని ఉద్దేశంలో మిగిలిన

యోగములు తామిచ్చే ఫలితాలను కలుగచేయడంలో బలహీనులైనా వసుమతి యోగము ఎప్పుడు ఫలితాలను సంపూర్ణంగా కలిగిస్తుందని వివరించడం జరిగింది. ఈ యోగములను పరిశీలించే ముందు వివిధకోణా లలో బలాబలములను నిర్ణయించి ఫలితాలను తెలియచేయాలి. చక్కటి వసుమతియోగం చాలాఅరుదుగా ఏర్పడుతుంది. శుభగ్రహములన్ని ఉపచయస్థానములలో ఉండడం ఎప్పుడోకాని సంభవించదు. ఒకవేళ శుభ గ్రహములు ఉపచయస్థానములలో ఉన్నా వారితో మిగిలిన పాపగ్రహ ములలో ఎవరైనను కలిసి ఉండే అవకాశము ఉంది.

జాతకము 14. పుట్టినతేది 31-10-1915 రాత్రి గం.07.00. (ఎల్.ఎమ్.టి) 31^0ఉ27, 74^0తూ 26 '.

		ల	శని
గురు	**రాశి**		చంద్ర కుజ కేతు
రాహు			
		రవి శుక్ర	బుధ

		శని	గురు శుక్ర
రవి	**అంశ**		రాహు
చంద్ర కుజ కేతు			
		ల	బుధ

జననకాల గురు మహాదశా శేషం. సం.0-7-06 రోజులు.

పై జాతకములో (14),3,6,10 స్థానములందు చంద్ర,శుక్ర,గురులవల్ల వసుమతియోగము ఏర్పడడం చూడవచ్చును. ఈ మూడు గ్రహములలోను శుక్రుని స్థితి బలము కలిగి ఉండడంచే శుక్రమహాదశలోని, ఇతర గ్రహముల దశలలో శుక్రుని అంతర్దశలు విశేషఫలితాలను కలుగచేసింది. ఇంతకు ముందు చెప్పినట్లు నాలుగు ఉపచయ స్థానములు కేవలం శుభగ్రహము లతో కూడిన సంపూర్ణమైన వసుమతియోగము ఎక్కడ కనబడకపోవడం గమనించదగిన విషయము.

10. రాజలక్షణ యోగము

నిర్వచనం-గురు, శుక్ర, బుధ, చంద్రులు లగ్నమునందు లేదా ఏదైనా కేంద్రము లందు ఉండగా ఏర్పడే యోగము.

ఫలితము- ఈ యోగమునందు జన్మించినవారు అకర్షణీయమైన రూపము, అనేక మంచి గుణములు కలిగి ఉత్తములనే పేరు కలిగి ఉందురు.

వివరణ-చంద్రుడు బలహీనుడైనా లేదా బుధుడు పాపగ్రహములతో కలసినా ఈ యోగములో చెప్పబడిన ఆకర్షణీయమైన రూపము ఏర్పడదు. అయితే ఈ యోగము అదృష్టమును కలిగించి గౌరవము, అధికారములను కలిగిస్తాయి. రాజ లక్షణములుగా చెప్పబడిన నీతినియమాలు ప్రభువులకు అవసరమే కాని, ప్రభువు లందరుకు ఈ లక్షణములు ఉండాలని నియమము లేదు. ఒకొక్కసారి అదృష్టకారకమైనవి దురాశలక్షణాలుగా కనిపించ వచ్చును.

జాతకము 1 ఈ రాజలక్షణయోగమునకు చక్కని ఉదాహరణగా చెప్ప వచ్చును. గురు,శుక్ర, బుధ, చంద్రులు కేంద్రములందున్నను చంద్రునితో శనికలవడం, శని ప్రభావము లగ్నము, చంద్రులపై ఎక్కువుగా ఉండుటచే శారీరక రూపము మినహా మిగిలిన లక్షణాలన్ని ఈ జాతకములో ప్రత్యక్షంగా కనిపించాయి.

11. వంచన చోర భీతి యోగము

నిర్వచనం-లగ్నమునందు ఒక పాపగ్రహము, గుళికుని కోణస్థితి లేదా గుళికుడు కేంద్రకోణాధిపతులలో కలయిక, లేదా లగ్నాధిపతి రాహు,శని, కేతువులతో కలసినను ఈవంచన చోరభీతి యోగము ఏర్పడుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు, ఇతరులను తమ చూట్టు ఉన్నవారిని నమ్మనివారై ఉంటారు. జాతకులు తాము మోసపోతు న్నట్లు, వంచనకు గురౌతున్నట్లు, దొంగలభయమున్నట్లు భయపడు తుంటారు.

వివరణ-ఈ యోగమును వీచారణచేస్తే మూడు రకములుగా ఏర్పడు తున్నట్లు తెలుస్తోంది. అవి

(1) లగ్నమందు ఒక పాపగ్రహము గుళికుడు 5,9లలో ఎక్కడైనా ఉండడం.

(2) గుళికుడు 1,4,57,9,10 అధిపతులలో ఎవ్వరితో కలసినను,

(3) లగ్నాధిపతి రాహు,శని,కేతువులలో ఎవ్వరితో కలసినను.

పైనతెలియచేసిన విధంగా ఉంటే వారు మోసపోవడం, దొంగతనము, వంచనవంటి భయములే కాకుండా వస్తుపరంగా నష్టములు ఏర్పడు తున్నాయి. ఈయోగము ఏదోవిధంగా అందరి జాతకములలో కనిపిస్తుందనే చెప్పవచ్చును. అందరు ఏదోకసమయంలో ఎవరో ఒకరిచేతిలో మోస

పోతూనే ఉంటాము. ఈనాటి సాంఘిక జీవితంలో వ్యాపారస్తులు ఎవరికో దక్కవలసిన ఫలితాలను వారు అనభవిస్తుండడం, దారిద్ర్యముచే దొంగతనానికి పాల్పడి శిక్షలనుభవించడం, ఇకమోసమనేది లేకుండా జీవితమే లేక పోవడం జరుగుతోంది. తెలివైనవారనుకునే ప్రతివారు అనేక నూతన పద్ధతులలో ప్రజలను మోసం చేయడం చూస్తునేవున్నాము. వర్తకులు తమ కొనుగోలుదారులను మోసం చేయడం, లాయర్లు అనేక మోసాలు చేస్తున్నారనే వార్తలు తరచు వింటూండడం, వైద్యులు అక్కరలేని పరీక్షలు చేయించి మోసం చేయడం ఇవన్ని ప్రతిరోజు ప్రతివారికి ఎదురౌతున్న అనుభవములే.

గుళికుడు శనియొక్క పుత్రుడు. జాతకములో గుళికుని జాగ్రత్తగా పరిశీలించి నిర్ణయించవలసి వస్తుంది. పై యోగమును ప్రత్యేకించి పెద్ద ఎత్తున మోసపోతున్న వారిని అనుసరించి తెలియచేయబడినది. దీనిని జాగ్రత్తగా జాతకములలో ఉన్న యోగములను పరిశీలించి పై యోగమును విచారణ చేయవలసి ఉంటుంది.

జాతకము 15. పుట్టినతేది 29-07-1909 సూర్యోదయాది ఘ.01.15. 17^0ఉ0, 77^0తూ0 '.

పై జాతకము(15) విచిత్రమైన వ్యక్తిది. లగ్నాధిపతి నీచలో కేతువుతో కలసి రాహువుచే చూడబడడం జరిగింది. లగ్నములో రవిస్థితి. ఈజాతకులు ఎప్పుడు తమను అందరు మోసం చేయాలనుకుంటున్నారని,మోసగించే ప్రయత్నం చేస్తున్నట్లు తలంచేవారు. ఈ కారణములచే సున్నితమనస్కులై ఎప్పుడు ఏదోక ఆందోళనతో అతి జాగ్రత్తపరులై ఉండేవారు. వీరు ఇతరులపై ఆధారపడి బ్రతికినా, అందరు వీరిపైనే ఆధారపడుతున్నారనే భ్రాంతిలో జీవించేవారు.

కుజ	శని	రాహు	
	రాశి		ల రవి బుధ
			గురు శుక్ర
	చంద్ర కేతు		

	శని		శుక్ర
చంద్ర	**అంశ**		రాహు
కేతు			
ల	రవి	కుజ గురు	బుధ

జననకాల బుధ మహాదశా శేషం. సం.6-6-16 రోజులు.

12. శకట యోగము

నిర్వచనం-గురునినుండి 6,8,12స్థానములందు చంద్రుడు ఉండగా ఏర్పడే యోగము శకటయోగము అవుతుంది.

ఫలితము-ఈ యోగము పట్టిన జాతకులు దురదృష్టవంతులుగా చెప్పబడినను కొన్ని సందర్భములలో పోగొట్టుకున్నవి తిరిగి పొందుదురని చెప్పబడింది. ధనహీనత, అన్నిటా లోపము, కష్టములు కలిగి ఉందురు. మొండిపట్టుదల మరియు బంధువులచే ద్వేషింపబడుదురు.

వివరణ-ప్రాచీనాచార్యులందరు ఈయోగమును దుర్యోగముగా తెలియచేసిన, ఈ యోగమును భిన్నంగా నిర్వచించారు. పరాశర వరాహమిహిరులను అనుసరించి గ్రహములన్ని లగ్న,సప్తమస్థానములందు ఉండగా అది శకటయోగమని తెలియచేయబడింది. ప్రొఫసర్ సూర్యనారాయణరావుగారి ఉద్దేశంలో సప్తమ స్థానం ఏ కారణంచే తీసుకోబడినది అనే అనుమానాన్ని వ్యక్తం చేయడం జరిగింది. దీనికి వ్యతిరిక్తంగా అత్యంత శుభగ్రహమైన గురుడు చంద్రాత్తు 3 ప్రధానమైన దుస్థానములలో ఉండడం, భాగ్యహీనతకు హేతువుని చెప్పబడడం సహేతుకమని తెలుస్తోంది. దీనిని గురించి భిన్న సూచనలు ఈ క్రిందివిధంగా ఉన్నాయి.

ఇంతవరకు విశేషసంఖ్యలో శకటయోగ జాతకములను పరిశీలించి నేను తెలుసుకున్నది వాస్తవంలో ఏ జాతకులు అనుకున్నంత దారిద్ర్యము అనుభవించడం లేదు. వారివారి ఆర్థిక పరిస్థితుల దృష్ట్యా సామాన్యంగానే ఉన్నట్లు తెలుస్తోంది. నేను పరిశీలించిన శుక్రనాడీ అనే గ్రంథములో శకట యోగమున జన్మించిన ఎల్లప్పుడు (తరచుగా) అదృష్ట భంగమవుతుందని చెప్పబడుతూ "**శకటయోగజాతస్య యోగో భంగం పదేపదే**". గోచారములో గ్రహములు 6,8,12 స్థానములలో సంచరిస్తున్న సమయంలోను అదే విధంగా గోచార చంద్రుడు గురుని నుండి 6,8,12 స్థానముల నుండి సంచరిస్తున్న కాలములోను శకటయోగములు ఫలితములు అనుభవములోకి వస్తాయని చెప్పవచ్చును.

పైన తెలియచేసిన కారణములను పరిశీలించిన మీదట గురుని నుండి చంద్రుడు 6,8,12స్థానములందున్నపుడు ఏర్పడుతోందని తెలుస్తోంది. సాధరణంగా ఏ గ్రహమైన మరొక గ్రహానికి 6లో ఉందంటే ఆవతల గ్రహమునుండి 8లో ఉన్నట్లు చెప్పవచ్చును.

13. అమల యోగము

నిర్వచనం – లగ్నము లేదా చంద్రుని నుండి దశమస్థానమునందు శుభగ్రహము ఉండగా ఏర్పడే యోగమును అమలయోగము అంటారు.

ఫలితము – ఈ యోగమునందు జన్మించిన కీర్తి గౌరవములు కలిగి ఉందురు. మచ్చలేని వ్యక్తిత్వముతో అభివృద్ధికరమైన జీవితము కలిగి ఉంటారు.

వివరణ–ఏ యోగమునైనా విచారణచేసేప్పుడు ఆ యోగమును కలిగించే గ్రహముయొక్క బలమును,పొందే దృష్టులను పరిశీలించి విచారణ చేయవలసి ఉంటుంది. ఏది ఏమైనా లగ్నము లేదా చంద్రుని నుండి దశమస్థానములో శుభ గ్రహములున్నపుడు అది అమలయోగము అవుతుంది. దశమంలోఉన్న గ్రహము పాపగ్రహమైన ఈ యోగము ఏర్పడదనే చెప్పవచ్చును. దీని గురించి వివరిస్తూ **"ఉద్యత్ ఇందుతోవాపి ఏగ్రహదశమ స్థిత తే సర్వే అర్థప్రదాజ్ఞేయ స్వ దశాసు యతోదిథ** " అనగా ఏ గ్రహమైన లగ్నమునుండి లేదా చంద్రునినుండి దశమస్థానములో ఉన్నపుడు ఆ గ్రహ దశలో విశేష సౌఖ్యములు సంపదలు కలిగిస్తారు.ఆ గ్రహము పాపగ్రహమైన ఇవి ఫలితములు కలుగుతాయని చెప్పవచ్చును. అమల అనగా స్వచ్ఛమైనది, ఈ స్థానములో శుభగ్రహమున్నపుడు న్యాయమార్గములో సంపదలు ఉంటాయని చెప్పబడింది. పాపగ్రహము ఉన్నపుడు ఆ గ్రహకారకత్వములను బట్టి సంపదలు, కీర్తిని కలిగిస్తారు.

జాతకము 16.పుట్టినతేది12-02-1856 మద్యాహ్నం. 12.21.(ఎల్. ఎమ్.టి) 18^0ఉ0, 84^0తూ 0 '.

	చంద్ర రాహు	ల	శని
రవి బుధ గురు	**రాశి**		
శుక్ర		కుజ కేతు	

గురు		ల	రాహు
	అంశ		
బుధ			
కేతు		రవి కుజ శుక్ర శని చంద్ర	

జననకాల శుక్ర మహాదశా శేషం. సం.6-11-03 రోజులు.

ఈ జాతకములో(16) అమలా యోగమును సులువుగా గుర్తించవచ్చును. లగ్నాత్తు దశమంలో గురు, బుధుల స్థితి ఏర్పడడంతో అమలా యోగము ఏర్పడినది.

జాతకము 17.పుట్టినతేది 07-09-1904 మద్యాహ్నం గం. 12.21.(ఎల్. ఎమ్.టి) 18^0ఉ54, 62^0తూ 46 '.

	గురు		
కేతు	**రాశి**		కుజ చంద్ర
శని			రవి రాహు
ల			బుధ శుక్ర

బుధ శుక్ర			గురు కేతు
కుజ	**అంశ**		
			ల శని
చంద్ర రాహు		రవి	

జననకాల శుక్ర మహాదశా శేషం. సం.6-11-03 రోజులు.

ఈ జాతకమునందు (17) లగ్నాత్తు దశమస్థానములో బుధ,శుక్రుల స్థితి, చంద్రాత్తు దశమంలో గురుని స్థితి ఏర్పడి అమలయోగము ఏర్పడినది. ఈ జాతకులు ప్రభుత్వంలో ఉన్నతోద్యోగులు ఆత్మవిశ్వాసము, ప్రజాశ్రేయస్సు కోరే నైజం, మంచితనము కలిగి ఉన్నవారుగా పేరుగాంచారు. అమల యోగానికి కారకుడుగా శుక్రుడు విశేషమైన శుభఫలితాలను కలిగించారు.

14. పర్వత యోగము

నిర్వచనం–శుభగ్రహములు కేంద్రములందు, షష్టాష్టకములు గ్రహ వర్జితములు లేదా శుభగ్రహములతో కూడినపుడు ఏర్పడే యోగమును పర్వతయోగము అందురు.

ఫలితము– ఈయోగమునందు జన్మించినవారు ఖ్యాతి, సంపదలు, దానగుణం, మంచితనము, గ్రామములకు,పురములకు అధిపతులగుదురు.

వివరణ–కొందరు ఆచార్యుల ఉద్దేశంలో లగ్నాధిపతి, వ్యయాధిపతి పరస్పర కేంద్రములందున్న అది పర్వతయోగముగా చెప్పబడింది. వీటినన్నిటిని పరిశీలిస్తే మూడు రకాలుగా ఈ యోగము ఏర్పడుతున్నట్లు తెలుస్తోంది.

(1) శుభులు కేంద్రములందు, 6,8స్థానములు గ్రహవర్జితములైనను,

(2) శుభులు కేంద్రములందుండగా 6,8లందు శుభగ్రహములున్నను,

(3) లగ్నాధిపతి వ్యయాధిపతి పరస్పర కేంద్రములందున్నపుడు అది అమలయోగముగా చెప్పవచ్చును. అయితే కుంభలగ్నమువారికి పైన తెలియచేసిన సూత్రములలో 3వది వర్తించదు. లగ్న వ్యయాధిపతిగా శని అవ్వడం. 6,8స్థానము లందు శుభగ్రహములు ఉండడం కన్నా గ్రహవర్జిత ములై ఉన్నప్పుడే శత్రువులు, ఋణాదిభాదలు లేనివారుగా ఉంటారు.

నా విశిష్టమైన అనుభవంలో పర్వతయోగము మిగిలిన యోగాలు ప్రభావితం చేసేంత ఉన్నతయోగము కాదనే చెప్పవచ్చును. ఇది విశేషమైన రాజకీయాధికారాన్ని కలిగించలేదు. జిల్లా బోర్డు సభ్యులుగా, లేదా మున్సిపల్ కమీషనరు వంటి పదవులు పొందే అవకాశములు చెప్పవచ్చును. అయితే ఆర్థిక విషయములో మాత్రము సమృద్ధిగా సుఖసంపదలు కలిగి ఉంటారని చెప్పవచ్చును.

15. కహళ యోగము

నిర్వచనం–చతుర్థ భాగ్యాధిపతులు పరస్పరము కేంద్రములందుండగా లగ్నాధి పతి బలము కలిగి ఉన్నపుడు అది కహళయోగము అవుతుంది.

ఫలితము– ఈ యోగమునందు పుట్టినవారు ధైర్యవంతులు, స్థిరచిత్తము కలవారు, చిన్న సైన్య సమూహామునకు అధిపతులు లేదా కొన్ని గ్రామము లకు అధికారులుగా ఉందురు.

వివరణ–ప్రస్తుత పరిస్థితులను అనుసరించి జాతకమును విచారణ చేసేప్పుడు ఏయోగమును మాటకు మాటకు అన్వయించడం తెలియ చేయడం కష్టమనే చెప్పవచ్చును. కహళయోగమును విచారణ చేసేప్పుడు కొంత జాగ్రత్తగా పరిశీలించి ఫలితములు తెలియచేయవలసి ఉంటుంది. కలెక్టరు లేదా తహసిల్దారు వంటి అధికారివద్ద సైన్యము లేదా పోలిసులు ఏసంఖ్యలో ఉంటారు, ఇది ఏమేరకు వర్తిస్తుందనేది విచారించవలసి ఉం టుంది.

చతుర్థాధిపతి ఉచ్చలోను లేదా స్వక్షేత్రమునందు ఉండి భాగ్యాధిపతిచే చూడబడడం లేదా కలసినను కహళయోగము అవుతుంది. ఈ రెండు నిర్వచనములలోను లగ్న, చతుర్థ భాగ్యాధిపతుల బలము ముఖ్యమైనది. ఈ కారణములచే కుంభలగ్నమువారికి రెండవ నిర్వచనంలో చెప్పిన సూత్రము చక్కగా వర్తిస్తుంది. కుంభలగ్నమువారికి శుక్రుడు 4,9లకు అధిపతిగా ఉచ్చాస్థానమైన మీనము, లేదా స్వక్షేత్రమైన వృషభ, తుల లం

దుండి కుజునిచే చూడబడిన ఈ యోగము ఏర్పడుతుంది. శుక్రుడు మీనము నందు, కుజుడు ధనస్సునందు చక్కని కహళ యోగముగా చెప్పవచ్చును.

జాతకము 1లో చతుర్థ భాగ్యాధిపతిగా శుక్రుడు కేంద్రమునందుండగా లగ్నాధిపతి చతుర్థములో బలమైనస్థితి పొందడం జరిగింది. అయితే గురుడు లగ్నాధిపతిని వీక్షించడంచే ఈ యోగముపై కొంత మేర ప్రతికూలమైనది.

16. వేశి యోగము

నిర్వచనం–చంద్రుడు కాకుండా ఇతర గ్రహములు రవినుండి ద్వితీయ స్థానములో ఉన్నపుడు ఏర్పడే యోగము అది వేశీయోగము అవుతుంది.

ఫలితము– ఈ యోగమునందు జన్మించినవారు అదృష్టవంతులుస సంతోషము,నిజాయితి,కీర్తి కలిగి ఉన్నతవర్గానికి చెందినవారగుదురు.

వివరణ–చంద్ర,రాహు,కేతువులు ముగ్గరు కాకుండా మిగిలిన గ్రహములైన కుజ,బుధ,గురు,శుక్ర,శనులు– రవినుండి ద్వితీయస్థానములో ఉన్నపుడు వేశీ యోగము ఏర్పడుతుంది. రవి నుండి ద్వితీయస్థానములో పాపగ్రహములున్నపుడు పాపవేశియోగమని, శుభగ్రహములున్నపుడు శుభవేశి యోగము ఏర్పడుతుంది. ఫలితములు ఏ మేరకు ఉండేది రవిస్థితి, రవినుండి ద్వితీయములో ఉన్న గ్రహముల స్థితులపై ఆధారపడి ఉంటుంది. పైన తెలియచేసిన ఫలితములు శుభవేసి యోగము నకు చెందినవని చెప్పవచ్చును. దీనికి వ్యతిరేకమైన ఫలితములు పాపవేశియోగము లో అనుభవమవుతాయి.

లగ్నము కర్కాటకము, రవి ఉచ్చయందు శుక్రుడు వృషభ మందు ఉన్నపుడు రవి,శుక్రులు ఇద్దరు బలము కలిగి ఉన్నను, రవి శుక్రులు పరస్పరం శత్రువులు అయినను రెండు గ్రహముల మహాదశలలోను ఇతర గ్రహముల దశలలో అంతర్దశలలోను శుభఫలితములు ఏర్పడతాయి. ఇదే సమయంలో ఏదైనా పాపగ్రహము అంటే ఉదాహరణకు శని ఉండెనేని శుభ ఫలితాలు విశేషంగా తగ్గుతాయి. ఇటువంటి విషయములను గుర్తించి జ్యోతిష్యులు తదనుగుణంగా ఫలితాలను విచారణ చేయవలసి ఉంటుంది.

జాతకము 18. పుట్టినతేది 8-08-1912 రాత్రి.07.23.(ఎల్. ఎమ్.టి) 13^0ఉ0, 77^0తూ 34'.

రాహు		చంద్ర శని	
ల	రాశి		రవి
			కుజ బుధ శుక్ర
	గురు		కేతు

	శని	శుక్ర	
రవి రాహు	అంశ		
ల			చంద్ర బుధ కేతు
	గురు	కుజ	

జననకాల కుజ మహాదశా శేషం. సం.6-0-10 రోజులు.

ఈజాతకము(18)లో లగ్నము కుంభము. రవి నుండి ద్వితీయస్థానములో కుజ, బుధ, శుక్రులస్థితి వేశియోగమునకు కారణమైంది. వీరిలో కుజుడు బలహీనునిగా 2లో ఉన్నను రవికి 29భాగలో దూరంలో ఉండడంచే కేవలం బుధ,శుక్రులు యోగకారకులుగా ఎక్కువ ప్రభావము కలిగి ఉండడం జరిగింది. ఈ యోగము సప్తమస్థానముపై ఉండడంతో సప్తమభావానికి సంబంధించిన అన్ని విషయాలలో విశేషయోగమును పొందడం జరిగింది.

17. వాసి యోగము

నిర్వచనం-చంద్రుడు కాకుండా ఇతర గ్రహములు రవినుండి వ్యయ స్థానములో(12లో)ఉన్నపుడుఏర్పడేయోగముఅదివాసియోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించిన వారు సంతోషము, సంతృప్తి ఔదార్యము కలిగి ఉన్నత వర్గాలవారి ఆదరణను పొందుదురు.

వివరణ-ఇక్కడ కూడా శుభవేశి యోగములో చెప్పబడిన ఫలితములనే అన్వయించుకోవలసి ఉంటుంది. రవికి వ్యయస్థానంలో పాపగ్రహములున్న విశేషమైన పాపఫలితాలు ఏర్పడతాయి. పైన తెలియచేసిన వివరణనే ఈ యోగము నకు మరియు తరువాత యోగమునకు అన్వయించవచ్చును.

18. ఉభయచరీ యోగము

నిర్వచనం-రవికి 2,12స్థానములందు చంద్రుడు కాకుండా మిగిలిన గ్రహము లున్నపుడు ఏర్పడే యోగము ఉభయచరీయోగము అవుతుంది.

ఫలితములు-అనర్గళంగా ప్రసంగించే నేర్పు ఉంటుంది. తీర్చి దిద్దినట్లు ఉండే శరీరాంగములు, ఎల్లప్పుడు సంతోషంగా ఉండడం, అందరిచే గౌరవింపబడడం, సంపదలు కీర్తి కలిగి ఉంటారు.

వివరణ-పైన తెలియచేసిన ఈమూడు యోగములు ప్రతిజాతకములో ఏదో విధంగా ఒకటో, రెండో యోగాలు ఏర్పడతాయి. బుధుడు ఎప్పుడు సూర్యునికి దగ్గరలో ఉండడం, ఒకవేళ రవి రాశ్యాంతములో ఉన్నప్పుడు ముందురాశిలోను లేదా తరువాత రాశిలో ఉండే అవకాశములు ఉంటాయి. అత్యంత దూరము అంటే రవి నుండి 3,11స్థానములో ఉండడం సంభవిస్తుంది. అంటే వాశి వేశియోగములలో ఏదోకయోగము తప్పక ఏర్పడుతుంది. ఈ కారణములచే వాశి వేశి యోగములను రాజయోగములతో పోల్చకూడదు. ఇది వ్యక్తిలో అహము పెంచడానికే దోహదపడతాయని చెప్పవచ్చును. ఒకొక్కసారి సౌరయోగములు ఇతర ధన లేదా రాజయోగములతో కలసిపోయే అవకాశములు ఉండడంతో ఈ యోగములు విశేషంగా బలపడే అవకాశము ఉంటుంది.

19. హంస యోగము

నిర్వచనం-కేంద్రములందున్న గురునికి ఆస్థానము స్వక్షేత్రము లేదా ఉచ్ఛ క్షేత్రములైన అది హంసయోగము అవుతుంది.

ఫలితములు- ఈ యోగములో జన్మించినవారికి పాదములలో శంఖము, పద్మం మత్స్యము, అంకుశము వంటి గుర్తులు ఉంటాయి. సుందరమైన దేహము, అందరికి ఇష్టులై ఉండడం, మానసికంగా శుద్ధులై న్యాయమార్గంలో చరించే వారై ఉంటారు.

వివరణ-ఈ యోగముతో పాటు తరువాత తెలియచేయబోయే 4 యోగములు కలిపి ఐదింటిని **పంచమహాపురుషయోగములుగా** తెలియ చేయబడ్డాయి. వరాహమిహిరుని బృహజ్జాతకంలో ఈయోగములను గురించి విశేషంగా చర్చించబడ్డాయి. గురుడు కేంద్రములందుండగా ఆ స్థానము ఉచ్ఛలేదా స్వక్షేత్రమైనపుడు హంస యోగము ఏర్పడుతుంది. ఈ హంసయోగము చరరాశులవారికే వర్తిస్తుంది. ఇక్కడ గుర్తుంచుకోవలసింది కేంద్రములు అవ్వడం. స్థిరరాశులవారికి అంటే వృషభ,సింహ, వృశ్చిక, కుంభరాశులవారికి గురుస్థితి స్వక్షేత్రము,ఉచ్ఛక్షేత్రములు కేంద్రములు అయ్యే అవకాశము లేదు కనుక వారికి ఈ యోగము వర్తించదు. కేంద్రాలన్నిటిలోను దశమకేంద్రము అత్యంత బలమైనది. అయితే కేంద్రాధిపత్యదోషము ఎక్కువుగా గురునికి ఉండడంతో ఈ యోగము ఏర్పడినను పైదోషము కారణంగా వ్యతిరేకమైన ఫలితాలే ఏర్పడతాయి. ఇతర కేంద్రస్థితులలోని

ఇదేవిధంగా కేంద్రాధిపత్య దోషము పట్టడంతో ఫలితాలలో వ్యతిరిక్తత ఉంటుంది కావునా ద్విస్వభావరాశు వారికి హంసయోగము పట్టదు. ఈ కారణములచే హంసయోగమును జాగ్రత్తగా పరిశీలించి ఫలితములను విచారణ చేయవలసి ఉంటుంది. తాము సత్యమని నమ్మినదానిని భావోద్వేగ బలంతో సాధించగలిగిన ప్రామాణిక వ్యక్తిత్వము కలిగి ఉంటారు.

జాతకము19. పుట్టినతేది 12-05-1916 జననకాల ఘ. 39. 15. వి.ఘ 13^0ఉ0, 77^0తూ 35'.

గురు		రవి బుధ	శుక్ర శని
	రాశి		కేతు
రాహు			కుజ చంద్ర
ల			

గురు	కుజ శని రాహు		
శుక్ర	అంశ		ల బుధ
రవి			
చంద్ర		కేతు	

జననకాల రవి మహాదశా శేషం. సం. 5-11-03 రోజులు.

లగ్నము ధనస్సు. గురుడు చతుర్థంలో స్వక్షేత్రస్థితి హంసయోగానికి కారణం అయ్యింది. ఈ జాతకులు చక్రవర్తులు కాదు గొప్ప వ్యక్తి కాదు. దీనికి కారణాలనేకం. గురునిపై శని, కుజుల దృష్టి ఏర్పడింది. హంసయోగ ప్రభావము గురు మహాదశలో కలిగించడం జరిగింది. ఈ జాతకులు మంచివారుగా, ఉన్నతమైన వ్యక్తిత్వము కలిగినవారుగా అందరికి ఇష్టులుగా ఉన్నప్పటికి కేంద్రాధిపత్యదోష ప్రభావముచే ఫలితములు విశేషంగా తగ్గడం గమనించదగిన విషయము.

జాతకము 20. పుట్టినతేది 11-04-1880 జననకాల ఘ. 12. 18^0ఉ0, 32^0తూ 4'.

రవి బుధ గురు శని శుక్ర	చంద్ర		ల కుజ కేతు
	రాశి		
రాహు			

ల శని కేతు	రవి		
	అంశ		
			శుక్ర
కుజ		బుధ గురు	చంద్ర రాహు

జననకాల శుక్ర మహాదశా శేషం. సం. 11-06-27 రోజులు.

ఈజాతకము(20)దశమంలో స్వక్షేత్రములో గురుని స్థితి హంస యోగానికి కారణమైంది. కేంద్రములలోనే బలమైన దశమంలో గురుడు లగ్న,పంచమ, నవమాధి పతులతో కలవడం జరిగింది. ఈ జాతకులు ప్రభువులుకాదు. వీరు భారత రాజ కీయ పత్రికా రంగంలో ప్రముఖులుగా, మంచి కీర్తిని గడించి సంయమనం కలిగిన వ్యక్తిగా పేరుగాంచారు.

జాతకము 21. పుట్టినతేది 14-12-1895 తెల్లవారుజామున గం. 03. 05. 51^0ఉ0, 0^0తూ5'.

రాహు	రాశి		గురు
			కేతు
రవి	చంద్ర కుజ బుధ	ల శుక్ర శని	

బుధ రాహు	రవి	శని	
శుక్ర	అంశ		
			చంద్ర
ల గురు		కుజ	కేతు

జననకాల శని మహాదశా శేషం. సం. 17-10-27 రోజులు.

ఈ జాతకము(21) హంసయోగమునకు ఒక చిత్రమైన ఉదాహరణగా చెప్పవచ్చును. లగ్నము తుల గురుడు దశమకేంద్రములో ఉచ్చలో ఉండడం జరిగింది. ఈ యోగము వీరికి విశేషంగా యోగించడం జరిగింది. ఈ జాతకములో హంసయోగముతో పాటు మాలవ్యయోగము, శశయోగములు పట్టడం ఇందు శనికి ఉచ్చక్షేత్రమైతే శుక్రునికి స్వస్థానమై కేంద్రమవ్వడం గమనించవచ్చును. ఈ జాతకములు ప్రభువులది. శశయోగము కారణంగా ఇతరుల రాజ్యములను పొందాలనే వాంఛను కలిగించాయి. వీరు మహా సామ్రాజ్యమునకు అధిపతులైనా, కాలానుగుణంగా వచ్చిన స్వేచ్ఛ మరియు ప్రజాస్వామ్యములో వీరి అధికారములలో మార్పులను కలిగించింది.

20. మాలవ్య యోగము

నిర్వచనం-కేంద్రములందున్న శుక్రునికి ఆస్థానము స్వక్షేత్రము లేదా ఉచ్ఛ క్షేత్రములైన అది మాలవ్యయోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగ జాతకులు చక్కని దేహము, దృఢమైన మనస్సు, సంపదలు, కుటుంబ సౌఖ్యము,వాహనసుఖము,కీర్తి కలిగిన విద్యావంతు లగుదురు.

వివరణ- శుక్రుడు ఉచ్చలేదా స్వక్షేత్రములందుండగా ఆ స్థానములు కేంద్రములైన మాలవ్యయోగము ఏర్పడుతుంది. ఈ యోగము అన్ని రాశుల వారికి వర్తించదు. ఇది శుక్రుని స్థితిపై ఆధారపడి పైన చెప్పుకున్న ఫలితాలను కలుగ చేయడంతో పాటు శుక్రుని కారకత్వములైన వాహన,శారీరక సుఖములు, సంగీత, నృత్య, నాటకాది కళలయందు ఆసక్తి,సుఖములను సూచించినా అంతర్గతంగా ఆధ్యాత్మికోన్నతికి కారణం అవుతుంది. ఇంతవరకు చర్చించుకున్న హంస, మాలవ్య యోగములందు హంస యోగము విశాలమైన మనోప్రవృత్తి,నిస్వార్థము,ఆదర్శంగా జీవించడంవంటి లక్షణములు ఏర్పడితే దీనికి భిన్నంగా ప్రాపంచిక సుఖానురక్తి మాలవ్యయోగమునందు విశేషంగాఉంటాయి.అయితే వివిధ లగ్నముల వారికి ఏ స్థానములో ఈ యోగము ఉపయోగించేది ఈ క్రింద పరిశీలించ వచ్చును.

వృశ్చిక, తుల, మీనలగ్నములవారికి	మొదటి స్థానము
మేష.వృశ్చిక, కన్యా లగ్నములవారికి	సప్తమస్థానము
మిథున, సింహ, మకరములవారికి	దశమ స్థానము
ధనస్సు,కుంభం,కర్కాటకములవారికి	చతుర్థ స్థానము

జాతకము 20లో మాలవ్యయోగమునకు చక్కని ఉదాహరణగా చెప్ప వచ్చును. ఈ జాతకములో దశమస్థానములో ఉచ్చలో శుక్రుని స్థితి ఏర్పడింది. పంచమహా పురుషయోగముల కేవలము కొన్నిజాతకములలో మినహా మిగిలిన చోట్ల రాజకీయ అధికారాన్ని కలిగించడంలేదనే చెప్పవచ్చును.

21.శశ యోగము

నిర్వచనం-కేంద్రములందున్న శనికి ఆస్థానము స్వక్షేత్రము లేదా ఉచ్చ క్షేత్రములైన అది శశయోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు అనేకమంది సేవకులను కలిగినవారు, అనుమానాస్పదమైన నడవడిక కలిగి ఉంటారు. గ్రామ లేదా పట్టణాధి కారులగుదురు. క్రూరబుద్ధితో ఇతరుల ఆస్తులను పొందుదురు.

వివరణ-శని ఉచ్చలేదా స్వక్షేత్రములందుండగా ఆ స్థానములు కేంద్రములైన శశయోగము ఏర్పడుతుంది. చర, స్థిర లగ్నములవారికి ఈ

యోగప్రభావము కలిగించినను ద్విస్వభావలగ్నములవారికి ఈ యోగము ప్రత్యేకముగా వర్తించదు.శని యొక్క అంతర్గతమైన ప్రవృత్తి ఈ యోగముపై విశేష ప్రభావాన్ని కలిగిస్తుంది. శనియొక్క క్రూర స్వభావము, గౌరవము లేకపోవడం, పాపస్వభావము ఇవన్ని ప్రస్ఫుటంగా కనిపిస్తాయి. ఎటువంటి సందేహము లేకుండా శశయోగమునందు జన్మించిన వారు ప్రఖ్యాతులు, అసహజ కామ ప్రవృత్తి కలిగి ఉంటారు. ఇతరుల భార్యలతో కూడువారు, అక్రమ పద్ధతులద్వారా ధనసంపాదనాదులు కలిగి ఉంటారు. బీదలను దోచుకుని తాము సుఖపడే తత్వం ఉంటుంది.

శశయోగము పట్టిన జాతకములలో చంద్ర స్థితిని ప్రధానంగా పరిశీలించ వలసి ఉంటుంది.చంద్రుడు ఎటువంటి పాపత్వం పొందసప్పుడు న్యాయపరంగానే ఈ సంపదలు ఉంటే చంద్రుని పాపత్వం దీనికి వ్యతిరిక్త మైన ఫలితాలను కలిగిస్తుంది.

జాతకము 22.పుట్టినతేది 31-01-1896 ఉదయం గం.04.40. 21^0ఉ20, 0^0తూ73'.

బుధ రాహు	రాశి		చంద్ర గురు
రవి			కేతు
ల కుజ శుక్ర		శని	

కుజ			రవి శని
రాహు	అంశ		శుక్ర
			చంద్ర కేతు
	బుధ	గురు	ల

జననకాల బుధ మహాదశా శేషం.సం. 2-3-1 రోజులు.

చంద్రాత్తు చతుర్థంతో శని ఉచ్చస్థానములో ఉండడం, చంద్రుడు కొంత పాపత్వం పొందడం జరిగింది. అయితే ఇదే స్థానములో ఉన్న గురుని ఉచ్చ స్థితి చంద్రును పాపత్వమును విశేషంగా తగ్గించడం జరిగింది. శశయోగము చతుర్థంలో పట్టడంతో విశేషమైన భూములు, గృహములు ఉండడం జరిగింది. ఈ జాతకులు ప్రభువులతో సమానంగా జీవించడం ఆనాడే లక్షలాది రూపాయిలను సంపాదించ డానికి కారణము అయినట్లు చెప్పవచ్చును. శశ యోగము మరియు శని చతుర్థస్థితి ఈ జాతకులను ప్రముఖ పారిశ్రామిక వేత్తని చేసినవి.

22. రుచక యోగము

నిర్వచనం–కేంద్రములందున్న కుజునికి ఆస్థానము స్వక్షేత్రము లేదా ఉచ్ఛ క్షేత్రములైన అది రుచక యోగము అవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించినవారు దృఢమైన శరీరము, కీర్తి, ప్రభువులు లేదా ప్రభుసమానులుగా, సాంప్రదాయలు పద్ధతులు కలిగిన వారుగా ఉంటారు. అంతేకాక ఎర్రనిశరీరవర్ణము ఆకర్షణీయమైన దేహం, దాన గుణము, సంపదలతో దీర్ఘాయుర్దాయులై విశేషమైన సైన్యమునకు అధిపతులుగా ఉందురు.

పరిశీలన–ఈ పంచ మహాపురుషయోగములు ఏర్పడినపుడు ఆయా గ్రహములుసంపూర్ణమైన బలము కలిగివున్నపుడు మాత్రమే తమ ఫలితాలను సంపూర్ణంగా కలుగచేస్తాయి. అయితే నిజమైనయోగము అరుదుగానే ఏర్పడుతుంది. బలిష్ఠ అనేమాటకు అర్థం చెప్పుకుంటే బలహీనమైన, నీచ యందున్న, పాపగ్రహముల దృష్టి పొందిన గ్రహము సంపూర్ణ ఫలితములు కలిగించడం బలహీనమైనదని చెప్పవచ్చును. వాస్తవంలో ఈయోగము నామమాత్రముగానే ఏర్పడుతోందనే ముఖ్యవిషయము మరువరాదు. పంచమహాపురుషయోగములకు సంబంధించి తెలియచేసిన ఉదాహరణ జాతకములలో కేవలము 20, 21నెం జాతకములలోతప్ప మిగిలిన జాతక ములలో ప్రత్యేక ప్రభావాన్ని కలిగించలేదనే చెప్పవచ్చును. ఈ యోగ కారకమైన గ్రహముల బలాబలములు దీనికి బలాన్ని చేకూరుసున్నాయి.

కుజుడు ఉచ్ఛలేదా స్వక్షేత్రములందుండగా ఆ స్థానములు కేంద్రములైన రుచక యోగము ఏర్పడుతుంది. రుచకయోగము ప్రభావముచే గొప్ప సైనికు లను, నాయకులు, ఆజ్ఞాధికారము, ధైర్యసాహసములు కలవారిని దేశభక్తులు అవుతారు.

జాతకము23. –పుట్టినతేది 20–04–1889 సాయంత్రం. గం. 06.30. 48^0ఉ0, 13^0తూ0 '.

	రవి కుజ బుధ శుక్ర		రాహు
	రాశి		శని
చంద్ర గురు కేతు		ల	

		బుధ రాహు	రవి
	అంశ		
శని			చంద్ర
	ల కుజ శుక్ర కేతు		గురు

జననకాల శుక్ర మహాదశా శేషం. సం. 16–4–6 రోజులు.

ఈ జాతకములో(23) కుజుడు సప్తమంలో స్వక్షేత్రస్థితి. ఇక్కడ లాభాధిపతి రవి, యోగకారకుడైన శని, భాగ్యాధిపతి బుధునితో కలసిన కారణంగా కుజుడు విశేషమైన బలము కలిగివున్నట్లు చెప్పవచ్చును. కుజుడు ఎంత బలము కలిగి ఉన్నను పాపగ్రహమవ్వడం గమనించవచ్చును. ఇక్కడ రుచకయోగము ఏర్పడి, ఏర్పడినప్పటికి కుజుడు పాపత్వం పొందడంతో పాపఫలితాలే ఏర్పడ్డాయి. ఈ యోగఫలితాలుగా చెప్పబడిన అమిత ధైర్యము, సాహసము, అహంభావము, ప్రధాననాయకత్వములు ఈ జాతకునిలో ఏర్పడి నియంతగా తన దేశ సర్వనాశనానికి కారకుడైనాడు. వీరు బలమైన దేశానికి అధినేతగా నియంతగా మొత్తం ఖండంపై ప్రభావం కలిగించి విశేషమైన నాశనానికి కారకులైనారు.

23. భద్ర యోగము

నిర్వచనం–కేంద్రములందున్న బుధునికి ఆస్థానము స్వక్షేత్రము లేదా ఉచ్ఛ క్షేత్రములైన అది భద్ర యోగము అవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించినవారు బలవంతులు, సింహ సదృశ మైనరూపము కలిగినవారు, విస్తరించిన ఛాతి, చక్కని దేహాంగములు, మితంగామాట్లాడడం, బంధువులకు సహాయంచేయడం, వృద్ధాప్యంలో సుఖంగా జీవించేవారై ఉంటారు.

వివరణ–స్వభావరీత్యా మేధోసంబంధ గ్రహముగా బుధుని వల్ల ఏర్పడిన భద్రయోగము స్పష్టమైన ఫలితాలను కలిగిస్తాడు. అయితే బుధుడు బలయుతుడై ఉన్నప్పుడే ఈ ఫలితాలును కలిగించడం, సాధరణంగా ఉన్న ప్పుడు సామాన్యమైన ఫలితాలనే కలిగిస్తాడు.

జాతకము24. –పుట్టినతేది 23–10–1883 సూర్యోదయాది ఘ. 10.45. 12^0ఉ0, 77^0తూ34 '.

	కేతు	శని	
	రాశి		చంద్ర కుజ గురు
ల		రవి శుక్ర రాహు	బుధ

శుక్ర			ల శని
	అంశ		బుధ కేతు
రాహు			
రవి	కుజ	చంద్ర గురు	

జననకాల బుధ మహాదశా శేషం.సం.7-3-23 రోజులు.

జాతకము 24లో బుధుడు దశమంలో స్వోచ్ఛక్షేత్రములో ఉండడంతో భద్రయోగము ఏర్పడింది. బుధునిస్థితి ఏమాత్రము పాపఫలితాలను కలిగించ లేదనే చెప్పవచ్చును. ఈజాతకుని శారీరక స్థితినిపరిశీలిస్తే లగ్నకారకత్వ ములు వీరిలో ప్రస్ఫుటంగా కనిపించడం, మేధస్సు, తెలివి తేటలు, సంపదలు, మంచితనము కలపోటగా భద్రయోగము విశేషమైన ఫలితాలకు కారణమైనట్లు చెప్పవచ్చును.

24. బుధాదిత్య యోగము

నిర్వచనం-రవి, బుధులు కలసి ఏ రాశియందైనా ఉన్నపుడు అది బుధాదిత్య యోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు తెలివితేటలు,అనేక కార్యములందు నేర్పు, మంచితనము కీర్తి, వ్యక్తిగౌరవము, సుఖ సంతోషా దులు ఆనంద కరమైన జీవితము కలిగి వుందురు.

వివరణ-సాధరణంగా ఏగ్రహమైన సూర్యునితో కలసినపుడు ఆ గ్రహము అస్తంగత్వంచెంది శుభముచేసే తనప్రభావాన్ని పూర్తిగా కోల్పో తుంది. ఇక్కడ బుధునికి మినహాయింపు చెప్పబడింది. ఇక్కడ బుధ, రవుల మధ్య దూరాన్ని ప్రధానంగా పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. వీరి మధ్య దూరం ఎక్కువైన కొద్ది బుధాదిత్యయోగ ప్రభావము పెరుగుతుంది. అయితే వీరిద్దరి మధ్యదూరం 10^0 లోపున ఉంటే ఈ యోగ ఫలితము ఉండదనే చెప్పవచ్చును. ఈ యోగము సాధరణమైనదని చెప్పబడినను అరుదుగానే సంపూర్ణ ఫలితాలను కలిగిస్తుందని చెప్పవచ్చును.

25. మహాభాగ్య యోగము

నిర్వచనం- పగటియందు జన్మించిన పురుషులకు లగ్న,రవి,చంద్రులు విషమ రాశులందు, రాత్రియందు జన్మించిన స్త్రీలకు రవి,చంద్ర,లగ్నములు సమరాశులందున్నపుడు అది మహాభాగ్యయోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించిన పురుషులు మంచి నడవడిక, ఇతరుల సుఖములు కోరే లక్షణము,స్వేచ్ఛగా ఉండేవారు, మంచి తనము,కీర్తి,ప్రభు సమానులై వృద్ధాప్యంలోను సుఖముగా జీవించువార

గుదురు. ఈయోగమునందు జన్మించిన స్త్రీలకు దీర్ఘాయువు కలిగిన యోగ్య సంతానము, సంపదలు, సచ్ఛీలము కలిగి ఉందురు.

వివరణ-ఇక్కడ మహాభాగ్యము అనే మాటకు అదృష్టము అని అర్థం చెప్పుకోవలసివస్తుంది. ఈ యోగములో జన్మించిన అదృష్టవంతులనే చెప్ప వచ్చును. లగ్న,రవి,చంద్ర త్రయము శరీరము, ఆత్మ, మనస్సులకు కారకులు అవ్వడంతో ఇవి పురుష/స్త్రీ రాశులందున్నపుడు ఆ జాతకులను విశేషంగా ప్రభావితం చేస్తాయి.

జాతకము25. పుట్టినతేది 01-09-1897 రాత్రి గం.08.35. (ఎల్.యమ్.టి) 11^0ఉ20, 78^0తూ40'.

ఈ జాతకములో(25) లగ్నము మేషము,రవి సింహము,చంద్రుడు తుల- ఈ మూడురాశులు విషమరాశులు(బేసిరాశులు అయ్యి మహాభాగ్య యోగమునకు కారణమైంది. అయితే లగ్నాధిపతి గురుని ప్రభావానికి లోనయ్యి ఉండడంతో జాతకులు అనేక కష్టాలు పడినను తమ ప్రతిభతో ఉన్నతస్థానమునకు చేరడం జరిగింది.

	ల		
	రాశి		శుక్ర కేతు
రాహు			రవి గురు
	శని	చంద్ర	బుధ కుజ

చంద్ర	ల రాహు	కుజ బుధ	
	అంశ		
			శని
గురు		కేతు	రవి శుక్ర

జననకాల రాహు మహాదశా శేషం.సం.3-5-17 రోజులు.

26. పుష్కల యోగము

నిర్వచనం- లగ్నాధిపతి చంద్రునితో కూడి ఉండగా, చంద్రలగ్నాధిపతి కేంద్రములందు లేదా అధిమిత్రస్థానమునందుండి లగ్నమును వీక్షించు చుండగా, లగ్నమునందొక బలమైన గ్రహమున్నపుడు అది పుష్కలయోగము అవుతుంది.

ఫలితములు-ఈయోగమందున్న జాతకులు,సంపదలు,చక్కని(తీయని) వాక్కు, కీర్తి,ప్రభువులచే గౌరవములను పొందుదురు.

వివరణ–ఈ యోగము కొంచెం క్లిష్టంగా ఉంటుంది. మొదటగా లగ్నాధిపతి చంద్రునితో కలవాలి. చంద్రలగ్నాధిపతి అధిమిత్ర క్షేత్రము లేదా కేంద్రములందుండి లగ్నాన్ని వీక్షించగా లగ్నమునందు ఒక బలమైన గ్రహము ఉండాలి. పుష్కల అంటేనే అన్ని విధాల సంపూర్ణత, లగ్నము, లగ్నాధిపతి, చంద్రుడు, చంద్రలగ్నాధిపతి బలముగా ఉండడం ఇందు ముఖ్యమైన విషయము.

జాతకము26. పుట్టినతేది 8-08-1912 రాత్రి గం.07.23. (ఎల్.యమ్.టి) 13^{0}ఉ0, 77^{0}తూ34'.

ఈ జాతకములో(26) లగ్నాధిపతి శని చంద్రునితో కలయిక,చంద్ర లగ్నాధి పతి కేంద్రమునందుండి లగ్నాన్ని వీక్షించడం జరిగినా లగ్నమునందు ఏ గ్రహము లేకపోవడం జరిగింది. ఇక్కడ పుష్కలయోగమునకు చెప్పబడిన సూత్రములో మూడవది ఏర్పడకపోయినా మిగిలిన యోగము పట్టుటచే ఈ జాతకులు ఈ యోగమును సంపూర్ణముగా అనుభవించడం జరిగింది. ఇది చాలా అరుదుగా ఏర్పడే అత్యంత శుభయోగమని చెప్పవచ్చును.

రాహు		చంద్ర శని	
ల	**రాశి**		రవి
			కుజ శుక్ర బుధ
	గురు		కేతు

	శని	శుక్ర	
రవి రాహు	**అంశ**		
ల			చంద్ర కేతు బుధ
	గురు	కుజ	

జననకాల కుజ మహాదశా శేషం.సం.6-0-10 రోజులు.

27. లక్ష్మీ యోగము

నిర్వచనం– లగ్నాధిపతి బలము కలిగి ఉండగా భాగ్యాధిపతి ఉచ్ఛ లేదా స్వక్షేత్రములందుండగా అది కేంద్రకోణములైన అది లక్ష్మీయోగము అవుతుంది.

ఫలితము–ఈ యోగమునందు జన్మించినవారు సంపదలు,గౌరవము, జ్ఞానము నిజాయితీ,కీర్తి, చక్కని రూపము,సర్వసుఖములు సౌఖ్యములు అనుభవించుదురు.

వివరణ–లక్ష్మీయోగమును వివిధ రకాలుగా నిర్వచించారు. పాఠకుల కోసం వాటిని తెలియచేస్తున్నాను. (1) లగ్న భాగ్యాధిపతులు కలయిక (2) భాగ్యాధిపతి కేంద్ర,కోణములలో ఎందైనా ఉచ్ఛలో ఉండడం,లగ్నాధిపతి బలమైన స్థితి (3) భాగ్యాధిపతి, శుక్రుడు స్వోచ్ఛలలో ఎందైనా ఉండగా అవి కేంద్రకోణములైనపుడు. లగ్నాధిపతి,భాగ్యాధిపతి,శుక్రుడు వీరి బలమైన స్థితి లక్ష్మీయోగమున ప్రధానమైన విషయములని తెలుస్తోంది. లక్ష్మీయోగ మంటేనే భాగ్యయోగము. ఈ యోగములో జన్మించిన సర్వసంపదలు కలిగి ఉండడం, ఈస్థితి ఆయాగ్రహముల బలాబలములపై ఆధారపడి ఉంటుంది. పైన తెలియచేసిన మూడుయోగములలో మూడవది అత్యంత బలమైనది. లగ్న భాగ్యాధిపతులు 3,6,8స్థానములందు కాకుండా ఇతరస్థానములందు సామాన్యయోగాన్ని కలుగచేసి సాధరణమైన ధన యోగముఏర్పడుతుందని చెప్పవచ్చును.

జాతకము27. పుట్టినతేది 14-07-1887 ఉదయం గం.09.15. (ఎల్.యమ్.టి) 13^{0}ఉ0, 77^{0}తూ34'.

	చంద్ర		రవి కుజ
	రాశి		బుధ శని రాహు
కేతు			ల శుక్ర
		గురు	

రాహు			రవి
	అంశ		చంద్ర
కుజ బుధ			శుక్ర శని
ల	గురు		కేతు

జననకాల కేతు మహాదశా శేషం.సం.1-5-19 రోజులు.

పై జాతకములో(27) లక్ష్మీయోగమును పరిశీలిస్తే లగ్నాధిపతి రవి భాగ్యాధి పతి కుజుడు లాభస్థానములో కలవడం జరిగింది. కుజమహాదశలో వీరు విశేషంగా సంపదలు,కీర్తి,గౌరవాదులను పొందడం జరిగింది.

నిజమైన లక్ష్మీయోగము అరుదుగా ఏర్పడినా అది విశేషమైన ఫలితా లను కలిగిస్తుంది.ప్రతి జాతకములో సంపదలను సూచించే యోగములు కనపడినా అది ఏదోక రూపంలో ఏర్పడిన లక్ష్మీయోగములనే గ్రహించవలసి ఉంటుంది.

జాతకము28. పుట్టినతేది 26-09-1874 రాత్రిగం.10.0. (ఎల్.యమ్.టి) 13^{0}ఉ0, 77^{0}తూ34'.

చంద్ర	రాహు	ల	
	రాశి		
శని			కుజ
		శుక్ర కేతు	రవి బుధ గురు

	రవి		గురు శుక్ర శని రాహు
చంద్ర	అంశ		ల
			కుజ
కేతు			బుధ

జననకాల బుధ మహాదశా శేషం.సం.7-10-26 రోజులు.

ఈ జాతకములో(28) లగ్నాధిపతి స్వస్థానములో కోణములో ఉండడం జరిగింది. లగ్నాధిపతి స్వక్షేత్రములో ఉన్నా అది కేంద్రకోణములలో ఏది కాకపోవడం చూడవచ్చును. ఈ జాతకములో లక్ష్మీయోగము ఏర్పడింది. దీనితోపాటు చక్కని ధనయోగములు ఏర్పడడం గమనించవచ్చును. ద్వితీయాధిపతి పంచమంలో ఉచ్చ స్థానములో చతుర్థాధిపతితో కలవడం జరిగింది. ఈ జాతకులు చిన్నదైనా ఒక రాష్ట్రమునకు అదినేత విశేష సంపదలు కలిగిఉండడం జరిగింది.

28. గౌరి యోగము

నిర్వచనం- దశమాధిపతి ఉన్న నవాంశాధిపతి రాశిలో దశమస్థానములో ఉచ్చలో లగ్నాధిపతితో కలసిన అది గౌరియోగము అవుతుంది.

ఫలితము-ఈయోగమునందు జన్మించినవారు గౌరవనీయ కుటుంబములో జన్మించినవారు,విశేషంగా భూములు కలిగినవారు, ధాతృత్వము కలిగినవారు, దైవసంబంధ కార్యములు చేయువారు, వీరి సంతానము మంచి నడవడిక కలిగిన వారు అందరిచే గౌరవింపబడే వారగుదురు.

వివరణ-ఇక్కడ రెండు రకములైన వివరణలు కనిపిస్తున్నాయి. పైన తెలియచేసిన వివరణే కాకుండా మరొక మతమును అనుసరించి లగ్నాధిపతి, చంద్రుడు తమ స్వోచ్చ స్థానములలో ఉండగా అవి పరస్పర కోణములైన గౌరీయోగము అవుతుంది. సాంప్రదాయ పండితులను అనుస రించి గౌరియోగము 36,48సం. మధ్య వయస్సులోనే అనుభవములోకి వస్తుందని చెప్పబడినను, దీని విషయమై ఎటువంటి వివరణలు తెలియచేయ లేదు. ఈయోగ ప్రారంభంలో గౌరియోగము నకు చెప్పుకున్న సూత్రమైన దశమాధిపతి ఉన్న నవాంశాధిపతి రాశిలో దశమంలో ఉచ్చలో ఉండడము ముఖ్యమైనదని చెప్పవచ్చును.

జాతకము29. పుట్టినతేది 1-08-1908 సూర్యోదయాది ఘ. 15.30. 11^{0}ఉ0, 78^{0}తూ40 '.

పై జాతకములో(29) దశమాధిపతి చంద్రుడు. చంద్రుడున్న నవాంశ మీనము. దీని అధిపతి గురుడు లగ్నములో దశమస్థానములో ఉచ్చలో ఉండడం జరిగింది.

శని			బుధ శుక్ర రాహు
	రాశి		రవి గురు కుజ
కేతు		ల	చంద్ర

గురు ల చంద్ర			బుధ
శుక్ర కుజ	అంశ		కేతు
రాహు			
రవి శని			

జననకాల రవి మహాదశా శేషం.సం.4-01-10 రోజులు.

ఈ కారణముచే గౌరియోగము సంపూర్ణముగా ఏర్పడింది. ఈ జాతకులు ఇండియన్ సివిల్ సర్వీసుకు చెందినవారు. గౌరియోగ లక్షణాలను సంపూర్ణంగా పొందారు.

29. భారతీ యోగము

నిర్వచనం- ద్వితీయ, పంచమ, లాభాధిపతులున్న నవాంశాధిపతులు ఉచ్చలో ఉండి భాగ్యాధిపతితో కలసిన అది భారతీయోగము అవుతుంది.

ఫలితము-ఈ యోగమునందు జన్మించినవారు ప్రపంచ ఖ్యాతి, విశేషమైన విద్వత్తు,సంగీతాభిమానము,ప్రేమ,అందమైన ఆకర్షణీయమైన శరీరము, ఆకర్షణీయమైన నేత్రములు కలిగి ఉందురు.

వివరణ-ఈ యోగములో మూడు గ్రహముల నవాంశాధిపతులు భాగ్యాధిపతితో కలవడం గురించి చెప్పినా అన్ని ఒకేసారి ఏర్పడడం అరుదనే చెప్పవచ్చును. ఈయోగముఏర్పడే విధానమును పరిశీలిస్తే (1) ద్వితీయాధిపతిఉన్న నవాంశాధిపతి ఉచ్చలో ఉండి భాగ్యాధిపతితో కలవడం, (2) పంచమాధిపతి ఉన్న నవాంశాధిపతి ఉచ్చలోఉండి భాగ్యాధిపతితో కలవడం, (3) లాభాధిపతి ఉన్న నవాంశాధిపతి ఉచ్చలో ఉండి భాగ్యాధిపతితో కలవడం. ఇది సాధరణంగా ఏర్పడే యోగము కాదని చెప్పవచ్చును.

జాతకము 30. పుట్టినతేది 28-08-1963 సూర్యోదయాది ఘ. 52. 0. 13^0ఉ0, 77^0తూ34 '.

ఈజాతకములో(30) పంచమాధిపతి శుక్రుడు బుధనవాంశలో ఉండగా,

		కేతు	ల
చంద్ర	రాశి		
			రవి కుజ
	రాహు	గురు	బుధ శుక్ర శని

	కేతు	శని	ల శుక్ర
బుధ చంద్ర	అంశ		
			రవి
	కుజ గురు	రాహు	

జననకాల రాహు మహాదశా శేషం.సం. 6-11-21 రోజులు.

బుధుడు చతుర్థంలో ఉచ్చలో భాగ్యాధిపతితో కలవడం జరిగింది.ఇది భారతీ యోగమునకు చక్కనిఉదాహరణగాచెప్పవచ్చును. మిగిలిన అవయోగ ముల కారణంగా ఈయోగము అనుకున్నంతగా రాణించలేదనిచెప్పవచ్చును.

30. చాప యోగము

నిర్వచనం- లగ్నాధిపతి ఉచ్ఛయందుండగా, చతుర్థ దశమాధిపతులు పరివర్తన చెందిన అది చాపయోగము అవుతుంది.

ఫలితము-ఈ యోగమునందు జన్మించినవారు రాజాస్థానమునందు ఉండువారు,సంపదలు కలిగినవారు, ధనాగారమునకు అధిపతులగుదురు.

వివరణ-నా ఇరవై సంవత్సరముల అనుభవంతో(1941నాటికి) నేను చెప్పే వివరణ ఏమిటంటే చాపయోగ ప్రభావముచే ఇతరుల సంపదలను అజమాయిషి చేయడం ద్వారా జాతకులు సంపదలను పొందుతారు. అంటే బ్యాంకు కాషియర్లు, ఫైనాన్సియల్ సెక్రటరీలు, రెవెన్యూ శాఖవారి జాతకము లలో ఈ చాపయోగమును ఎక్కువుగా పరిశీలించవచ్చును.

31.శ్రీనాథ యోగము

నిర్వచనం-సప్తమాధిపతి ఉచ్చస్థుడై దశమమునందు, దశమాధిపతి భాగ్యాధి పతితో కలసిన అది శ్రీనాథయోగము అవుతుంది.

ఫలితము- ఈ యోగమునందు జన్మించిన విష్ణు సంబంధమైన చిహ్నా లైన శంఖ,చక్రములతో కూడిన దేహము,మంచివాక్కు, అనుకూలవతి యైన భార్య సంతానము కలిగి అందరిచేత ప్రేమింపబడేవారై ఉంటారు.

వివరణ-శ్రీనాథయోగము అతిముఖ్యమైన రాజయోగముగా చెప్ప బడింది. ఇందు 7,9,10 స్థానాధిపతులతో సంబంధము ప్రధానముగా గమనించదగిన విషయము. ఈ యోగము కీర్తిని, సంపదలను కలుగచేస్తుం దని చెప్పబడింది. ఇందు ప్రధానంగా సప్తమాధిపతి దశమంలో ఉచ్ఛ క్షేత్రములో ఉండడం, దశమాధిపతి భాగ్యాధిపతితో కలవడం జరుగుతుంది.

మేషాది ద్వాదశ లగ్నములలో ఈ యోగము కేవలము ధనుర్లగ్నము వారికి మాత్రమే ఏర్పడుతుంది. మిగిలిన లగ్నములవారికి దశమాధిపతి సప్తమములో ఉచ్చలో ఉండే అవకాశము లేదు. సప్తమాధిపతిగా బుధుడు దశమంలో ఉచ్చలో ఉండడం, భాగ్యాధిపతి రవితో కలవడం సాధరణంగా జరిగే అంశమే. ప్రాచీనా చార్యులు దీనిని దృష్టిలో పెట్టుకునే సప్తమాధిపతి దశమంలో ఉచ్చలో ఉండాలని (**కామేశ్వరే కర్మగతే స్వతుంగే**)పేర్కొనడం జరిగింది. ఈ యోగము అరుదైనా దీనిని కొంత భిన్నంగా చెప్పగలిగిన అంటే సప్తమాధిపతి ఉచ్చస్థుడై దశమస్థానమును వీక్షించిన అని చెప్పిన కర్కాటక,తులా లగ్నములను చేర్చే అవకాశం ఉంటుంది. అయితే ఇది నా అభిప్రాయమని తెలియచేస్తున్నాను.

32 నుండి 43. మాలికా యోగములు

నిర్వచనం-రవ్యాది సప్తగ్రహములు లగ్నము లేదా మరే రాశినుండైనా వరుసగాఏడురాశులందు మాలికగాఉన్న అదిమాలికాయోగము అవుతుంది.

ఫలితము-వివిధ భావములనుండి ఈ యోగము ఏర్పడినపుడు వచ్చే ఫలితములు ఈ విధంగా ఉంటాయి.

నెం	యోగము ఏర్పడే విధానము	పేరు	ఫలితము
32.	లగ్నమునుండి 7రాశులందు	**లగ్నమాలిక**	ప్రభుసమానత,సంపదలు
33.	ద్వితీయము "	**ధనమాలిక**	విశేష సంపదలు,కర్తవ్యదీక్ష దృఢసంకల్పము,నిర్దయ
34.	తృతీయము "	**విక్రమమాలిక**	అధికారము,సంపద,ధైర్యము
35.	చతుర్థము "	**సుఖమాలిక**	సంపదలు,ధార్మికబుద్ధి
36.	పంచమము "	**పుత్రమాలిక**	కీర్తి,దైవభక్తి
37.	షష్ఠము "	**శత్రుమాలిక**	దురాశ, బీదరికము

38. సప్తమము ” **కళత్రమాలిక** భార్యలోలత్వము,కీర్తి
39. అష్టమము ” **రంధ్రమాలిక** బీదరికము,బానిసత్వము
40. నవమము ” **భాగ్యమాలిక** దైవభక్తి,మంచితనము,ధనం
41. దశమము ” **కర్మమాలిక** గౌరవము,శీలవంతము
42. ఏకాదశము ” **లాభమాలిక** నేర్పు,సుందరీలతో కూడడం
43. ద్వాదశము ” **వ్యయమాలిక** గౌరవము,స్వేచ్ఛ,కీర్తి

వివరణ-ప్రతిభావమునుండి ప్రారంభమైన ఈ మాలికలు 12రకములైన మాలికలుగా ఏర్పడతాయి. లగ్నమునుండి ప్రారంభమయ్యేది లగ్న మాలికాయోగము అవుతుంది. ఈ యోగములో రవ్యాది సప్త గ్రహములను మాత్రమే పరిశీలించవలసి ఉంటుంది. ఇందు రాహు కేతువులకు స్థానము లేదు. సాధరణంగా జ్యోతిషవేత్తలచే పన్నెండు రకములుగా మాలికయోగములు ఏర్పడతాయని చెప్పబడినప్పటికి, భావార్థ రత్నాకరములో లగ్నాత్తు 5రాశులలో 9 గ్రహములున్నపుడు పంచగ్రహమాలికా యోగమని,6 రాశులలో షడ్గ్రహమాలికని,7రాశులలో సప్తగ్రహమాలికని,9రాశులలో నవగ్రహ మాలికాయోగమని చెప్పబడింది. దీని ప్రకారము మాలికా యోగములను విచారణ చేయడంలో ప్రత్యేకమైన సంబంధములు పరిగణనలో లేవనే చెప్పవచ్చును.

44.శంఖ యోగము

నిర్వచనం-లగ్నాధిపతి బలయుతుడై ఉండగా, పంచమ షష్ఠాధిపతులు పరస్పర కేంద్రములందు ఉండెనేని అది శంఖయోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగము నందు జన్మించిన వారు సుఖాభిలాష, ఉదార గుణం, భార్య, సంతాన సౌఖ్యము,విశేషమైన భూములు, దైవభక్తి, సదాచారము, ఉన్నతమైన విద్యకలిగి వృద్ధాప్యంలో సుఖంగా జీవించే వారగుదురు.

వివరణ-ఏదైనా గ్రహము లేదా భావము బలహీనముగా ఉన్నప్పుడు, ఆగ్రహము లేదా భావమునకు చెప్పబడిన ఫలితములు ప్రత్యేకముగా కాక ఛాయా మాత్రముగానే ఆ ఫలితాలు కనిపిస్తాయి. అయితే శంఖయోగము నందు పాప గ్రహము అయినప్పటికి షష్ఠాధిపతిచే ఈయోగము ఏర్పడి శుభఫలితాలను కలిగిస్తుంది. ఈ యోగముచే షష్ఠాధిపతి మహాదశ మరియు అంతర్దశలలో శుభ ఫలితాలు అనుభవంలోకి వస్తాయి. అయితే షష్టస్థాన

ఫలితములైన శత్రు,రోగ,ఋణములు వంటి పాపఫలితములు ఏర్పడే మహా దశలో ఏ కారణంచే శుభ ఫలితాలు ఏర్పడతాయనేది అనుమానాస్పదమనే చెప్పవచ్చును.

జాతకము 31.పుట్టినతేది 08-08-1912 రాత్రి గం.7.23. (ఎల్.ఎమ్. టి) 13^0ఉ0, 5గం 10ని 20సె.తూ.

రాహు		చంద్ర శని	
ల	**రాశి**		రవి
			కుజ బుధ శుక్ర
	గురు		కేతు

	శని	శుక్ర	
రవి రాహు	**అంశ**		
ల			చంద్ర బుధ కేతు
	గురు	కుజ	

జననకాల కుజ మహాదశా శేషం.సం.6-0-10 రోజులు.

ఈ జాతకము(31)లో, పంచమాధిపతి బుధుడు చంద్రాత్తు కేంద్ర మందు, షష్ఠాధిపతి లగ్నాధిపతితో బలమైన స్థానములో ఉండగా లగ్నాధిపతి లగ్నమును వీక్షించడం జరిగింది.

45. భేరీ యోగము

నిర్వచనం-లగ్నాధిపతి,శుక్రుడు మరియు గురుడు పరస్పర కేంద్రములందుండగా భాగ్యాధిపతి బలయుతుడైన ఉన్న అది భేరీయోగమగును.

ఫలితములు-దీర్ఘాయుర్దాయం,చక్కని ఆరోగ్యం,అనేక విధాల ఆదాయం,భార్యా మరియు సంతాన సౌఖ్యం, ఉన్నతమైన మనస్సు,దైవభక్తి కలిగి ఉంటారు.

వివరణ-సాధరణముగా భేరీయోగమునందు జన్మించిన జాతకులు సంతోషము సౌఖ్యవంతమైన జీవనము కలిగి ఉంటారు.

జాతకము 32.పుట్టినతేది 23-02-1896 సూర్యోదయాది ఘ.38.30 13^0ఉ0, 77^0తూ35'.

పై జాతకములో(32) లగ్నాధిపతి శుక్రుడు, గురుని నుండి కేంద్రములందు

			చంద్ర
రవి రాహు	రాశి		గురు
కుజ బుధ శుక్ర			కేతు
		ల శని	

శుక్ర			బుధ శని
రవి	అంశ		కేతు
కుజ రాహు			
ల	చంద్ర		గురు

జననకాల కుజ మహాదశా శేషం.సం. 2-1-28 రోజులు.

భాగ్యాధిపతి బుధుడు బలమైన స్థితిలో ఉండడం జరిగింది. ఈ జాతకులు ఉన్నత విద్యాధికారిగా పై యోగ ఫలితములను సంపూర్ణంగా అనుభవించడం జరిగినా ఇదే సమయంలో పాపగ్రహముల ఫలితాలను అనుభవించడం జరిగింది.

46. మృదంగ యోగము

నిర్వచనం-ఉచ్చాస్థానమునందున్న గ్రహము యొక్క నవాంశాధిపతి కేంద్ర, త్రికోణములందు లేదా మిత్ర,ఉచ్చక్షేత్రములందుండగా, లగ్నాధిపతి బలయుతుడైన అది మృదంగయోగము అనబడును.

ఫలితములు-ప్రభువులచే గౌరవాదులు పొందడం,ఆకర్షణీయంగా ఉండడం, విశేషమైన కీర్తి కలిగి ఉంటారు.

వివరణ-ఈ యోగమును జాగ్రత్తగా అన్వయించుకోవలసి ఉంటుంది. ఉచ్చ యందు ఏదైనా గ్రహము ఉన్నపుడు, ఆ గ్రహమున్న నవాంశాధిపతి రాశిలో కేంద్ర, కోణవలందు లేదా మిత్ర క్షేత్రము లేదా ఉచ్చయందుండగా, లగ్నాధిపతి బల యుతుడైన ఉన్నపుడు అది మృదంగయోగము అవుతుంది.

జాతకము 33.పుట్టినతేది 14-12-1895 ఉదయం గం.03.05 (ఎల్.ఎమ్. టి) 51^0ఉ31, 0^0ప6 '.

పై జాతకములో(33) గురుడు ఉచ్చస్థానస్థితి, ధనుర్నవాంశలో ఉండడం జరిగింది. గురుడున్న నవాంశాధిపతి గురుడే అయ్యి, లగ్నాత్తు దశమకేంద్రములో ఉండడం, అదే విధంగా శని ఉచ్చస్థానస్థితి, శని ఉన్న నవాంశాధిపతి శుక్రుడు,

రాహు	రాశి		గురు
			కేతు
రవి	చంద్ర కుజ బుధ	ల శని శుక్ర	

బుధ రాహు	రవి	శని	
శుక్ర	అంశ		
			చంద్ర
ల గురు		కుజ	కేతు

జననకాల శని మహాదశా శేషం.సం. 17-10-27 రోజులు.

శుక్రుడు లగ్నకేంద్రమునందు శనితోనే కలవడం జరిగింది. ఈ రెండు చోట్ల గురు,శనుల వల్ల మృదంగయోగము ఏర్పడింది. ఈ జాతకులు యూరప్‌లోని బ్రహ్మాండమైన రాజ్యానికి అధినేతలు.

47. పారిజాత యోగము

నిర్వచనం- లగ్నాధిపతి ఉన్న రాశ్యాధిపతి,ఆ రాశ్యాధిపతి ఉన్న రాశ్యాధిపతి లేదా లగ్నాధిపతి ఉన్న రాశ్యాధిపతి, ఆ రాశ్యాధిపతి ఉన్న నవాంశాధిపతి ఉచ్చ లేదా కేంద్ర,కోణములందున్న అది పారిజాతయోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు మధ్యవయస్సు నుండి సంతోషకరమైన,ఉన్నతమైన జీవితము అనుభవించేవారు, ప్రభువులు లేదా చక్రవర్తులచే గౌరవింపబడేవారు,యుద్ధప్రియులు, గజశ్వాది వాహనములు కలవారు, సాంప్రదాయము, ఆచారములు పాటించేవారు, కీర్తి, మంచితనము కలిగి ఉందురు.

వివరణ-పారిజాతయోగము విపరీత రాజయోగముతో సమానమని చెప్ప వచ్చును. ఈయోగము పరివ్రాజయోగముతో కలసినను, లేదా పారిజాతయోగము తో కలసి ఏర్పడినను జాతకులు ఆధ్యాత్మిక గురువులుగా ప్రభువులచే గౌరవింప బడడం మరియు లక్షలాది ప్రజలకు ఆధ్యాత్మికంగా మార్గదర్శకులగుదురు.

జాతకము 34. పుట్టినతేది 11-03-1858 రాత్రి గం. 9. 0. (ఎల్.ఎమ్.టి) 13^0ఉ0, 77^0తూ35'.

పైజాతకము(34)లో విశేషమైన విద్యావంతులు, తెలివైనవారు యోగములో

రవి శుక్ర	గురు		
బుధ రాహు	రాశి		శని
చంద్ర			కేతు
	కుజ	ల	

బుధ	గురు	చంద్ర	రాహు
	అంశ		రవి శుక్ర శని
ల			
కేతు			కుజ

జననకాల చంద్ర మహాదశా శేషం.సం. 7-2-8 రోజులు.

ఉన్నతస్థానమునకు చేరినవారిది. లగ్నాధిపతి శుక్రుడు. లగ్నాధిపతి ఉన్న రాశ్యాధి పతి గురుడు మేషరాశియందు ఉండడం, దీని అధిపతి కుజుడు స్వక్షేత్రమునందు ఉండడం పారిజాతయోగమునకు కారణమైనట్లు చెప్ప వచ్చును. ఈ జాతకలు వారి కాలములో విశేష ప్రజ్ఞావంతులుగా యోగీశ్వరు లుగా పేరుగాంచారు. వీరు కోట్లాది హిందువుల ఆరాధనీయుడుగా, మహా రాజుల చక్రవర్తులచే పాదాభివందనాదులు అందుకున్నవారు.

48. గజ యోగము

నిర్వచనం-లాభాధిపతి ఉన్న రాశినుండి నవమాధిపతి చంద్రునితో కూడి లాభమందుండి, లాభాధిపతిచే చూడబడిన అది గజయోగము అవుతుంది.

ఫలితములు-విశేషమైన పశుసంపద,గజతురగాది వాహనములు కలిగి ఉండడం,జీవితమంతా సుఖసంతోషములు కలిగి ఉంటారు.

వివరణ-ఈ యోగములో పుట్టినవారు 20నుండి 29 సంవత్సరముల మధ్య కాలంలో ఈ యోగ ఫలితాలను అనుభవిస్తారని చెప్పబడింది. ఏది ఏమైనా ఈయోగము పట్టిన జాతకులు ఆ జన్మాంతము సుఖములు అనుభవి స్తారు. లాభస్థానమునుండి భాగ్యస్థానము అనగా సప్తమం అవుతుంది. అంటే సప్తమాధిపతి లాభస్థానమందు చంద్రునితో కలిసి ఉండి లాభాధి పతితో కలసి ఉండవలసి ఉంటుంది. ఈ యోగఫలితముగా ఆజన్మాంతము సుఖములు అనుభవిస్తారని చెప్పబడినను అది ఆయా గ్రహముల దశాంతర్దశలలో వారివారి బలాబలములను అనుసరించి ఉంటుంది. గజ యోగము బలము కలిగి ఉన్నపుడు, జాతకులు ఇతరుల సంబంధముల వలన లాభములు పొందుతారని చెప్పబడింది.

జాతకము 35.పుట్టినతేది 06-09-1943 రాత్రి గం.3.15. (ఎల్.ఎమ్.టి) 18^0ఉ58, 72^0తూ49'.

		కుజ	శని
	రాశి		గురు రాహు
ల కేతు			రవి శుక్ర
	చంద్ర $6^0 20'$		బుధ

		కుజ బుధ	
	అంశ		కేతు
ల గురు రాహు			
		రవి శుక్ర శని	చంద్ర

జననకాల శని మహాదశా శేషం.సం. 12-9-18 రోజులు.

సంపూర్ణ గజయోగము ఏర్పడిన జాతకము అరుదైనదని చెప్పవచ్చును. ఈ జాతకము (35) సప్తమాధిపతి (లాభాధిపతి నుండి భాగ్యాధిపతి) చంద్రుడు. 11 నందుండి లాభాధిపతి కుజునిచే చూడబడడంచే గజయోగము ఏర్పడింది. ఇక్కడ సప్తమాధిపతి చంద్రుడే అవ్వడంతో చంద్రునితో కలవడం అనేది సంభవించలేదు.

49. కళానిధి యోగము

నిర్వచనం-గురుడు ద్వితీయము లేదా పంచమమందుండి బుధ,శుక్రు లతో కలసినను లేదా చూడబడినను, లేదా గురుడు ద్వితీయ లేదా పంచమములందుండగా ఆ స్థానము బుధ లేదా శుక్ర క్షేత్రములైనను అది కళానిధియోగము అవుతుంది.

ఫలితములు- ఉన్నతమైన భావావేశం, మంచి మనస్సు, ప్రభువులచే గౌరవము, వివిధ రకములైన వాహనసుఖములు, దర్పమును, రోగభయము లేనివారగుదురు.

వివరణ-కళానిధియోగము, నా పరిశీలనలో బుధ,గురు,శుక్రులు ఒకే రాశిలో కలవడం అది ద్వితీయ పంచమస్థానములు అవ్వడం అరుదుగానే కనిపిస్తోంది. ఆయా గ్రహ దశలలో ఫలితాలు మిశ్రమంగా ఉంటున్నట్లు తెలుస్తోంది. కళానిధి యోగము నిజముగా బలమైన రాజయోగమైనా దీనిపై ప్రాచీనాచార్యులు ఎటువంటి అభిప్రాయమును లేకపోయినా నా అనుభ వంలో ఇవేఫలితాలు కలుగుతున్నట్లు తెలుస్తోంది. అయితే మూడు శుభగ్రహ ముల కలయిక నిజంగా అదృష్టయోగమని చెప్పవచ్చును. అదీకాక గురుడు

బుధుడు లేదా శుక్రునితో లేదా బుధశుక్రులతో కలసి ద్వితీయ పంచమములందే కాకుండా అదృష్టస్థానమని చెప్పబడే భాగ్య స్థానమందు ఇవే ఫలితాలు ఏర్పడుతున్నట్లు నా అనుభవంలో పరిశీలించాను. ఈ దిగువ కళానిధియోగము ఏర్పడిన ఒక విలక్షణమైన జాతకమును పరిశీలించండి.

జాతకము 36. పుట్టినతేది 20/21-2-1879 ఉదయం గం. 4.50. (ఎల్.ఎమ్.టి) 10^0ఉ43, 76^0తూ48 '.

శని			
రవి బుధ శుక్రగురు చంద్ర	రాశి		కేతు
ల రాహు			
కుజ			

	రాహు		ల శుక్ర
	అంశ		
రవి			
చంద్ర		కుజ బుధ గురు శని కేతు	

జననకాల రాహు మహాదశా శేషం.సం. 14-6-29 రోజులు.

ఈజాతకము(36) గొప్ప కార్యనిర్వాహణాధికారిగా,తెలివైన న్యాయ వాదిగా మరియు రాజకీయనాయకునిగా పేరుగాంచిన వారిది. లగ్నము మకరము ద్వితీయంలో గురు, బుధ, శుక్రులు (వీరితోపాటు రవి, చంద్రులు కలవడం గమనించవచ్చును.) ఈ గ్రహముల కలయికచే బలమైన కళానిధి యోగము ఏర్పడింది. ఈ జాతకులు ప్రముఖ రాష్ట్రము నకు దీవానుగా, వైస్రాయి ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబర్లుగా, ప్రముఖ రాజకీయ నాయకు లుగా, రాజ్యాంగ నిపుణునిగా పేరుగాంచారు. వీరు వివిధ ప్రభువులచే గౌరవింపబడినారు. వీరు స్వతంత్రులుగా మరియు నిరంకుశునిగా పేరుగాం చారు. ఈజాతకములో కళానిధియోగము సంపూర్ణముగా పట్టడం గమనించ వచ్చును.

50. అంశావతార యోగము

నిర్వచనం-లగ్నము చరరాశియై, శుక్ర,గురులు కేంద్రములందు,శని ఉచ్చ యందుండగా అది కేంద్రమైన అది అంశావతారయోగము అవుతుంది.

ఫలితములు-ఏ మాత్రము కళంకము లేని కీర్తి, జ్ఞానము,శారీరక సుఖాసక్తి, అదుపులో కోరికలు,వేదాంతములో నిపుణత్వము, ప్రభువులు లేదా ప్రభుసమానులు అవుతారు.

వివరణ-ఏ మాత్రము కళంకము లేని కీర్తి, ఎవ్వరిని నొప్పించని నైజము ఉంటాయని చెప్పవచ్చును. అయితే జాతకములోని మిగిలిన గ్రహముల స్థితి, ఇతర యోగములు దీనిపై ప్రభావము కలిగించడం లేదా ఏ యోగ ప్రభావము ఉంటే దాని ఫలితములు ఎక్కువుగా ఉంటాయి.

జాతకము 37. పుట్టినతేది 14-12-1895 ఉదయం గం. 03.05. (ఎల్.ఎమ్.టి) 51^0ఉ31', 0^0ప 6 '.

రాహు	రాశి		గురు
			కేతు
రవి	చంద్ర కుజ బుధ	ల శుక్ర శని	

బుధ రాహు	రవి	శని	
శుక్ర	అంశ		
			చంద్ర
ల గురు		కుజ	కేతు

జననకాల శని మహాదశా శేషం.సం. 17-10-27 రోజులు.

ఈ జాతకములో(37) గురు,శుక్రులు కేంద్రములందు, శని ఉచ్చయందు లగ్నకేంద్రములో ఉండడంతో సంపూర్ణముగా అంశావతార యోగము ఏర్పడింది. వీరు యూరప్‌లో మహాసామ్రాజ్యమునకు అధినేతలు.

51. హరిహరబ్రహ్మ యోగము

నిర్వచనం-ద్వితీయాధిపతినుండి 8,12లలో శుభగ్రహములున్నను, లేదా సప్తమాధిపతినుండి 4,9,8 స్థానములందు గురు, చంద్ర, బుధులున్నను, లేదా లగ్నాధిపతినుండి 4,10,11లలో రవి,శుక్ర,కుజులున్నను అది హరిహరబ్రహ్మ యోగము అవుతుంది.

ఫలితములు-ఈయోగమునందు జన్మించినవారు వేదవేదాంగాలలో నిపు ణులు, నిజాయితి కలవారు, అనేక సుఖములు అనుభవించువారు, సొంపుగా మాట్లాడే నేర్పుకలవారు, శత్రువులపై జయము కలవారు, ఇతరులకు సహాయం చేయువారు, ధార్మికకార్యములు చేయువారగుదురు.

వివరణ-ఈ యోగము కొంత క్లిష్టమైనదని చెప్పవచ్చును. ఈ యోగమును వివరంగాపరిశీలిస్తే (అ)ద్వితీయాధిపతి నుండి 8,12స్థానములలో శుభగ్రహ ములు, (ఆ) సప్తమాధిపతినుండి 4,9,8 స్థానములందు గురు,చంద్ర,బుధులు (ఇ) లగ్నాధిపతినుండి 4,10,11స్థానములందు రవి,శుక్ర,కుజులు ఉండాలి. పైమూడు ఏర్పడిన అది హరిహరబ్రహ్మయోగము అవుతుంది. దీనిని బట్టి

లగ్న,ద్వితీయ, సప్తమ స్థానముల ప్రాధాన్యత తెలుస్తోంది.దీనిని మరొక విధంగా పరిశీలిస్తే లగ్నము అనగా జన్మించడం లేదా సృష్టి, ద్వితీయం సంపద అనగా రక్షణ లేదా స్థితి,సప్తమం మారకము లేదా లయం, ఈమూడు స్థితులుఅంటే సృష్టి, స్థితి, లయములకు కారకులుగా భారతీయ సమాజములో బ్రహ్మ,విష్ణు, మహేశ్వరును పేర్కోవడం జరుగుతుంది. ఈకారణములచే ఈయోగము హరి హర బ్రహ్మయోగమని చెప్పడంలో ఔచిత్యముందనే చెప్పవచ్చును.

52. కుసుమ యోగము

నిర్వచనం–లగ్నమందు గురుడు, సప్తమమందు చంద్రుడు, చంద్రుని నుండి అష్టమమందు రవి ఉన్న అది కుసుమయోగము అవుతుంది.

ఫలితములు–ఈయోగమునందు జన్మించినవారు ప్రభు, బంధు రక్షకులు, గ్రామపురాదులను నిర్మించివాడు నిష్కలంకమైన కీర్తి కలవారగుదురు.

గమనిక–గురుడు లగ్నమునందుండడం శుభయోగమైతే, లగ్నాత్తు సప్తమంలో చంద్రస్థితివల్ల గజకేసరియోగము ఏర్పడుతుంది. చంద్రాత్తు అష్టమంలో రవి అంటే ద్వితీయంలో రవిఉండడం తద్వారా శుభవాశి యోగము ఏర్పడడం జరుగుతుంది. వీటినన్నిటిని క్రోడికరిస్తే కుసుమయోగముతోపాటు గజకేసరియోగము, వాసియోగములు ఏర్పడడం జరుగుతుంది. ఈ విధంగా రెండు మూడు యోగాల కలయికతో ఏర్పడే కుసుమయోగము బలమైన రాజయోగముగా పరిగణించవచ్చును. ఈయోగము బలము కలిగి ఉన్న మెజిస్ట్రేటులు,మున్సిఫ్‌లు,గ్రామాధికారులు,మేయర్లు, మునిసిపల్ కమీషనర్లు వంటి అధికారము కలిగి ఉంటారు.

జాతకము 38. పుట్టినతేది 15-12-1899 ఉదయం గం.05-42. (ఎల్.ఎమ్.టి) 10^0ఉ45', 19^0తూ 4 '.

		చంద్ర కేతు	
	రాశి		
రవి శని కుజ శుక్ర	ల బుధ గురు రాహు		

చంద్ర రాహు	రవి	శని	కుజ
ల	అంశ		
	బుధ శుక్ర		గురు కేతు

జననకాల రవి మహాదశా శేషం.సం.1-2-12 రోజులు.

ఈ జాతకము(38)కుసుమయోగమునకు సంబంధించి విలక్షణమైనది. గురుడు లగ్నమందు,చంద్రుడు సప్తమమందు, రవి ద్వితీయస్థితి కుసుమ యోగం ఏర్పడడానికి కారణమైనట్లు చెప్పుకున్నా వీరితో చేరివున్న పాపగ్రహములు అంటే చంద్రునితో కేతువు, గురునితో రాహువు, రవితో మిగిలిన పాపగ్రహములు కలవడం జరిగింది. విలక్షణంగా పాపగ్రహముల కలయికతో ఏర్పడిన ఈ కుసుమయోగ ప్రభావముచే కేవలము 20 లేదా 25% ఫలితాలను మాత్రమే కలిగించింది.

ప్రొ.రావుగారు తమ శతయోగమంజరిలో కుసుమయోగమునకు సంబంధించి మరికొన్ని వివరములను పేర్కొనడం జరిగింది. స్థిరరాశులు కేంద్రములై అందు శుక్రుడు,బలహీనమైన చంద్రుడు కోణములలోను, రవి దశమస్థానమునందున్నను అది కుసుమయోగమని తెలియచేసారు. ఇందు శుక్రుడు దశమకేంద్రము కాక మరే కేంద్రమునందు ఉండే అవకాశము లేదు. రవికి శుక్రునికి మధ్య అంతరము 47^0 మించి ఉండదు. ఈ కారణములచే ఈ యోగమును ఇలా నిర్వచించవలసి వస్తుంది. రవి,శుక్రులు దశమమందు, బలహీనమైన చంద్రుడు కోణములందున్న కుసుమయోగమని చెప్పవలసి వస్తుంది. ఉన్నత రేఖాంశలలో ఒకే రాశిలో రెండు భావములు ఉండే అవకాశము ఏర్పడుతుంది. ఇటువంటి సమయంలో రవి 10లో ఉంటే శుక్రుడు లగ్నము లేదా సప్తమములో ఉండే అవకాశము ఏర్పడుతుంది. అయితే ప్రధానయోగములన్ని రాశులను ఆధారంగా చెప్పబడేవే కాని భావముల కాధరంగా నిర్ణయించేవికావు. కాబట్టి ఏ జాతకానికి ఆ జాతకమును ప్రత్యేకంగా పరిశీలించి నిర్ణయించవలసి ఉంటుంది. ఉదాహరణకు కుసుమయోగాన్నే తీసుకుంటే రవి 10లో ఉన్నపుడు రవి దృష్టి 270^0 పై ఉండడం, భావకుండలిని ఆధారంగా పరిశీలిస్తే దీనిలో కొంత మార్పులు ఉండేఅవకాశములు కనిపిస్తున్నాయి. తద్వార దృష్టి పరిధిలో మార్పులువచ్చే అవకాశములు ఉన్నాయి. ఈ కారణముచే యోగముల విషయములో ఎటువంటి సందేహము లేకుండా రాశిదృష్టులనే పరిగణించవలసి ఉంటుంది.

53. మత్స్య యోగము

నిర్వచనం–లగ్న భాగ్యస్థానములందు పాపగ్రహములు, పంచమమందు శుభాశుభగ్రహములుండగా చతుర్థ, అష్టమస్థానములు పాపగ్రహములతో కూడిన అది మత్స్యయోగము అనబడును.

ఫలితములు–ఈ యోగమునందు పుట్టినవారు విశేషమైన ప్రేమకలిగిన వారు, మంచిమనస్సు, దృఢమైన వ్యక్తిత్వము, కీర్తి, దైవభక్తి మరియు జ్ఞానము కలిగి ఉందురు.

వివరణ–ఇది లగ్న భాగ్యరాశులకు సంబంధించి విలక్షణమైన గ్రహ యోగమని చెప్పవచ్చును. లగ్న భాగ్యములలో పాపగ్రహముల స్థితి, పంచమ స్థానములో శుభపాపగ్రహముల స్థితి,చతుర్ధ అష్టమస్థానములలో పాపగ్రహములస్థితి, ఇటువంటి స్థితిఏర్పడడం అసాధ్యమనే చెప్పవచ్చును, దీనికి కారణం పరిశీలిస్తే బుధ,చంద్రులు శుభగ్రహములతో కలసినపుడు, శుక్లపక్షములోను శుభగ్రహములుగా పరిగణిస్తే, మూడుగ్రహములు మాత్రమే పాపగ్రహములు(రాహుకేతువులు కాకుండా) అవుతాయి.రాహు కేతువులను కలుపుకుంటే వీరందరితో 1,4,8,9 లలో పాపగ్రహములు ఉండడం అసాధ్యం. రాహు కేతువులు ఒకరికొకరు 180^{0} అంతరం లో ఉంటారు. మత్స్యయోగము ఏర్పడడానికి 1,4,8,9లలో కనీసం 1,9లలో పాపగ్రహములు 5లో మిశ్రమ గ్రహస్థితిత ఉండవలసి ఉంటుంది. సంస్కృతంలో మత్స్యము అంటే చేప. ఈ యోగము శుభయోగమని చెప్పబడడం, అరుదుగానైనా ఈయోగము ఏర్పడేఅవకాశము ఉండడంతో ఇది రాజయోగ ముగా చెప్పబడింది. ఆయా స్థానములలో గ్రహముల స్థితే కాకుండా దృష్టి ఏర్పడినను యోగప్రభావము ఏర్పడుననుకుంటే అనేక జాతకములలో మత్స్య యోగము ఏర్పడే అవకాశముంది.

54. కూర్మ యోగము

నిర్వచనం–శుభగ్రహములు 5,6,7 స్థానములందుండగా అవి ఉచ్ఛ,స్వ,మిత్ర క్షేత్రములు మరియి నవాంశములైనపుడు,లేదా శుభగ్రహ ములు 1,311 స్థానములందుండగా అవి ఉచ్ఛ,స్వ,మిత్ర క్షేత్రములైన అది కూర్మయోగమనబడును.

ఫలితములు–విశ్వ విఖ్యాతి, రాజసుఖములు,ధైర్యము,న్యాయబుద్ధి, సంతోషము, పరోపకారము, జననాయత్వము, మృదుస్వభావము కలిగి ఉందురు.

వివరణ–'**మిత్రాంశకరసియతే**' అనే విషయంలో భిన్న అభిప్రాయ ములు కనిపిస్తున్నాయి. అనగా మిత్రరాశి లేదా మిత్రనవాంశ అనే అర్థం చెప్పుకోవచ్చును. కూర్మయోగానికి సంబంధించి ప్రామాణిక శ్లోకమందలి

రెండవ పాదవిషయమై కొందరాచార్యుల ఉద్దేశంలో '**మిత్రోచ్ఛాంశస్థ**' మిత్రరాశులు అనేఅర్థంగా తీసుకోవడం జరిగింది. కొన్ని ప్రత్యేక రాశులం దుండగా మిత్ర నవాంశలందు ఉండడం అరుదనే చెప్పవచ్చును. ఇక్కడ కూర్మయోగము రెండు రకములుగా చెప్పబడింది. ప్రొ.రావుగారి ఉద్దేశాలను నేనుగ్రహిస్తూ ఆ యోగములోని మొదటి భాగము నవాంశలకు సంబం ధించి, రెండవభాగము రాశులకు సంబంధించినదిగా తీసుకోవలసి ఉం టుంది. మరోవిధంగా చెప్పాలంటే కూర్మయోగము ఏర్పడే విధానము(అ) శుభులు 5,6,7 స్థానములలో స్వ,ఉచ్ఛ,మిత్ర నవాంశములందు(ఆ) శుభులు 1,3,11లందుండగా అవి స్వ,ఉచ్ఛ.మిత్ర స్థానములందు ఉండ వలసి ఉంటుంది. ఏది ఏమైనా ఈ యోగమునందు జన్మించిన కీర్తి, పలుకుబడి ఉండినట్లు సంపదలు ఉండవని చెప్పవచ్చును.

జాతకము 39.పుట్టినతేది 01-9-1897 రాత్రి గం.8-35. (ఎల్.ఎమ్.టి) 10^{0}ఉ58', 79^{0}తూ 29 '.

	ల		
	రాశి		శుక్ర కేతు
రాహు			రవి గురు
	శని	చంద్ర	బుధ కుజ

చంద్ర	ల రాహు	బుధ	
	అంశ		కుజ
			శని
గురు		కేతు	రవి శుక్ర

జననకాల రాహు మహాదశా శేషం.సం. 3-8-8 రోజులు.

ఈ జాతకము(39)లో 5,6,7 స్థానములందు గురు,బుధ,చంద్రుల స్థితి ఏర్పడగా అంశయందు గురుడు స్వనాంశస్థితి, చంద్ర,బుధులు మిత్ర నవాంశ స్థితి ఏర్పడడంతో కూర్మయోగము ఏర్పడింది. ఇదే సమయములో వీరితో 5,6 స్థానములలో క్రూర గ్రహముల స్థితి ఏర్పడడంతో సాధరణ స్థితి నుండి ఉన్నత స్థితికి చేరుకున్నా అది ఇతరులను ఇబ్బందులకు గురిచేసి పైకి రావడం జరిగింది.

55. దేవేంద్ర యోగము

నిర్వచనం–స్థిర రాశి లగ్నమై, లగ్న లాభాధిపతులు పరివర్తనయందు, ద్వితీయ దశమాధిపతులు పరివర్తనయందు ఉండగా ఏర్పడేది దేవేంద్ర యోగము అవుతుంది.

ఫలితములు–అకర్షణీయమైన రూపము, మచ్చలేని కీర్తి, రక్షణ నిర్మాణాలు చేయడం, సైనికాధికారులుగా, శృంగారపురుషులుగా, దీర్ఘా యుర్దాయము కలిగి ఉందురు.

వివరణ–దేవేంద్రుడు అనగా దేవతలకు రాజు,ఈ కారణంచే ఈ యోగము నందు జన్మించిన ప్రపంచఖ్యాతి కలిగిఉంటారని, మచ్చలేని వ్యక్తిత్వము, వీరుడైన సైనికాధికారిగా ఖ్యాతి కలిగి ఉంటారని చెప్పవచ్చును. అయితే వాస్తవంలో ఈ యోగములన్ని ప్రత్యక్షంగా కనబడక పోయినా కొన్నిగుణాలు కనిపిస్తాయని చెప్పవచ్చును. ఈ యోగములో ప్రధానముగా గ్రహించవలసింది. స్థిరరాశి లగ్నము అవ్వడం, లగ్న లాభాధిపతుల పరివర్తన, అదేవిధంగా ద్వితీయ,దశమాధిపతుల పరివర్తనలు ఏర్పడాలి. కేవలము ఈరెండు పరివర్తనలతో ఈ యోగ ఫలితము సంపూర్ణముగా ఏర్పడదు. వాటిఅధిపతులు బలయుతులై ఉండవలసి ఉంటుంది.

56 .మకుట యోగము

నిర్వచనం–భాగ్యాధిపతి నుండి భాగ్యస్థానమునందు గురుడు, గురుని నుండి భాగ్యస్థానమునందొక శుభుడు, శని దశమమందున్నపుడు అది మకుటయోగము అవుతుంది.

ఫలితములు–అటవిక జాతులకు లేదా వేటగాళ్ళకు అధిపతులు లేదా ప్రభువులు, బలయుతులు,కుత్సిత బుద్ధి కలిగిన వారు లేదా విజయములు సాధించ గలిగిన క్రీడాకారులు అగుదురు.

వివరణ–నా పరిశోధనా విభాగములో, కొన్ని వేల జాతకములను గణాంకము లాధారంగా విచారణచేయగా, మకుట యోగము ఏర్పడిన ప్రతి పది జాతకములలోను 6గురు 7గురికి అటవి శాఖాధికారులుగాను, అటవిక జాతులకు, తదితర గుంపులకు నాయకులుగా ఉంటున్నట్లు తెలుస్తోంది. ఇటువంటి గుంపులను అదుపులో ఉంచడంలో కఠినంగా క్రూరబుద్ధి కలిగిఉండడం, ఇటువంటి కార్యములకు దశమంలోని శని కారకుడు అవుచున్నట్లు గ్రహించ వచ్చును.

57. ఛండికా యోగము

నిర్వచనం–షష్ఠాధిపతి ఉన్న నవాంశాధిపతి మరియు నవమాధిపతి ఉన్న నవాంశాధిపతి రవితో కలసివుండగా లగ్నము స్థిరరాశియై షష్ఠాధిపతిచే చూడబడిన అది ఛండికా యోగము అవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించిన ముందుకు చొచ్చుకు పోయే నైజం, ధైర్యము, ధార్మికకార్యాసక్తి, మంత్రులు లేదా తత్సమానమైన పదవి, దీర్ఘాయుర్దాయం మరియు సంతోషకరమైన జీవితము ఉంటాయి.

వివరణ–ఈ యోగము కొంచెం క్లిష్టమైనదనే చెప్పవచ్చును. షష్ఠ, భాగ్యాధిపతులు ఉన్న నవాంశాధిపతులు ఇద్దరు కలసి రవితో కూడి ఉండగా, లగ్నము స్థిరరాశియై షష్ఠాధిపతిచే చూడబడాలి. ఇక్కడ శుభాశుభగ్రహముల శక్తి కలపోతచే ఒకరాజయోగము ఏర్పడడం గమనించదగిన విషయము. షష్ఠస్థానాధిపతి ఉన్న నవాంశాధిపతివల్ల పాపత్వము తగ్గడం జరుగుతోందని చెప్పవచ్చును. ఈయోగములోని షష్ఠాధిపతివల్ల విశేషమైన ధైర్య సాహస ములు ఏర్పడతాయి. ఛండికా యోగము కేవలము 4 స్థిరరాశుల వారైన వృషభ, సింహ, వృశ్చిక, కుంభ లగ్నముల వారికి మాత్రమే ఏర్పడుతుంది. చర,ద్విస్వభావరాశులవారికి ఈ యోగము వర్తించదనే చెప్పవచ్చును. ఈ యోగమువల్ల రాజకీయాధికారము ఏర్పడేఅవకాశములు ఎక్కువుగా ఉన్నాయి.

58. జయ యోగము

నిర్వచనం–షష్ఠాధిపతి నీచలోను, దశమాధిపతి పరమోచ్ఛస్థితిలోను ఉండగా ఏర్పడే యోగమును జయయోగము అనబడుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించిన జాతకులు సంతోషము, శత్రువులపై జయము, అన్ని కార్యములందు విజయులై దీర్ఘాయువు కలిగి ఉందురు.

వివరణ–ఈయోగము పేరే జయయోగము అవ్వడము కారణంగా అన్నిటా జయము కలిగి ఉంటారని చెప్పవచ్చును. ఈయోగబలముచే అప జయము అనేది లేనివారై ఉంటారు. దీనికి కారణము విచారిస్తే షష్ఠస్థానము శత్రు, రోగ,ఋణములను సూచించే స్థానము అవ్వడం, దీని అధిపతి నీచలో ఉండుటచేత షష్ఠ భావకారకత్వములు అన్ని బలహీన పడడంతో ఎటువంటి ఆటంకములులేని స్థితి ఏర్పడుతుంది. ఇక దశమస్థానము

కీర్తి,వృత్తిని సూచించే స్థానమై తదధిపతి పరమోచ్ఛ స్థానములో ఉండడంచే ఈ కారకత్వములు వృద్ధి చెంది జాతకులకు అన్నిటా అభివృద్ధిని సూచిస్తాయి. ఇక్కడ దశమాధిపతి పరమోచ్ఛస్థితిలో ఉన్నపుడే పూర్తి ఫలితములు ఏర్పడతాయని చెప్పవచ్చును.

జాతకము 40. పుట్టినతేది 21-4-1867 రాత్రి గం.9-30. (ఎల్.ఎమ్.టి) 13^0ఉ0 ', 77^0తూ 34 '.

ఈ జాతకము(40)లో షష్ఠాధిపతి కుజుడు నీచలోఉండగా, రవి పరమోచ్ఛస్థితిలో ఉండడం జరిగింది. అయితే రవిషష్ఠస్థానంలో ఉచ్ఛస్థితిలో ఉండడం, లగ్న, చంద్రులు శనితో కలసి ఉండడం జరిగింది. షష్ఠాధిపతి నీచలో ఉన్నప్పటికి, లగ్నాధిపతి కూడా అవ్వడంతో ఈ యోగము పూర్తిగా ఫలితములను కలిగించలేదనే చెప్పవచ్చును.

బుధ శుక్ర కేతు	రవి		
గురు	**రాశి**		కుజ
	ల చంద్ర శని		రాహు

ల	**అంశ**		రవి శుక్ర శని కేతు
గురు రాహు			
	బుధ	చంద్ర	కుజ

జననకాల శని మహాదశా శేషం.సం.4-7-17 రోజులు.

జాతకము 41. పుట్టినతేది 25-2-1894 ఉదయం గం.8-55. (ఎల్.ఎమ్.టి) 18^0ఉ32 ', 73^0తూ 53 '.

బుధ రాహు	ల	గురు	
రవి శుక్ర	**రాశి**		
కుజ		చంద్ర శని	కేతు

చంద్ర	ల		
రవి	**అంశ**		కేతు
గురు రాహు			బుధ
	శని	శుక్ర	కుజ

జననకాల రాహు మహాదశా శేషం.సం.1-1-15 రోజులు.

ఈ జాతకము(41)లో షష్ఠాధిపతి బుధుడు నీచలో ఉండగా దశమాధిపతి శని పరమోచ్ఛ స్థితిలో ఉండడంచే జయయోగము ఏర్పడింది. వీరు తమ అమోఘమైన ప్రతిభతో తమదైన ముద్ర వేసుకున్న ఆధ్యాత్మిక గురువులు మరియు సన్యాసులది. అశేషమైన ప్రతిభతో ప్రపంచ ఆధ్యాత్మిక లోకంలోనే ఉన్నతమైనవారిగా పేరుగాంచారు. వీరు తమ వాదనాబలంతో కరడు కట్టిన, మూర్ఖత్వం నిండిన శక్తులతో అవిశ్రాంతంగా పోరాడడానికి కారణమైన ఈ జయయోగ లక్షణములు ప్రజాసహకారాన్ని పొందడంతో పాటు లక్షలాది ప్రజల మన్నన పొందడానికి కారణ మైది. దీనితో వీరి జాతకములో ఏర్పడిన ఇతర రాజయోగములు దీనికి సహకరించినవి.

59. విద్యుత్ యోగము

నిర్వచనం-లాభాధిపతి తన పరమోచ్ఛస్థానమునందు శుక్రునితో కలసి ఉండగా అది లగ్నాధిపతినుండి కేంద్రస్థానమైన విద్యుత్‌యోగము అవుతుంది.

ఫలితములు- దానగుణము, సుఖలాలసత కలిగినవారు విశేష సంపదలకు రక్షకులు, కోశాధికారులు లేదా ఇదే స్థాయిని పొందేవారగుదురు.

వివరణ-ఈ యోగమునకు కారకులైన గ్రహబలముచేత జాతకులు ప్రభువులు లేదా ప్రభుసమాన పదవిని పొందుతారు. ఇక శుక్రుడు లాభాధిపతి లగ్నాధిపతుల స్థితి ప్రత్యేకమైనది. సుఖసౌఖ్యములను సూచించే గ్రహముగా శుక్రుడు, లాభములను సూచించే లాభాధిపతుల కలయిక విశేషమైనది. లగ్నము బలము కలిగి ఉన్నపుడు లాభములు సుఖములు సూచించే గ్రహములు బలము కలిగి ఉండడంతో జీవితం చక్కగా సాగిపోతుంది.

60. గంధర్వ యోగము

నిర్వచనం-దశమాధిపతి కామత్రికోణమునందు, లగ్నాధిపతి గురునితో కలసి ఉండగా, రవి బలము కలిగి ఉచ్చయందు, చంద్రుడు భాగ్యమునందున్నపుడు గంధర్వ యోగము ఏర్పడుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు గాంధర్వ విద్యలందు నేర్పు, దృఢమైన శరీరము, సుఖాలపై ఆసక్తి, మంచి వేషము, కీర్తి కలిగి 68 సం. ఆయుర్దాయము కలిగి ఉంటారు.

వివరణ-గంధర్వ యోగము అనే పేరులోనే రసజ్ఞత, సంగీత,నృత్య, నాటకాది కళలలో ప్రవేశమును సూచిస్తున్నాయి. ఇక కామత్రికోణమంటే

సప్తమ స్థానము నుండి కోణస్థానములైన 7,11,3 స్థానములు. దశమాధిపతి ఈ స్థానములలో ఎందైనా ఉండడం, లగ్నాధిపతి గురులు కలవడం, రవి బలము కలిగి ఉచ్ఛలో ఉండడం, చంద్రుడు భాగ్యస్థానములో ఉండవలసి ఉంటుంది. ఇవన్ని కలసినపుడే ఈ యోగ ప్రభావము ఉంటుంది. దీనికి భిన్నంగా ఉంటే కళలలో ఆసక్తి మాత్రమే ఉండే అవకాశము ఉంటుంది.

61. శివ యోగము

నిర్వచనం–పంచమాధిపతి భాగ్యమందు,భాగ్యాధిపతి దశమమందు, దశమా ధిపతి పంచమమందున్న అది శివయోగము అవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందున్న జాతకులు వ్యాపారులు,చతురంగ బలమునకు అధినేతలు, యుద్ధమందు జయము కలవారు, జ్ఞానవంతులు, జితేంద్రియులగుదురు.

వివరణ–ఈ యోగము చూడడానికి సాధరణంగా కనిపించినా దీనికి విశేషమైన ప్రాముఖ్యత ఉంది. ఇందు 5,9 స్థానములు బలమైన త్రికోణము లైతే, 10వ స్థానము బలమైన కేంద్రము అవుతుంది. ఈ స్థానాధిపతులు స్థితి పైక్రమములో ఉన్నపుడు ఈ స్థానముల కారకత్వములైన జ్ఞానము, వ్యాపారము, అదృష్టము వంటివి కలిగిఉంటారు. బలమంతా 5,910 స్థానాధిపతులపై ఆధారపడి ఉంటుంది. అయితే మేషలగ్నము వారికి శివ యోగము ఏర్పడేవిధానమును పరిశీలిస్తే పంచమాధిపతి రవిభాగ్యము లోను, భాగ్యాధిపతి దశమంలో నీచలోను, దశమాధిపతి పంచమంలో ఉండడం జరుగుతుంది. ఇక్కడ రవి,శనులు ప్రబల శత్రువులు అవ్వడం, గురునికి నీచస్థానము అవ్వడం జరుగుతుంది. ఇక్కడ శుభప్రభావము కంటే పాపప్రభావము ఎక్కువుగా ఉండడం గమనించవచ్చును. ఈ రచయిత అభిప్రాయములో మేష లగ్నము వారికి శివయోగము అంతగా ప్రభావము చూపించదనే చెప్పవచ్చును.

62. విష్ణు యోగము

నిర్వచనం–భాగ్యాధిపతి యొక్క నవాంశాధిపతి,దశమాధిపతి,భాగ్యాధి పతి ధన స్థానమునందుండెనేని అది 'విష్ణుయోగము' అవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించినవారు భోగులు, అనేక దేశాలలోభాగ్యము కలవారు, లక్షలు సంపాదించేవారు, విద్యావాద పటు

త్వము కలవారు, విష్ణు భక్తులు, ప్రభువులచే కీర్తింపబడినవారు, వినోదము, రసికత్వము కలిగి నూరు సంవత్సరము ఆరోగ్యవంతులై జీవింతురు.

వివరణ–ఈ యోగమునకు చెప్పబడిన ఫలితాలన్ని కాకపోయినా కొన్ని అనుభవంలో వస్తున్నాయని చెప్పవచ్చును. భాగ్యాధిపతి ఉన్న నవాంశా ధిపతి ఈ యోగములో ముఖ్యపాత్ర వహిస్తాడు. ఈ గ్రహము షడ్బలయుక్తుడై ఉన్నప్పుడు మాత్రమే ఫలితాలు అనుభవంలోకి వస్తాయి. వచ్చిన ఫలితాలు కొన్ని దశలలోకాక జీవతమంతా చక్కని ఫలితాలను అనుభవిస్తారు.నాకు తెలుసున్న ఒకరు విష్ణుయోగ ఫలితములను సంపూర్ణంగా అనుభవించడం పరిశీలించాను. అయితే దురదృష్టవశాత్తు భాగ్యాధిపతి ఉన్న నవాంశాధిపతి శనియై షడ్బలరీత్యా సాధరణ బలమును పొందడంతో ఈ యోగము కొన్ని ప్రతిబంధకాలతో మాత్రమే యోగించింది.

ఇటువంటి యోగములను పరిశీలించేపుడు, జ్యోతిష్యులు తగు జాగ్రత్తతో గ్రహముల బలాబలవిచారణ చేసి ఫలితములను నిర్ణయించవలసి ఉంటుంది. భాగ్యరాజ్యాధిపతుల కలయిక రాజయోగముగా చెప్పబడడం, వీరికలయిక ధనస్థానములో అంశాధిపతితో జరగడం, ప్రబలమైన రాజ యోగానికి కారణమైనట్లు చెప్పవచ్చును. ధనస్థానములో మూడు రాజయోగ కారక గ్రహములు కలవడం కొంచెం అరుదైన విషయమని చెప్పవచ్చును.

జాతకము 42. పుట్టినతేది 01–10–1901 ఉదయం గం.6–48. (ఎల్. ఎమ్.టి) 13^0ఉ0 ', 77^0తూ 35 '.

	చంద్ర కేతు		
	రాశి		
గురు శని		శుక్ర కుజ బుధ రాహు	ల రవి

		రవి శుక్ర రాహు	కుజ
	అంశ		
			ల గురు
బుధ	చంద్ర కేతు		శని

జననకాల శుక్ర మహాదశా శేషం.సం. 1–7–6 రోజులు.

ఈ జాతకము(42)లో భాగ్యాధిపతి శుక్రుడు వృషభంలో స్వనవాంశ స్థితి. శుక్రుడు ద్వితీయంలో దశమాధిపతి బుధునితో కలసి ఉండడంతో విష్ణుయోగము ఏర్పడింది. అయితే ఇదే స్థానములో రాహుస్థితి కొంతమేర

ఫలితాలను నియంత్రించి నదనే చెప్పవచ్చును. ఈ జాతకులు ఉన్నతస్థాన ములో కీర్తిని పొందినారు.

జాతకము 43. పుట్టినతేది 21-02-1978 ఉదయం గం.4-58. (ఎల్. ఎమ్.టి) 13^0ఉ0 ', 77^0తూ 35 '.

శని			
రవి చంద్ర బుధ గురు శుక్ర	**రాశి**		కేతు
ల రాహు			
కుజ			

	రాహు		ల శుక్ర
	అంశ		
రవి			
చంద్ర		బుధ గురు కేతు	కుజ శని

జననకాల రాహు మహాదశా శేషం.సం. 15-10-19 రోజులు.

ఈ జాతకము(43)లో ఈజాతకములో విష్ణుయోగము చక్కగా ఏర్పడం గమనించవచ్చును. భాగ్యాధిపతి బుధుడున్న నవాంశాధిపతిగా, దశమాధిపతిగా శుక్రుడు, బుధునితోకలసి ద్వితీయంలో రాహురవులతో కలవడంతో వీరు విష్ణు యోగ ఫలితములను సంపూర్ణంగా అనుభవించడం జరిగింది. వీరు లక్షలలో ధన సంపాదన కలిగి ఉండడం, భారతీయ మరియు బ్రిటిష్ ప్రభువుల దృష్టిలో ఉన్నతమైన వారుగా, విద్యావంతులుగా, జాతీయనాయకులుగా, ప్రఖ్యాత న్యాయవాదులుగా విశేషమైన పేరు పొందారు.

63 . బ్రహ్మ యోగము

నిర్వచనం-భాగ్యాధిపతికి కేంద్రమందు గురుడు, లాభాధిపతికి కేంద్రమందు శుక్రుడు, లగ్న రాజ్యాధిపతులలో ఎవరికైనా కేంద్రములందు బుధుడున్నచో అది 'బ్రహ్మయోగము'లేదా'చతుర్ముఖయోగము' అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు పుట్టినవారు మృష్టాన భోజన ప్రియులు, వైదిక ధర్మ పరాయణులు, సత్కర్మలు ఆచరించువారు, అనేక శాస్త్రములు చదివిన వారు, వైదిక ధర్మ పరాయణులు, దీర్ఘాయుర్దాయము కలిగి ఉంటారు.

వివరణ-ఇతరులను సేవించడం ద్వారా చక్కని ఆరోగ్యము, సంపదలు, కీర్తివంటి శుభఫలితములు ఈ యోగ ప్రభావముచే ఏర్పడతాయని చెప్ప వచ్చును. ఈయోగము ఏర్పడడంలో నైసర్గికశుభగ్రహముల పాత్ర విశేషమైన

దని చెప్పవచ్చును. ఈ యోగము ఫలితములు ఏ మేర ఏర్పడతాయనేది మిగిలిన జాతకబలముపై ఏర్పడిన యోగములను అనుసరించి ఉంటాయని చెప్పవచ్చును. ఉదాహరణకు మేషలగ్నము వారికి ఈ యోగము సంపూర్ణంగా పట్టదనే చెప్పవచ్చును. ఈ లగ్నానికి భాగ్యాధిపతిగా గురుడు కేంద్రములందుండడం ఈ యోగానికి బలము కాకపోవడంతో యోగ ఫలితములు పూర్తిగా ఏర్పడవని చెప్పవచ్చును.

కర్కాటకలగ్నము వారికి బ్రహ్మయోగములో చెప్పబడిన రెండు కారణములు వర్తించక పోవడంతో, అంటే భాగ్య లాభాధిపతులుగా గురు,శుక్రులే అవ్వడంతో ఈయోగము పూర్తిగా పట్టదు. అదే విధంగా కన్యా, ధనుర్లగ్నం వారికి ఈ యోగం పూర్తిగా వర్తించదు.

జాతకము 44. పుట్టినతేది 7-05-1886 మధ్యాహ్నం గం.2-30. (ఎల్. ఎమ్.టి) 24^0ఉ0 ',3గం 41ని పశ్చిమ.

బుధ శుక్ర	రవి		చంద్ర శని
కేతు	**రాశి**		
			కుజ రాహు
			ల గురు

బుధ	కేతు		
ల చంద్ర గురు శని	**అంశ**		
	రవి	రాహు	కుజ శుక్ర

జననకాల రాహు మహాదశా శేషం.సం. 10-4-22 రోజులు.

పై జాతకము(44) గురుడు భాగ్యాధిపతి బుధుని నుండి కేంద్రమునందు, శుక్రుడు లాభాధిపతి చంద్రుని నుండి కేంద్రమందు ఉండడం జరిగింది. ఇక లగ్నము కన్యఅవ్వడంతో మూడవ కారణమైన లగ్న,రాజ్యాధిపతులలో ఎవరికైనా కేంద్రములందు బుధునిస్థితి, ఇక్కడ లగ్న,రాజ్యాధిపతిగా బుధుడే అవ్వడంతో కొంతమార్పుతో ఈయోగము ఏర్పడడం జరిగింది. ఈ జాతకులు భారతదేశములోని ఒక రాజ్యమునకు అధినేతగా అన్ని రకములైన సౌఖ్యములను అనుభవించడం జరిగింది. ఈబ్రహ్మయోగము అరుదైన గ్రహయోగముగా చెప్పబడి చాలాఅరుదుగా ఈయోగము ఏర్పడుతుంది.

64 . ఇంద్ర యోగము

నిర్వచనం-పంచమాధిపతి లాభస్థానమునందు, లాభాధిపతి పంచమమందుఉండగా, పంచమమందు చంద్రుడుఉండిన అదిఇంద్రయోగము అవుతుంది.

ఫలితములు– ఈ యోగమునందు జన్మించిన వారు ధైర్యసాహసములు, శాశ్వత కీర్తి, విశేష సుఖములు,36 సంవత్సరముల దాటిన తరువాత గొప్ప ప్రభుయోగములు కలిగిన వారగుదురు.

వివరణ–దీర్ఘాయుర్దాయ యోగములున్నపుడు ఇంద్రయోగము విశేష ప్రభావమును సూచించదనే చెప్పవచ్చును. ప్రొ.రావుగారు తమ శతయోగ మంజరి చక్కనివివరణ ఇవ్వడంజరిగింది. క్రీస్తు,ఆదిశంకరులు మరియు అల గ్జాండర్‌వంటివారు అల్పాయుష్కజాతకులైనను అఖండమైన కీర్తిని గడించడం జరిగింది. ప్రాచీనాచార్యులు ఈయోగము అత్యంత శుభయోగముగా చెప్పినను నాకు ఈయోగఫలితము కొంతసందేహాస్పదంగానే ఉందని తెలియచేస్తున్నాను.

65 . రవి యోగము

నిర్వచనం–లగ్నమునుండి దశమభావమునందు రవి, దశమాధిపతి తృతీయ మందు శనితో సంపూర్ణయుతి కలిగిన అది రవియోగము అవుతుది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించినవారు ప్రభువులచే గౌరవింప బడినవారు, వివిధ శాస్త్రములందు ప్రజ్ఞ కలిగిన వారు, 15వ సం.రం తరువాత కీర్తి ప్రఖ్యాతులు కలిగినవారు, స్త్రీ ప్రియులు, మితాహారులు, కమలముల వంటి నేత్రములు కలిగినవారు, విశాల వక్షస్థలము కలిగినవారగుదురు.

వివరణ–ప్రతి సూత్రమునకు కొన్ని పరిమితులు ఉంటాయి. ఏ జాతకము నందైనా ఏగ్రహమైన శనితో కలవడం యోగప్రదం కాదని చెప్పబడినా, ఈ రవియోగమందు దశమాధిపతి తృతీయంలో శనితో కలవడం యోగమని చెప్పబడింది. ఈ క్రమంలో శనిమహాదశలోను విశేషమైన శుభఫలితాలు ఏర్పడతాయని చెప్ప బడింది. రవియోగములో రవి,శని,దశమ,తృతీయస్థానము లకు ప్రధాన్యత చెప్పబడింది. రవి దశమంలో ఉండడం, దశమాధిపతి తృతీయ ములో శనితో కూడడం ఈ యోగ లక్షణం. ఉదాహరణకు మేష,వృషభ,వృశ్చిక లగ్నములవారికి సరియైన కారణములచే ఈ యోగము పట్టదనే చెప్పవచ్చును.

ధనూ,మకర,సింహా, కన్యాలగ్నముల వారికిదశమాధిపతి బుధ,శుక్రు లలో ఎవరోఒకరు అవ్వడం, వీరికి దశమంలో రవిఉన్నపుడు బుధ,శుక్రులు తృతీయ ములో ఉండడం అంటే రవికి 150 నుండి 180 భాగల దూరంలో ఉండడం జ్యోతిశ్శాస్త్రము ప్రకారము అసాధ్యమైన విషయమని చెప్పవచ్చును. ఈ కారణం చేత వీరికి రవియోగము ఏర్పడదు.వీటినన్నిటిని పరిగణనలోకి తీసుకుంటే రవియోగం అరుదుగా ఏర్పడుతుందని చెప్పవచ్చును.

జాతకము 45.పుట్టినతేది 21-03-1921 మద్యాహ్నం గం.12-0.(ఎల్.ఎమ్.టి) 10^0ఉ0 ',77^0తూ 35 '.

రవి	కుజ శుక్ర కేతు		ల
బుధ	రాశి		
			చంద్ర శని గురు
		రాహు	

		చంద్ర కుజ	కేతు
ల	అంశ		
బుధ			శుక్ర
శని రాహు		గురు	రవి

జననకాల కేతు మహాదశా శేషం.సం.4-9-10 రోజులు.

పై జాతకము(45) నందు దశమస్థానములో రవి, దశమాధిపతి గురుడు తృతీయస్థానమైన సింహంలో శనితో కలవడం జరిగింది. రవియోగమునకు నందు సంబంధించి ఇది విలక్షణమైన జాతకము. కేవలము ఒక్క యోగము ఆధారంగా జాతక బలమును నిర్ణయించడం కష్టసాధ్యమని చెప్పవచ్చును.

66 . గరుడ యోగము

నిర్వచనం–శుక్లపక్షమములో పగలుజన్మించినవారికి చంద్రుడున్న నవాం శాధిపతి తనఉచ్ఛరాశిలో ఉన్నపుడు అది గరుడయోగము అవుతుంది.

ఫలితములు– ఈ యోగమునందు జన్మించినవారు సత్పురుషులచే పూజించ బడేవారు, శత్రువులను జయించేవారు, మృదువుగా మాట్లాడేవారు, సౌఖ్యము కలిగినవారు, 34సంవత్సరములో విష భయము కలిగిన వారగుదురు.

వివరణ–ఈ యోగమునందు చంద్రునకు ప్రధాన్యతఇవ్వబడింది. చంద్రుడు ఉన్న నవాంశాధిపతి ఉచ్ఛస్థానములో ఉండడం. ఈ యోగము రాత్రి పుట్టిన వారికి కృష్ణపక్షములో పుట్టినవారికి పట్టదు. ఏ కారణంచేత 34వ సంవత్సరములో విషమువల్ల ప్రాణభయము ఏర్పడేది వివరముగా చెప్పబడలేదు. ఇటువంటి యోగములను విచారణ చేసేప్పుడు అనుభవములో అనేక జాతకము లను పరిశీలించి కాని ఒకఅభిప్రాయానికి రావడం కుదరదని చెప్పవచ్చును. బలమైన ఆయుర్దాయ యోగములు ఉన్నపుడు ఈవిషప్రమాదమును చెప్పకూడదు.

జాతకము 46.పుట్టినతేది 15-09-1861 మద్యాహ్నం గం.2-20.

			కేతు
	రాశి		
ల చంద్ర			కుజ శని గురు
రాహు		శుక్ర	రవి బుధ

బుధ కేతు			చంద్ర
	అంశ		
ల రవి			
	కుజ శుక్ర	శని	గురు రాహు

జననకాల చంద్ర మహాదశా శేషం.సం.3-1-24 రోజులు.

పైజాతకులు(46) పగలుజన్మించారు. శుక్లపక్షములో జన్మించడం జరిగింది. చంద్రుడున్న నవాంశ స్థానము మిథునము, దీని అధిపతి బుధుడు కన్యలో ఉచ్ఛస్థితిలో ఉండడంజరిగింది. వీరుప్రపంచఖ్యాతిగాంచిన భారతీయ ఇంజనీరుగా నాయకునిగా పేరుగాంచారు. వీరిమాట బహుసౌమ్యము. గరుడ యోగమునకు చెప్పబడిన లక్షణములు ఇక్కడసందేహాస్పదం. జ్యోతిశ్శాస్త్రములో గ్రహముల కలయికచే ఏర్పడినయోగములు ఆయాజాతకమునకు ఏమేరకు ఫలించాయోపరిశీలించాలేకాని ఇదేవిధంగాఉండాలనిచెప్పడంకుదరదనిచెప్పవచ్చును.

67. గో యోగము

నిర్వచనం-గురుడు తన మూలత్రికోణ స్థానమునందు ధనాధిపతితో కూడి ఉండగా, లగ్నాధిపతి ఉచ్ఛస్థానమునందున్న అదిగోయోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు గొప్ప వంశమందు జన్మించినవారు, ప్రభువులు, ధనవంతులు బలవంతులగుదురు.

వివరణ-గురుడు ధనకారకునిగా సంపదలను సూచించే గ్రహముగా తనమూల త్రికోణస్థానములో ద్వితీయాధిపతితో కూడి ఉండగా లగ్నాధిపతి తన ఉచ్ఛస్థానమునందు ఉండాలి. రవ్యాది గ్రహములకు వరుసగా సింహ, వృషభ,మేష,కన్య, ధనస్సు, తుల మరియు కుంభములు మూలత్రికోణస్థానములు అవుతాయి. వృశ్చిక మరియు కుంభలగ్నములవారికి ద్వితాయాధిపతి గురుడే అవ్వడంతో ద్వితీయాధిపతితో కలవడం అనేమాట వర్తించదు. గురునికి ధనస్సులో మొదటి 13భాగలు మూలత్రికోణముగా చెప్పబడింది. గోయోగము పట్టడానికి ప్రధానమైనది గురుని మూలత్రికోణస్థితి. మరోక విధంగా చెప్పాలంటే ఈయోగముగజకేసరి, వాసి,వేసియోగములవలె గురుడు మూల త్రికోణ స్థానములో అంటే మూలా నక్షత్రములో ఉండడం ఇందు ముఖ్యమైన విషయము.

జాతకము 47.పుట్టినతేది 02-01-1901 రాత్రి గం.8-0.(ఎల్.ఎమ్.టి) 12^0ఉ58 ',77^0తూ 34 '.

		చంద్ర కేతు	
	రాశి		ల
			కుజ
శని రవి బుధ గురు	శుక్ర రాహు		

కేతు		గురు	బుధ
	అంశ		చంద్ర
ల శుక్ర			
		రవి కుజ	శని రాహు

జననకాల చంద్ర మహాదశా శేషం.సం.2-5-21 రోజులు.

ఈ జాతకము(47)లో కర్కాటక లగ్నము, ద్వితీయాధిపతి రవి ధనస్సులో మూలానక్షత్రములో మూలత్రికోణస్థానములోఉన్న గురునితో కలవడం జరిగింది. లగ్నాధిపతి చంద్రుడు లాభస్థానములో ఉచ్ఛస్థితిఏర్పడింది. ఈ కారణములచే ఈ జాతకములో గోయోగము ఏర్పడింది. అయితే చంద్రునితో కేతువు, ధనస్సులో శనివ్యతిరేక ప్రభావాన్ని సూచించి ఈ యోగ ఫలితములను తగ్గించినవి. ఈజాతకముకేవలము గోయోగమునుసూచించుటకు గాను తెలియచేసినది.

68. గోళ యోగము

నిర్వచనం-పూర్ణ చంద్రుడు భాగ్యరాశిలో గురుశుక్రులతో కలసి ఉండగా, లగ్నము బుధనవాంశను పొందిన అది గోళయోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు విద్యా వినయములు కలిగిన వారు, కొన్ని గ్రామములకు నాయకులు, మృష్టాన భోజన ప్రియులు, దీర్ఘాయుర్దాయము కలిగి ఉందురు.

వివరణ-చంద్రుడు పూర్ణ చంద్రుడు అయినప్పుడు మాత్రమే ఈ యోగము ఏర్పడు తుంది. నవాంశ లగ్నము బుధునిదై ఉండాలి. ఒక విధంగా చెప్పాలంటే ఈ యోగములో గజకేసరియోగము మిళితమై ఉంటుంది. ఇక్కడ గురు, చంద్రులకు కేంద్ర స్థితి కాకుండా కలయిక జరుగుతుంది.

69. త్రిలోచన యోగము

నిర్వచనం-రవి,చంద్ర,కుజులు ఒకరికొకరు కోణములందుండగా ఏర్పడే యోగము త్రిలోచనయోగము అవుతుంది.

ఫలితములు- ఈ యోగమునందు జన్మించినవారు గొప్ప సంపదలు,శత్రు భయంకరులు, మేధావులు, దీర్ఘాయుర్దాయము కలిగినవారగుదురు.

వివరణ-ఏయోగము ఏర్పడినా లేకపోయినా గ్రహములన్ని ఒకదానికి ఒకటి కోణములలో ఉండడం అత్యంత శుభయోగముగా చెప్పబడింది. ఈ యోగములో జన్మించినవారికి జీవితము సాఫీగా జరగడం,ఎటువంటి చెడు ఫలితాలు అనుభవం లోకి రాకపోవడం జరుగుతుంది.

70. కులవర్ధన యోగము

నిర్వచనం-లగ్నాత్తు లేదా రవినుండి లేదా చంద్రుని పంచమంలో శుభ గ్రహములు ఉండగా అది త్రిలోచన యోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించిన వారు పుత్ర,పౌత్ర,ప్రపౌత్ర సుఖము,సంపదలు,ఆరోగ్యము, దీర్ఘాయువు కలిగి ఉందురు.

వివరణ– ఈయోగము పేరువలె శుభగ్రహములన్ని లగ్నాత్తు లేదా రవి లేదా చంద్రుని నుండి పంచమంలో ఉండవలసి ఉంటుంది. ఈయోగము వల్ల వీరివంశము తరతరాలపాటు విస్తరిస్తుంది. పుత్రులు, మనుమలు, ముని మనుమలు ఈవిధంగా ఎటువంటిఆటంకములులేకుండా సాగుతుంది. పంచమ స్థానము సంతానస్థానము ఈస్థానములో గ్రహములువల్ల ఈయోగము ఏర్పడు తుంది. వీరికి బహుసంతాన వంతులు అని కూడా చెప్పవచ్చును.

71. నుండి 102. నాభస యోగములు

వరాహమిహిరుడు తన బృహజ్జాతకములో వివిధయోగములను వివరించడం జరిగింది. ప్రొ.సూర్యనారాయణ రావుగారిచే ఆంగ్లంలోకి తర్జుమా చేయబడి జ్యోతిష్యం అభ్యసించే విద్యార్థులకు అత్యంతోపయోగముగా వివరించబడింది. యవనులు ఈ యోగములను నాభసయోగములనే పేరుతో వివరించడం జరిగింది.

ఈ నాభసయోగములు నాలుగు విభాగాలుగా చెప్పబడ్డాయి. అవి.,

అకృతి యోగములు	...	20
సంఖ్యా యోగములు	...	7
ఆశ్రయయోగములు	...	3
దళ యోగములు	...	2

		32

వరాహమిహిరుని అనుసరించి, ఈ నాభసయోగములకు కారణమయ్యే గ్రహములు తమతమ దశాంతర్దశలలో కాకుండా జీవితమంతా ఈ యోగముల ప్రభావము చూపించగలవని పేర్కొనడం జరిగింది.

71. యూపయోగము 72. ఇషుయోగము(శరయోగము) 73. శక్తియోగము 74. దండయోగము

నిర్వచనం–సర్వగ్రహములు లగ్నకేంద్రమునుండి నాలుగు రాశు లలో ఉన్నపుడు యూపయోగము, చతుర్థకేంద్రమునుండి నాలుగు రాశులలో ఇషు లేదాశరయోగము, సప్తమంనుండి నాలుగు రాశులలో శక్తియోగము, దశమం నుండి 4 రాశులలో ఉన్నపుడు దండయోగములు ఏర్పడతాయి.

ఫలితములు–యూపయోగము నందు జన్మించిన ఆత్మ రక్షణ,త్యాగ బుద్ధి, ధనసౌఖ్యము కలిగి ఉందురు. ఇషు లేదా శరయోగమునందు జన్మించిన

కారాగారములకు అధికారులుగా, కఠినబుద్ధి, శస్త్రములు తయారుచేయువారు లేదా ధరించువారగుదురు. శక్తియోగము నందు జన్మించిన మందబుద్ధి కలవాడు, స్వకులాచార విముఖుడు, మలిన వస్త్రధారణ చేయువారగుదురు. దండయోగము నందు జన్మించిన స్త్రీ సుఖ సౌఖ్యము లేనివారు, నీచవృత్తి కలిగి ఉందురు.

వివరణ–ఇపుడు చెప్పుకున్న యోగములు లగ్నమునుండి నాలుగు కేంద్రములనుండి ప్రారంభమైన 4రాశులందు రవ్యాది సప్తగ్రహములు ఉన్నపుడు ఏర్పడే ఆకృతియోగములు. అంటే 1,2,3,4 రాశులందు గ్రహములన్ని ఉన్నపుడు యుపయోగము, 4,5,6,7 లందు గ్రహములున్న శర లేదా ఇషుయోగము, 7,8,9,10 లందు గ్రహములున్న శక్తియోగము, 10,11,12,1 లందు గ్రహ ములున్న దంఢయోగము అవుతుంది.

వ్యక్తిగతమైన నా అభిప్రాయములో ఈ ఆకృతి యోగములు జాతకము పై ప్రభావమును ఎక్కువుగా చూపించవు కాని ఏరీతిగా జీవనము కలిగి ఉండేది హేతువులను తెలియచేస్తాయి. ఉదాహరణకు ఇషు లేదా శరయోగము నందు 4,5,6,7 స్థానములందు గ్రహములన్ని ఉన్నపుడు జైళ్ళు, లాకప్లు, సైనిక శిబిరములకు సంబంధించిన సంస్థలలో వృత్తి ఉండి వీటి విచారణలో దేశకాల మాన పరిస్థితిలకు అనుగుణంగా విచారణ చేయవలసి ఉంటుంది.

జాతకము48. పుట్టినతేది 01-10-1945 రాత్రి గం. 1-00. (ఐ.ఎస్.టి) 18^0ఉ52 ',72^0తూ 35 '.

			ల కుజ రాహు
	రాశి		శని చంద్ర
			శుక్ర
కేతు			రవి గురు బుధ

	కుజ	రవి బుధ గురు	ల
	అంశ		శని కేతు
రాహు			శుక్ర
	చంద్ర		

జననకాల శని మహాదశా శేషం.సం.3-8-5 రోజులు.

పై జాతకము(48)లో గ్రహములన్ని లగ్న కేంద్రమునుండి నాలుగు రాశులలో ఉండడంతో యూపయోగము ఏర్పడింది.

జాతకము 49. పుట్టినతేది 28-8-1921 రాత్రి గం. 8-30. (ఎల్.ఎమ్.టి) 6^0ఉ0 ',80^0తూ 10 '.

ల కేతు			చంద్ర
	రాశి		కుజ శుక్ర
			రవి బుధ
			గురు శని రాహు

కేతు			
కుజ ల శని	అంశ		
చంద్ర గురు			రవి శుక్ర
			బుధ రాహు

జననకాల రాహు మహాదశా శేషం.సం. 12-7-22 రోజులు.

పైజాతకము(49)లో గ్రహములన్ని చతుర్థకేంద్రమునుండి 4రాశుల్లోఅనగా 4,5,6,7 రాశులలో ఉండడంతో ఇషు లేదా శరయోగము ఏర్పడింది. ఈ నాభస యోగములు స్వతంత్రముగా ఫలితములను కలుగచేస్తాయా లేదా ఇతర యోగము లతో కూడి పనిచేస్తాయా అనేది మరోచోట ప్రస్తావించుకుందాం. ఈనాభసయోగములు జీవితానికి సంబంధించి ఏ విధంగా ప్రభావాన్ని కలిగి చేసేది అదిఏర్పడినరాశిపై అక్కడున్న గ్రహములపై ఆధారపడి విచారణచేయ వలసి ఉంటుంది.

పైన తెలియచేసుకున్న నాలుగు యోగములలో శర,శక్తి యోగములకంటే యూప,దండయోగములు కొంత మేర మంచి ఫలితాలనే కలుగచేస్తాయి. ఇందు గ్రహములు ఉన్నతఫలితాను కలుగచేస్తాయి.

75. నౌయోగము 76. కూటయోగము
77. ఛత్రయోగము 78. చాపయోగము

నిర్వచనం- లగ్న,చతుర్థ, సప్తమ,దశమ కేంద్రములనుండి ప్రారంభమై వరుసగా ఏడురాశులందు అవిచ్ఛిన్నముగా ఏడు గ్రహములున్న వరుసగా నౌ, కూట, ఛత్ర, చాప (ధను)యోగములు ఏర్పడును.

ఫలితములు-నౌయోగమునందు జన్మించిన కీర్తి,చంచల సౌఖ్యము, లోభ బుద్ధి కలిగిఉందురు. కూటయోగమునందు జన్మించిన కారాగృహములకు అధిపతులు, అబద్ధము లాడేవారగుదురు. ఛత్రయోగమునందు జన్మించినవారు బంధుసౌఖ్యము, వృద్ధాప్యంలో సౌఖ్యము కలిగి ఉందురు. చాప(ధను)యోగము నందు జన్మించిన సౌఖ్యము, మధ్యవయస్సులో సౌఖ్యము లేనివారగుదురు.

వివరణ-పైయోగములకు ప్రత్యేకమైన వివరణలు అవసరం లేదు. ఇందు సప్తగ్రహములు ఎటువంటి ఖాళీలేకుండా వరుసగా ఏడురాశులందు, లగ్నమునుండి, చతుర్థమునుండి, సప్తమమమునుండి, దశమమునుండి ప్రారం

భం కావాలి. ప్రాచీనాచార్యులచే తెలియచేయబడిన ఫలితములతోపాటు మనము కొంత పరిశీలన చేయవలసి ఉంటుంది.

నౌ యోగమును(75) పరిశీలిస్తే గ్రహములన్ని అదృశ్యచక్రములో (లగ్నము నుండి సప్తమము మధ్యలో) ఉండడంతో మంచి ఫలితములు కలుగ చేయడంతోపాటు జలము, జలసంబంధమైన వృత్తులు లేదా తద్వారా జీవనము కలిగి ఉంటారు. కూటయోగము(76)లో గ్రహములన్ని నాలుగు నుండి వరుసగా ఏడురాశులలో ఉండడం జరుగుతుంది. అంటే దృశ్యాదృశ్య చక్రములలో సగం సగంలో గ్రహములస్థితి ఉండడంతో పర్వతములు, గుహలతో సంబంధము కలిగి ఉంటారు. అంటే దుష్ట స్వభావులు,త్రాగుబోతులు, మోసగాళ్ళు,దొంగలుకు ఈ విధమైన యోగములు ఉండే అవకాశము ఉంది. ఇక ఛత్రయోగము(77)లో గ్రహములన్ని దృశ్యచక్రములో(7నుండి 1వరకు)ఉండడంతో మానసిక బలం ఎక్కువుగా ఉండడంతో శుభఫలితాలు ఏర్పడతాయని చెప్పవచ్చును. వీరికి ఆయుర్దాయము లెక్కించి దానిని మూడుభాగములుచేసి మొదటి,మూడవ భాగములలో సుఖముగా జీవిస్తారని, సంపదలు సుఖవంతమైన జీవితము కలిగిఉంటారని చెప్పవచ్చును. చాపయోగము(78)లో గ్రహములన్ని దశమ స్థానమునుండి చతుర్థంమధ్యలో ఉంటాయి. ఈయోగములో జన్మించిన సత్కర్మా సక్తి ఎక్కువుగా ఉంటుంది.

79. అర్ధ చంద్రయోగము

నిర్వచనం-గ్రహములన్ని కేంద్రేతర స్థానములనుండి అనగా ఫణపర ఆపోక్లీమస్థానములందు వరుసగా ఏడు రాశులలో ఉన్నపుడు అది అర్ధచంద్ర యోగము అవుతుంది.

ఫలితములు - అర్ధచంద్రయోగమునందు జన్మించినవారు సర్వజన ప్రియులు, అందమైనవారు, సర్వజనముఖ్యులగుదురు.

వివరణ-సప్త గ్రహములు నాలుగు ఫణపర స్థానములు, నాలుగు ఆపోక్లీమ స్థానములందు ఉండడం ద్వారా 8 రకములైన అర్ధచంద్రయోగములు ఏర్పడ తాయి. అవి (1) 2 నుండి 8 స్థానములమధ్య (2) 3 నుండి 9, (3) 5 నుండి 11,(4) 6 నుండి 12,(5) 8 నుండి 2, (6)9 నుండి 3,(7) 11 నుండి 5,(8)12 నుండి 6.

80. చంద్రయోగము

నిర్వచనం-గ్రహములన్ని 1,3,5,7,9,11స్థానములందుండగా అది చంద్ర యోగము అవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించిన ప్రభువులు లేదా ప్రభుసమానులుగా జీవిస్తారు. ఆత్మగౌరవము, విశేషంగా సంపాదన ఖర్చు కలిగి ఉంటారు.

వివరణ–ఇక్కడ గ్రహములన్ని బేసి లేదా విషమరాశులలో ఉండవలసి ఉంటుంది. గ్రహములన్ని సరిరాశులలో ఉన్నపుడు అది సముద్రయోగము(90) అవుతుంది. ఈయోగము అరుదుగా ఏర్పడుతుందని చెప్పవచ్చును. ఇక ఫలిత విషయమై పరిశీలిస్తే ఇది చక్రవర్తులను లేదా ప్రభువులను రూపొందించక పోయినా స్వజనులు లేదా స్వకులములో ఉన్నతులుగా ఉంచుటకు దోహద పడుతుంది.

81. గదాయోగము 82. శకటయోగము
83. విహంగయోగము

నిర్వచనం–గ్రహములన్ని ఏరెండు సమీప కేంద్రములందున్నను అది గదా యోగముఅవుతుంది. గ్రహములన్ని లగ్న, సప్తమ కేంద్రములందున్న శకట యోగము, గ్రహములన్ని సప్తమ, దశమ కేంద్రములందున్న విహంగ యోగము అవుతుంది.

ఫలితములు–గదాయోగమునందు జన్మించినవారు ధనవంతులు, దైవభక్తి కలిగి ఉందురు. శకటయోగమునందు జన్మించిన ధనహీనులు, శకటాది వాహనములచే జీవించువారు, కుత్సితురాలైన భార్యను కలిగి ఉందురు. విహగయోగమునందు జన్మించినవారు ఇష్టానుసారము తిరుగువారు, కలహప్రియులు, లోభ గుణము కలిగి ఉందురు.

వివరణ–బృహజ్జాతకమునందు పేర్కొన్న నాభసయోగములను వివరిస్తూ వరాహమిహిరులు వివిధ ఆకృతులచే ఏర్పడే గ్రహయోగములన్నిటి ఫలితమును వివరముగా తెలియచేయడం జరిగింది.

గదాయోగములో గ్రహములన్ని ఏ రెండు సమీప కేంద్రములలో ఉండవలసి ఉంటుంది. ఈవిధంగా 4రకాలైన గదాయోగములు ఏర్పడతాయి. అవి..

గ్రహములన్ని(1) 1,4 లలో గదాయోగము
(2) 4,7 లలో శనహయోగము
(3) 7.10లలో విభగయోగము
(4)10,1లలో ధురియయోగము అని

. యవనాచార్యులచే చెప్పబడ్డాయి.

ఈయోగములన్నిటిలోను రాహు, కేతువులకు స్థానములేదనే చెప్పవచ్చును. ఈగదాయోగము శుభయోగముగా భారతీయులచే పరిగణించబడినను

పాశ్చాత్య జ్యోతిశ్శాస్త్రము అనుసరించి దీనినే స్క్వేర్ ఏస్పక్ట్‌గా(Square Aspect) అనగా కేంద్రదృష్టిగా చెప్పబడి అశుభయోగముగా చెప్పబడింది.

శకటయోగములో గ్రహములన్ని లగ్న, సప్తమస్థానములలో ఉండవలసి ఉంటుంది. లగ్నసప్తమస్థానములు ఆకర్షణ స్థానములై జాతకుల దేహము, సప్తమము అంటే భార్యపై శుభాశుభగ్రహ మిశ్రమ ఫలితాలతో అననుకూలమైన ఫలితాలు ఏర్పడతాయి. ఈకారణంచే కష్టించిజీవించవలసి వస్తుంది. కుత్సితురాలైన భార్య కారణంగా ఇక్కట్లు పడడం జరుగుతుంది.

విహగయోగములో గ్రహములన్ని చతుర్ధ సప్తమస్థానములలో ఉండవలసి ఉంటుంది. ఈయోగముచే దుష్ఫలితాలే అనుభవంలోకి వస్తాయి. సదా తిరుగుతు ఉండడం వంటి ఫలితాలు ఏర్పడతాయి.

అయితే ఈనాటి సామాజిక పరిస్థితులను అనుసరించి ఈ యోగముల ఫలితములను అన్వయించుకోవలసి ఉంటుంది. ఈనాడు సేల్సుఏజంట్లు, రైల్వే గార్డులు, డ్రైవర్లు వంటి వృత్తులు ఉండే అవకాశము ఉంటుంది. ఈ యోగము బలము కలిగి ఉంటే చక్కగా అబద్ధం చెప్పేవారై ఉంటారు.

ప్రాచీనాచార్యులచే వివరించబడిన వివిధయోగములలో పరస్పర కేంద్రములలోఉండే గ్రహములచే పాపఫలితములు, గజకేసరి యోగాది విషయములలో చెప్పడానికి వీలులేదు. ఒకే యోగానికి సంబంధించి ఫలితాలను వివరించేప్పుడు ఈ జాతక బలముపై ఆధారపడి ఉంటుందని చెప్పవచ్చును.

జాతకము 50. పుట్టినతేది 01-11-1910 మధ్యాహ్నం గం.1-00. (ఎల్.ఎమ్.టి) 6^0ఉ0 ',80^0తూ 10 '.

పై జాతకము(50)లో 4,10 స్థానములందు గ్రహములన్ని ఉండడం జరిగింది. ఇందు రాహు కేతువుల స్థితి ఉండడంతో విహగయోగమునకు సంబంధించి విలక్షణ మైన జాతకముగా చెప్పవచ్చును.

	శని రాహు		
ల	రాశి		
		రవి బుధ శుక్ర గురు కుజ కేతు చంద్ర	

			కేతు
రవి	అంశ		శని
శుక్ర			
బుధ చంద్ర రాహు	కుజ గురు		ల

జననకాల రాహు మహాదశా శేషం.సం. 15-3-26 రోజులు.

82. వజ్రయోగము

83. యవయోగము

నిర్వచనం–శుభగ్రహములు లగ్నసప్తమములందు, పాపగ్రహములు చతుర్థ దశమములందుండగా అది వ్రజయోగము, దీనికి వ్యతిరిక్తంగా ఉన్న అది యవ యోగము అవుతుంది.

ఫలితములు–వజ్రయోగమునందు జన్మించినవారు సౌందర్యము కలవారు బాల్య వార్ధక్యములందు సుఖములు పొందు వాగదుదురు. యవ యోగమునందు జన్మించినవారు పరాక్రమవంతులు మధ్యవయస్సులో సౌఖ్యము కలవారగుదురు.

వివరణ–వజ్ర యవయోగముల మధ్య సున్నితమైన తేడా ఉంది. వజ్రయోగంలో లగ్న సప్తమములో శుభగ్రహములు,చతుర్థ దశమస్థానము లలో పాపగ్రహములు ఉంటే. యవ యోగములో లగ్న సప్తమములందు పాపగ్రహములు, చతుర్థ దశమ స్థానములందు శుభగ్రహములు ఉంటాయి.

ఫలితములలో మాత్రము విశేషమైన తేడాలు ఉంటాయి. వజ్రయోగ ములో సుందరమైన రూపము,ధైర్యము, సంతోషములు ఏర్పడితే యవయోగ ములో మధ్యవయస్సులో మాత్రమే శుభఫలితములు ఏర్పడతాయి.

అయితే అనుభవములో అనేక జాతకములు జాగ్రత్తగా పరిశీలించి కాని ఒక అభిప్రాయమునకు రాకూడదని చెప్పవచ్చును.

యవయోగములో జాతకుని లేదా అతని భార్య శరీరారోగ్యము, శారీరక సుఖముతగ్గే అవకాశము ఉంది. దీనికి లగ్న సప్తమ స్థానములో ఉన్న గ్రహములు కారకులైతే మిగిలిన జాతకములో గ్రహ స్థితులు బాగున్నపుడు అంటే బలమైన రాజయోగములు, స్థానబలము ఏర్పడినపుడు ఈ ఫలిత ములు విశేషంగా తగ్గుతాయి. మొత్తం మీద ఈ రెండు మరీ ముఖ్య యోగ ములు కాకపోయినా వీటి ఫలితములు మిగిలిన రాజయోగములతో కలసి ఫలితాలను సూచిస్తాయి.

ఉదాహరణకు ఈక్రింద జాతక చక్రములో(51) వజ్రయోగము ఏర్పడడం జరిగింది. లగ్నమందు గురుడు సప్తమములో శుక్రుని స్థితి, చతుర్థములో రవి మరియు దశమస్థానములో శని కుజుల స్థితి ఏర్పడింది.

జాతక చక్రం 52లో యవయోగమునకు చెందిన విలక్షమైన జాతకము.

జాతకము 51.

	ల గురు చంద్ర	రాహు	
	రాశి		రవి
శని కుజ			బుధ
	కేతు	శుక్ర	

జాతకము. 52

ల కుజ శని	కేతు		బుధ శుక్ర చంద్ర
	అంశ		రవి
గురు		రాహు	

86. శృంగాటకయోగం

87. హలయోగము

నిర్వచనం–గ్రహములన్ని లగ్న, పంచమ, నవమ కోణములందున్న అది శృంగాటక యోగము అవుతుంది. గ్రహములన్ని లగ్నము కాక మిగిలిన త్రికోణము లందున్న అది హలయోగము అవుతుంది.

ఫలితములు–శృంగాటకయోగమునందు జన్మించినవారు మధ్యవయస్సు దాటిన తరువాత సంతోషము కలిగినవారుగా ఉంటే హలయోగమునందు జన్మించినవారు వ్యయసాయము చేయువారగుదురు.

వివరణ–శృంగాటకయోగము అనగా నాలుగు దారుల మధ్య ప్రదేశం అని చెప్పవచ్చును. ఇందు గ్రహములన్ని లగ్న,పంచమ,భాగ్యస్థానములందు ఉంటాయి. వీటిలో లగ్నం దేహాన్ని, 5వ స్థానం సంతానాన్ని, 9వ స్థానం అదృష్టాన్ని సూచిస్తుంది. ఈ స్థానములు చక్కగా ఉన్నపుడు, జాతకులు జీవితం సాఫీగా, సంతానము, అన్నిటా విజయము కలుగుతాయి. శృంగాటకయోగము జన్మించిన మధ్యవయస్సు దాటిన పిదప సుఖములు కలుగుతాయి. ఆచార్యులీ విధంగాచెప్తే, నా పరిశీలనలో ఈ సుఖ సంతోషములు కలిగే వయస్సు అనేది ఆయా కోణములలో ఉన్న శుభగ్రహముల బలముపై ఆధారపడి ఉంటున్నట్లు తెలుస్తోంది. శుభగ్రహములు లగ్నముపై ప్రభావాన్ని చూపిస్తే బాల్యములోను, పంచమంలో మధ్యవయస్సులోను, నవమంలో చివరి భాగంలోను సుఖసంతో షాలు కలుగుతాయని చెప్పవచ్చును. దీనిని జ్యోతిష విద్యార్థులు వివిధ జాతక ములు పరిశీలించి తెలుసుకోవచ్చును.

ఉదాహరణ 53 శృంగాటకయోగానికి ఉదాహరణగా చెప్పవచ్చును.

జాతకము 53. పుట్టినతేది 28/29-4-1901 ఉదయం గం.4-47. (ఎల్.ఎమ్.టి) 32^0ఉ10 ',74^0తూ 15 '.

	ల రవి బుధ శుక్ర	కేతు	
	రాశి		
			చంద్ర కుజ
గురు శని	రాహు		

	బుధ	కుజ	ల
	అంశ		రాహు
కేతు			శుక్ర
గురు	చంద్ర శని		రవి

జననకాల శుక్ర మహాదశా శేషం.సం. 2-6-27 రోజులు.

హల అంటే నాగలి. దీనిని అనుసరించి ఈ యోగమునందు జన్మించిన వారు వ్యవసాయము చేస్తారని చెప్పవచ్చును. ఈ యోగములో మూడురకాలుగా ఏర్పడేఅవకాశముఉంది. అవి (1) 2,6,10స్థానములలో (2) 3,7,11 స్థానము లలో (3) 4,8,12స్థానములు. హలయోగము అనుసరించి వృత్తిని నిర్ణయించే అవకాశము ఏర్పడుతుంది. అనేక జాతకములలో ఈ యోగమును పరిశీలించిన పిదప చాలా మంది రైతులు, వ్యవసాయదారులు, ఎస్టేట్ మేనేజర్లు,జమిందార్లు, భూ స్వాములుగా స్థిరపడినట్లు తెలుస్తోంది.

88. కమల యోగం
89. వాపీ యోగము

నిర్వచనం-నాలుగు కేంద్రములందు సర్వగ్రహములున్న అది కమల యోగము అవుతుంది.-88.

గ్రహములన్ని ఫణపరములు లేదా ఆపోక్లీమములందున్న అది వాపీ యోగము అవుతుందు.-89.

ఫలితములు-కమలయోగమునందు జన్మించినవారు సాధరణమైన ధన సంపత్తి కలిగినను ఉన్నతమైన కీర్తి, గౌరవము,అనేక సుగుణములు కలిగి ఉంటారు. వాపీయోగమునందు జన్మించిన వారు విశేషంగా ధనాన్ని కూడపెట్టే వారగుదురు.

వివరణ-కమలా యోగము ఒకవిధంగా చతుస్సాగరయోగమునకు సారుప్యమున్న యోగముగా చెప్పవచ్చును. జాతకములో కేంద్రములు బల మైనవి, దీనితోపాటు నాలుగు కేంద్రములందు గ్రహములున్నపుడు ఈ జాతకము విశేషంగా బలపడుతుందని చెప్పవచ్చును.

కమలాయోగమువల్ల ధనసంపాదనా నేర్పుకంటే కీర్తి, గౌరవాదులు ఎక్కువగా ఉంటాయి. వాపిఅంటే కూపము, ఈ యోగమును పరిశీలిస్తే ఎక్కువ కష్టములేకుండా ధనసంపాదన చేసే విధానాన్ని సూచిస్తుంది. ఫణపరములు 2,5,8,11 మరియు ఆపోక్లీమములు 3,6,9,12 స్థానములలో సర్వగ్రహములు ఉండవలసి ఉంటుంది.

జాతకము 54లో వాపీయోగమును సూచించే విలక్షణమైన జాతకము. ఇందు ఫణపరములలో గ్రహములన్ని ఉండడం చూడవచ్చును.

జాతకము 54. పుట్టినతేది 25-7-1896 ఉదయం గం.10-52. (ఎల్.ఎమ్.టి) 18^0ఉ55 ',72^0తూ 54 '.

	కుజ		
రాహు	రాశి		రవి బుధ గురు శుక్ర
చంద్ర			కేతు
		శని	ల

	శని	కేతు	చంద్ర
గురు	అంశ		
			ల బుధ
	కుజ శుక్ర రాహు	రవి	

జననకాల చంద్ర మహాదశా శేషం.సం.4-4-24 రోజులు.

90. సముద్ర యోగము

నిర్వచనం-గ్రహములన్ని సరిరాశులలో ఉండగా అది సముద్రయోగము అవుతుంది.

ఫలితములు-సముద్రయోగమునందు జన్మించినవారు ఎటువంటి సమస్యలు భాద్యతలు లేనివారు లేదా ప్రభువులవలె జీవించువారగుదురు.

వివరణ-ఈ యోగము అరుదైనదని చెప్పవచ్చును. దీనికి కారణము పరిశీలిస్తే గ్రహములన్ని లగ్నాత్తు ద్వితీయమునుండి సరిరాశులలో ఉండడం జరుగుతుంది. లగ్నములో ఎటువంటి గ్రహము ఉండకూడదు.

ఇది వరాహమిహిరునిచే తెలియచేయబడిన ఆకృతి యోగములలో ఒకటి. నా అనుభవములో నేను పరిశీలించిన ముఖ్య విషయము జాతకములో మిగిలిన బలములు లేనపుడు ఆకృతియోగములు ఎటువంటి ఫలితాలను కలిగించలేవు. ఈయోగముతో 4విభాగాలని చెప్పుకున్న నాభసయోగములలో ఆకృతియోగములు పూర్తయినవి. ఇందలి వజ్ర మరియు యవయోగములలో గ్రహములన్ని కేంద్రము లందుండడంతో వరాహమిహిరుడు విభేదించినట్లు చెప్పవచ్చును.

బృహజ్జాతకంలో యవనాచార్యులు మరియు ఇతరులచే చెప్పబడినవి అని వివరిస్తూ ఆయన తనకు తాను ప్రశ్నించుకున్నట్లు "రవినుండి చతుర్థములో బుధ,శుక్రులు ఏవిధంగా ఉంటారు?" అని తర్కించుకోవడం జరిగింది. యవ, వజ్రాది యోగములందు రవి నుండి కేంద్రములందున్న బుధ,శుక్రులు అనేది రాశిచక్రమునుండి లేదా భావచక్రమునుండి పరిశీలించవలసి ఉంటుందా? రాశిచక్రమని చెప్పడంతోపాటు వరాహమిహిరులు 'భవన' అనేపదము ఉపయోగించుటచే రాశిచక్రమునే సూచించినట్లు చెప్పుకోవచ్చును.

అయితే వాస్తవంలో రవి నుండి కేంద్రములలో బుధ,శుక్రుల స్థితి సంభవించదు. కొందరు పండితుల ఉద్దేశంలో ఉన్నత రేఖాంశలలో రవి నుండి కేంద్రములో బుధ, శుక్రులు ఉండే అవకాశము ఉంది. ఈకారణముచేత ప్రాచీనాచార్యులు వీటిని రాశిచక్రము ఆధారంగానే నిర్ణయించవలసి ఉంటుందని తెలియచేసినట్లు చెప్పవచ్చును.

91. వల్లకీ యోగము

నిర్వచనం–గ్రహములన్ని ఏడురాశులందున్న అది వల్లకీయోగమవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించినవారు అనేక మంది మిత్రులు కలవారు, సంగీత సాహిత్యాదులయందు ఇష్టత కలిగినవారు, విద్వాంసులు, సంతోషము మరియు కీర్తి కలిగి ఉందురు.

వివరణ–ఇది సంఖ్యాయోగములలో మొదటియోగము. వల్లకీయోగమునకే వీణాయోగము అనే పేరుంది. ఇందు ఏడు గ్రహములు ఏవైనా ఏడు రాశులందు ఉండవలసి ఉంటుంది. ఒకొక్కసారి సంఖ్యాయోగములు ,ఆకృతి యోగములు కలసి ఏర్పడతాయి. ఇటువంటి ఆకృతి సంఖ్యాయోగములు కలసి ఏర్పడినపుడు ఆకృతియోగము ఫలితములను కలుగచేయగా సంఖ్యాయోగములు తమ ఫలితాన్ని కోల్పోవుటచే వీటిని పరిశీలించ నవసరము లేదు. దీనికి గల కారణమును పరిశీలిస్తే సాధరణముగా అన్ని జాతకములలోను గ్రహములన్ని ఏడు రాశులలోను లేదా అంతకంటే తక్కువ రాశులలోను ఉండి ఏదో రూపంలో సంఖ్యాయోగములు ఏర్పడతాయి. ఏ నాభసయోగము లేకుండా కేవలం సంఖ్యాయోగము ఏర్పడిన దీని ఫలితములను పరిగణనలోకి తీసుకోవలసి ఉంటుంది. వల్లకీ యోగమునుండి ఇకపై తెలియచేయబోయే ఆరు యోగములు సంఖ్యాయోగములని తెలుసు కోవచ్చును.

జాతకము 55. పుట్టినతేది 10-8-1937 ఉదయం గం.4-57. (ఎల్.ఎమ్.టి) 7^0ఉ0 ',79^0తూ 45 '.

శని		కేతు	శుక్ర
	రాశి		రవి
ల			బుధ
గురు	కుజ రాహు		చంద్ర

		చంద్ర	
ల రవి శుక్ర	అంశ		కేతు
రాహు			
గురు	శని	బుధ	కుజ

జననకాల చంద్ర మహాదశా శేషం.సం.5-10-15 రోజులు.

ఇదివల్లకీ లేదా వీణాయోగమును సూచించే విలక్షణమైన జాతకము. రాహు కేతువులు కాకుండా మిగిలిన గ్రహములు ఏడురాశులలో ఉండడం చూడవచ్చును. ఈయోగము స్వయంగా యోగిస్తుందా లేదా ఇతర బలమైన నాభస యోగములలో కలిసిపోయిందానేది పాఠకులు సులువుగానే గ్రహించవచ్చును.

92. దామిని యోగము

నిర్వచనం–రవ్యాది సప్తగ్రహములు ఏవైనా ఆరురాశులందున్న ఏర్పడే యోగము దామినీయోగము అవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించినవారు దానగుణము,పరోపకారము కలిగినవారు గోరక్షకులగుదురు

వివరణ–ఈ యోగముల ఫలితముల విషయములో ప్రాచీనాచార్యులు ఒకరితో ఒకరు విబేధించడం జరిగింది. ఉదాహరణకు ఈ యోగమునే తీసుకుంటే పైన తెలియచేసిన ఫలితములు వరాహమిహిరునిచే చెప్పబడినవి సారవళిలో మరొక రకంగా వివరించడం జరిగింది. అయితే శుభాశుభముల విషయములో అందరు ఒకేవిధంగా వివరించేరనే చెప్పవచ్చును. తెలివితేటలు, కీర్తి,సంపదలు దామినీ యోగ ఫలితములుగా చెప్పవచ్చును. వీటి ఖచ్చితమైన ఫలితములు మిగిలిన గ్రహ స్థితులు ఇతరయోగములపై ఆధారపడి ఉంటాయని చెప్పవచ్చును.

జాతకము56. పుట్టినతేది 11-10-1916 ఉదయం గం.5-55. 13^0ఉ35 ', 77^0తూ 35 '.

చంద్ర		గురు	
	రాశి		శని కేతు
రాహు			శుక్ర
	కుజ		ల రవి బుధ

		బుధ	
రాహు	అంశ		కుజ గురు శుక్ర
చంద్ర			ల రవి కేతు
			శని

జననకాల బుధుడు మహాదశా శేషం.సం.9-6-7 రోజులు.

ఇపుడు తెలియచేయబోయే ఈ రెండు జాతకములందు (56 & 57లు) దామినీ యోగమును పరిశీలించవచ్చును. అయితే నిశిత పరిశీలనతో చూస్తే 56 కంటే 57వ జాతకమునందు బలమైన స్థితి కలగడం, 56నందు లగ్నాధిపతికి బలహీనమైన స్థితి ఏర్పడితే జాతకము 57లో యోగకారకుడైన కుజుని పంచమస్థానస్థితి, లాభస్థానములో గురుని స్థితి ఏర్పడడం గమనించవచ్చును. సంపదలు కీర్తి విషయమై పరిశీలిస్తే 57 జాతకులకు విశేషంగా యోగించడం జరిగింది. ఇటువంటి ఉదాహరణలను అనుసరించి వివిధయోగములు ఏ విధంగా యోగాన్ని కలిగించేది పరిశీలించవచ్చును.

జాతకము 57. పుట్టినతేది 29-12-1893 రాత్రి గం.7-0. 11^0ఉ0 ', 78^0తూ 40 '.

రాహు		గురు	
శుక్ర	**రాశి**		ల
రవి	కుజ బుధ	శని	చంద్ర కేతు

బుధ	చంద్ర		
రాహు	**అంశ**		
గురు			ల కేతు
		శుక్ర శని	రవి కుజ

జననకాల చంద్ర మహాదశా శేషం.సం.8-1-15 రోజులు.

93. పాశ యోగము

నిర్వచనం-రవ్యాది సప్తగ్రహములు ఏవైనా ఐదురాశులందున్న ఏర్పడే యోగము పాశయోగము అవుతుంది.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు సన్మార్గముచే ధనసంపాదన చేయువారు, సదా బంధుమిత్రులతో కూడిన వారగుదురు.

వివరణ-సారవళిని అనుసరించి పాశయోగములో జన్మించినవారు బంధనము పొందువారగుదురని తెలియచేయబడింది. ఇతర బంధనాది యోగములను పరిశీలించకుండా కేవలం పాశయోగమును అనుసరించి బంధనాది యోగములను వివరించకూడదు. లగ్నము,లగ్నాధిపతి 6,8లందు పాశద్రేక్కాణములందున్న బలమైన బంధనయోగమగును.

ఇపుడు తెలియచేయబోయే 58 మరియు 59 జాతకములు పాశయోగమునకు చక్కని ఉదాహరణలుగా చెప్పవచ్చును.

జాతకము 58. పుట్టినతేది 4-3-1886 రాత్రి గం.11-30.16^0ఉ40 ', 81^0తూ 0 '.

బుధ			శని
రవి చంద్ర శుక్ర కేతు	**రాశి**		
			కుజ రాహు
	ల		గురు

	రవి గురు	కేతు	
	అంశ		బుధ
చంద్ర శని			
	కుజ రాహు	శుక్ర	ల

జననకాల రాహువు మహాదశా శేషం.సం.12-5-1 రోజులు.

ఈ జాతకులు(58) ప్రొవెన్షియల్ శాశనసభకు సభాధ్యక్షులుగా అనేకమార్లు జైలుశిక్షలను అనుభవించారు.దశమస్థానములోని రాహుకుజుల స్థితి వీరిపై శనిదృష్టి దీనికి బలమును కలిగించినవి. దశమస్థానముపై ఎటువంటి శుభదృష్టి లేకపోవడంతో పాశయోగము ప్రభావముచే అనేక మార్లు బంధనాదులను కలిగినవి. ఈజాతకమునందు ఏర్పడిన పాశయోగము కారాగారవాసానికి కారణమైనట్లు చెప్పవచ్చును.

జాతకము 59. పుట్టినతేది 07-09-1904 మధ్యాహ్నం గం.1-59. (ఐ.యస్. టి) 18^0ఉ52 ', 72^0తూ 35 '.

	గురు		
కేతు	**రాశి**		చంద్ర కుజ
శని			రవి రాహు
ల			బుధ శుక్ర

బుధ శుక్ర			గురు కేతు
కుజ	**అంశ**		
			ల శని
చంద్ర రాహు		రవి	

జననకాల బుధ మహాదశా శేషం.సం.15-1-24 రోజులు.

పైజాతకములో(59) దశమస్థానము బుధ, శుక్రులతో కూడిఉండడం, బుధునికి ఈస్థానమునందు ఉచ్ఛక్షేత్ర బలము కలిగిఉండడం,లగ్నముపై లగ్నాధిపతిగురునిదృష్టి ఏర్పడడం జరిగింది. ఈ జాతకులు భారతప్రభుత్వములో జాయింట్ సెక్రటరీ స్థాయిలో ఉద్యోగము చేసినవారు. ఈజాతకములన్ని వివిధ యోగములను పరిశీలించేపుడు ఎంత జాగ్రత్తగా విచారణచేయవలసినది గుర్తుచేస్తున్నాయి. పై రెండు జాతకములందు పాశయోగముపై శుభగ్రహముల దృష్టి ఫలితాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి.

94. కేదార యోగము

నిర్వచనం-రవ్యాది సప్తగ్రహములు ఏవైనా నాలుగు రాశులందున్న ఏర్పడే యోగము కేదారయోగము అవుతుంది.

ఫలితములు-వ్యవసాయము వల్ల జీవనోపాయము, ఇతరులకు సహాయం చేసే గుణం ఉంటుంది.

వివరణలు-అనేక జాతకములు పరిశీలించిన పిదప ఆకృతియోగములు అతి కష్టమైన వృత్తివిషయములో చక్కని సూచనను చేస్తున్నాయని నాకు స్ఫురిస్తోంది. ఇంతకుముందు పరిశీలించిన హలయోగము(యోగము 87)లో జాతకులు వ్యయ సాయము వృత్తిగా ఉంటుందని చెప్పబడింది. అదే విధముగా కేదారయోగ జాతకులు వ్యవసాయము వృత్తిగా కలిగి ఉంటారని చెప్పబడింది. అయితే సారవళిని అనుసరించి పైవృత్తితోపాటు జాతకులు మేధావులు లేదా చంచల స్వభావులై ఉంటారని చెప్పబడింది.

95. శూల యోగం ; 96. యుగ యోగము

97. గోళయోగము

నిర్వచనం-రవ్యాది గ్రహములు మూడు,రెండు, ఒక్కరాశీలోను ఉండగా అవి వరుసగా శూల,యుగ.గోళయోగములు అవుతాయి.

ఫలితములు-శూలయోగమునందు పుట్టినవారు సంపదలు లేనివారు, ధైర్యముక్రూరత్వము కలిగినవారు, యుద్ధమందైన గాయముల మచ్చలు కలిగిన వారగుదురు. యుగయోగమునందు జన్మించినవారు ధనహీనులు, సంఘ బహిష్కృతులు, మతభ్రష్టుడు లేదా నాస్తికులు, త్రాగుబోతులగుదురు. గోళ యోగమునందు జన్మించిన వారు దరిద్రులు, పేరులేనివారు, నిత్యము చింతలు పడేవారు,అందిరేచే వదలివేయ బడినవారగుదురు.

వివరణ-పైనతెలియచేయబడిన మూడు యోగముల కారణంగా దారిద్ర్యము, సంఘమునకు దూరముగా జీవించువారు, క్రూరబుద్ధి. చెడు అలవాట్లు కలిగికష్టముగా జీవించేవారుగా ఉందురు. కేవలం90^0అంతరంలో గ్రహములన్ని ఏకరాశిగా కూడడంతో పాటు పాపగ్రహములతో కలయికలచే తమ సహజ సిద్ధమైన తేజస్సుకోల్పోవడం జరుగుతుంది. ఏ యోగము లేని పరిస్థితి ఏర్పడుతుంది. ఒకజాతకములో శూలయోగము ఏర్పడిన జాతకులు బీదవారు, పోరాటములలో గాయములైనవారని చెప్పబడినప్పటికి లగ్న లేదా చంద్రబలము ననుసరించి స్వచ్ఛమైన వ్యక్తిత్వము కలిగి ఉండవచ్చును. ఈ విధముగా జాతక పరిశీలనలో అనేక ఆటంకములు ఏర్పడనా జ్యోతిష్య విద్యార్థులు తెలివితేటలతో వీటిని గమనించవలసి ఉంటుందని చెప్పవచ్చును.

జాతకము 60. పుట్టినతేది 08-12-1921 రాత్రి గం.12-15.0^0 ఉ05 ', 51^{0}తూ 30 '.

కేతు			
చంద్ర	రాశి		
	రవి బుధ శుక్ర		ల కుజ గురు శని రాహు

		శని	చంద్ర
రవి కేతు	అంశ		గురు
ల			రాహు
		బుధ	కుజ శుక్ర

జననకాల గురు మహాదశా శేషం.సం.05-1-18 రోజులు.

పై జాతకము(60)లో శూలయోగము ఏర్పడడం చూడవచ్చును. గ్రహములన్ని మూడు రాశులలో ఉండడం జరిగింది. వీరు బ్రిటిష్ రాయల్ ఎయిర్ ఫోర్స్‌లో కమాండర్‌గా పనిచేసినవారు. శూల యోగమునుకు చెప్పబడిన కొన్ని ఫలితములు ఏర్పడినా ప్రధానంగా చెప్పబడిన క్రూరత్వము లేదా ధనలేమి(బీదరికము) ఈ జాతకములో ఏర్పడకపోవడం గమనార్హం.

జాతకము 61.పుట్టినతేది 09-10-1923 సాయంత్రం గం.6-38. (ఐ.యస్. టి) 10^0ఉ58 ', 79^0తూ 25 '.

	ల		
కేతు	రాశి		
			రాహు
		శుక్ర	రవి బుధ గురు కుజ శని చంద్ర

బుధ కేతు		చంద్ర	
	అంశ		ల
కుజ			రవి
		శుక్ర శని	గురు రాహు

జననకాల చంద్ర మహాదశా శేషం.సం.7-0-00 రోజులు.

ఈ జాతకము(61)లో యుగయోగము ఏర్పడింది. గ్రహములన్ని రెండు రాశులలో ఉండడం గమనించవచ్చును. ఈ జాతకములో లగ్నము కాకుండా చంద్రుని నుండి పరిశీలించిన యుగ యోగ ఫలితములు విశేషంగా నియంత్రించ బడడం గమనించదగిన విషయము.

గోళయోగము చాలా అరుదుగా ఏర్పడే యోగము, గ్రహములన్ని ఒకే రాశిలో ఉండవలసి ఉంటుంది.

98. రజ్జు యోగం; 99. ముసల యోగము
100. నల యోగము

నిర్వచనం-గ్రహములన్ని చర,స్థిర, ద్విస్వభావ రాశులలో ఉండగా వరుసగా అవి రజ్జు, ముసల, నలయోగములు అవుతాయి.

ఫలితములు-రజ్జుయోగమునందు జన్మించినవారు, ప్రయాణములపై ఆసక్తి కలిగినవారు, సౌందర్యవంతులు, ఇతరదేశములు భాగ్యము కలిగినవారు కొంత క్రూర స్వభావము కలిగి ఉంటారు. ముసలయోగములో జన్మించినవారు ఆత్మగౌరవము, సంపదలు, స్థిరమైన బుద్ధి, కీర్తి, అనేక కార్యములు చేయువారు, అంగవైకల్యము కలిగి ఉందురు. నలయోగమునందు జన్మించిన వారు ధైర్యము కలవారు, అంగవైకల్యవంతులగుదురు.

వివరణ-ఇపుడు తెలియచేసిన పైమూడు యోగములు నాభసయోగ ములలో విభాగమైన ఆశ్రయయోగములని చెప్పవచ్చును. గ్రహములన్ని కేవలం చరరాశులందు, లేదా కేవలం స్థిరరాశులందు, లేదా ద్విస్వభావరాశు లందు ఉండవలసి ఉంటుంది. అయితే లగ్నము విషయమై ఎటువంటి వివరణ లేదు. కొందరు వ్యాఖ్యాన కర్తలను అనుసరించి అన్నిటా సమానంగా అంటే నాలుగు చరరాశులు లేదా స్థిరరాశులు లేదా ద్విస్వభావరాశులు అన్నిటా గ్రహములు ఉండవలసిఉంటుంది. అయితే గర్గుని అభిప్రాయములో చర, స్థిర, ద్విస్వభావ రాశులై ఉండవలసి ఉంటుందే కాని నాలుగు రాశులు లేదా ఒక రాశిలోనైనా ఉండవచ్చును. గ్రహములన్ని చరరాశులలో గ్రహములుండి మిగిలిన స్థిర, ద్విస్వభావరాశులు ఖాళీగా ఉన్న అది రజ్జుయోగము అవుతుంది.

జాతకము 62. పుట్టినతేది 01-11-1910 మద్యాహ్నం గం. 1-00. (ఎల్.ఎమ్.టి) 6^0ఉ0 ',80^0తూ 10 '.

	శని రాహు		
ల	రాశి		
		రవి బుధ శుక్ర గురు కుజ కేతు చంద్ర	

			కేతు
రవి	అంశ		శని
శుక్ర			
బుధ చంద్ర రాహు	కుజ గురు		ల

జననకాల రాహు మహాదశా శేషం.సం. 15-3-26 రోజులు.

ఈ జాతకము(62)లో గ్రహములన్ని చరరాశులలోఉండడంతో ఇది రజ్జు యోగమునకు ఉదాహరణగా చెప్పవచ్చును.

ఇదే విధంగా ముసల నలయోగములు ఏర్పడతాయి. రజ్జుయోగములో జన్మించినవారు సదా తిరిగేవారు, కీర్తి,సంపదలు కోసం అర్రులు చాచేవారై ఉంటారు. గ్రహములన్ని స్థిరరాశులలో ఉన్నపుడు స్థిరమైన బుద్ధి కలిగి ఉంటారు. గ్రహమున్ని ద్విస్వభావరాశులలో ఉండగా అసంతృప్తి నిరాశ కలిగి ఉంటారు.

101. స్రుక్ యోగము; 102. సర్ప యోగము

నిర్వచనం- శుభగ్రహములన్ని కేంద్రములందున్నపుడు అది స్రుక్‌యోగం అవుతోంది. అదే విధంగా పాపగ్రహములన్ని కేంద్రములందున్నపుడు అది సర్పయోగము అవుతుంది.

ఫలితములు-స్రుక్ యోగమునందు జన్మించినవారు సుఖములు కలవారు, వాహన సౌఖ్యము, అనేక విధములుగా సుఖములు కలిగి ఉందురు. సర్ప యోగమునందు జన్మించినవారు విషమ స్వభావము కలవారు, క్రూరులు మూర్ఖులుగా ఉందురు.

వివరణ-స్రుక్ యోగమునే మాలాయోగము అంటారు. ఈ మాలయోగము మరియు సర్పయోగములనే దళయోగములని పరాశరునిచే చెప్పబడింది. ఈ యోగములందు కేంద్రములలో మాత్రమే శుభగ్రహములు లేదా పాపగ్రహ ములు ఉండవలసి ఉంటుంది. ఇక ప్రధానముగా చంద్రుని(శుభాశుభత్వములతో సంబంధము లేకుండా) పరిగణించ నవసరము లేదు. చంద్రుని వదలివేయగా మిగిలిన ఆరు గ్రహములలో మూడు శుభగ్రహములు మూడు పాపగ్రహములు సమానంగా ఉంటాయి. ఈ విధముగా వరాహమిహిరునిచే తెలియచేయబడిన నాభసయోగములను పరిగణించవలసి ఉన్నది.

ఈ యోగములను గమనించేపుడు కొన్ని విషయములను గుర్తుంచుకోవాలి. ఆశ్రయయోగములు,ఆకృతి యోగములు, దళయోగములు, సంఖ్యాయోగము లను పరిశీలించేపుడు జ్యోతిష్యవిద్యార్థులు ఏవి ఏయోగములు అనే విషయ ములో పొరపాటులేకుండా పరిశీలించవలసి ఉంటుంది. ఒకొక్కసారి ఆశ్రయ యోగములు, ఆకృతియోగములుగా, సంఖ్యాయోగములు ఆకృతి యోగము లుగా, ఆశ్రయయోగములు సంఖ్యాయోగములతోను, దళయోగములు సంఖ్యా యోగములను పొరపాటు పడకుండా పరిశీలించాలి. రెండు విభాగములకు చెందిన రెండు యోగములు ఏర్పడిన దానిలో ఒకదానినే పరిగణనలోకి తీసుకో వలసి ఉంటుంది. వరాహమిహిరులు ఈ విషయాన్ని క్లుప్తంగా చెప్పినా స్పష్టంగా చెప్పడం జరిగింది.

యవ,అబ్జ,వజ్ర,అండజ లేదా పక్షి, గోళ,గద, శకట యోగములు ఆశ్రయ యోగములు(రజ్జు,ముసల,నల) వాస్తవంగా ఒకే రకమైనవి, ఆకృతియోగములు

శూల కేదార వంటి సంఖ్యాయోగములు, దళయోగములు(సృక్,సర్ప) వజ్ర,యవ యోగాలవలనే ఒకే రకమైన ఫలితాలను కలిగిస్తాయి. వీటిని మరితంగా పోల్చి పరిశీలించవలసి ఉంటుంది. ఉదాహరణకు ఒక జాతకములో చరరాశులైన కర్కాటక, తులా రాశులలో గ్రహములన్ని ఉన్నపుడు అది రజ్జుయోగము అవుతుంది. అంటే రెండు సమీమకేంద్రములలో గ్రహములన్ని ఉండడం జరిగింది.

వీటిలో ఒకటిలగ్నమైనపుడు గదాయోగము ఏర్పడుతుంది. అలాగై గ్రహములన్ని కర్కాటక, మకరరాశులలోనఉండి, లగ్నము ఈ రెండు రాశులలో ఒకటైతే ఇక్కడ రజ్జు మరియు శకటయోగములు ఏర్పడతాయి. ఇదే గ్రహస్థితులు మిధున, ధనూరాశులలో ఏర్పడిలగ్నము ఈ రాశులలో ఒకటి అయినపుడు అవి నల, శకటయోగములు అవుతాయి. ఇదే విధంగా ఆశ్రయ దళయోగములు, ఆకృతి సంఖ్యాయోగములతో సారుప్యముకలిగిఉంటాయి. ఈకారణంచేతనే వీటినన్నిటిని ఆశ్రయయోగాలుగా విభజించబడినా వరాహమిహిరునిచే అన్ని ప్రత్యేకముగా చెప్పబడ్డాయి. ఇక్కడ మరొక విషయము తెలియచేయాలి. సంఖ్యాయోగములు ఆకృతియోగములతో కలసినపుడు ఆకృతియోగములు ఫలితాలను ఇవ్వవు. ఆశ్రయయోగములు ఆకృతి యోగములతో కలసినపుడు ఆశ్రయ యోగములు ఫలితాలను ఇవ్వవు. దళయోగములు సంఖ్యాయోగములతో కలసి ఏర్పడినపుడు సంఖ్యాయోగములు, ఆశ్రయ యోగములు సంఖ్యా యోగములతో కలసి ఏర్పడినపుడు ఆశ్రయయోగములు ఫలితాలను కలుగచేయవు. ఈ కారణముచే ఏర్పడినయోగములు ఏర్పడినపుడు తగుజాగ్రత్తగా పరిశీలించి, రెండింటికిగల తేడాలను గమనించి పరిశీలించ వలసిన భాద్యత జ్యోతిష్యులపై ఉందనేది నిర్వివిదాంశము.

103. దుర్యోగము

నిర్వచనం - దశమాధిపతి 6,8,12లందుండగా అది దుర్యోగము అవుతుంది.

ఫలితములు-ఈ దుర్యోగములో జన్మించినవారు స్వయంకృషితో సాధించినవి అనుభవించలేనివారు, ఇతరుల చే తక్కువుగా చూడబడేవారు, సార్వబుద్ధి, ఇతరులను మోసంచేసే గుణము కలిగి ఇతర దేశములలో జీవింతురు.

వివరణ-జాతకము మొత్తం మీద దశమస్థానము ముఖ్యస్థానముగా వ్యక్తి యొక్క జీవితం సంతోషముగా గడవడానికి దశమాధిపతి బలయుక్తుడై ఉండవలసి ఉన్నది. దశమాధిపతి దుస్థానములందుండుటచే బలహీనుడవ్వడంతో ఇతరుల దృష్టిలోచులకనఅయ్యే అవకాశాలు ఎక్కువుగా ఉంటాయి. ఇదే కోవలో ఇతరులను మోసంచేసే గుణము, స్వార్ధము ఎక్కువుగా ఉంటాయి. ఈ యోగములో పుట్టిన వారు దైహికంగా కష్టిస్తే కాని జీవనం నడవని స్థితి ఏర్పడుతుంది. ఇంతవరకు చెప్పుకున్న దుస్థానములలో 12వస్థానము బలహీనమైనది కావడంతో దశమాధిపతి వ్యయస్థానస్థితి ఉన్నతమైన లక్షణములు కలిగి ఉండడంతో సమాజములో గౌరవానికి భంగములేని స్థితి ఏర్పడుతుంది.

104. దరిద్ర యోగము

నిర్వచనం-లాభాధిపతి 6,8,12లలో ఉండగా అది దరిద్రయోగమగును.

ఫలితములు-ఈ యోగమునందు జన్మించినవారు ఋణగ్రస్తులుగా ఉండడం, బీదరికము, అనేక రకములైన ఆటంకములు, లోభత్వము, క్రూరత్వము, నేరకాంక్ష కలిగి ఉంటారు.

వివరణ-ఈ యోగము చిన్న కారణముచే ఏర్పడిన, సాధరణమైన యోగము. జాతకములో ఈ యోగమేర్పడినపుడు కంగారుపడవలసిన అవసరం లేదు. లగ్నాధిపతి బలము కలిగి లాభాధిపతి షష్ఠమందున్నపుడు ఈ యోగ ఫలితము ప్రత్యేకంగా ఇబ్బంది కలిగించదు. కేవలము లోభత్వము, పాపకార్యసక్తి మాత్రమే ఉంటాయే కాని బీదరికం అనేది ఉండదు. బీదవారనగానే వారికి నేరకాంక్ష ఉంటుందని చెప్పకూడదు. ధనవంతులైనప్పటికి స్వార్ధ బుద్ధితో నేరములు చేసేవారు ఎక్కువుగానే ఉండడం గమనించవచ్చును. ఎవరికైనా ఇహసంపదలపై ఆసక్తి, ధనకాంక్ష ఉండడమేనిది సాధరణమైన విషయంగా పరిగణించి ఫలితములను విచారణ చేయవలసి ఉంటుంది.

105. హర్ష యోగము; 106. సరళ యోగము
107. విమల యోగము

నిర్వచనం-6,8,12 స్థానాధిపతులు 6,812 స్థానములలో ఉన్నపుడు వరుసగా హర్ష, సరళ,విమలయోగములు అవుతాయి.

ఫలితములు-హర్షయోగమునందు జన్మించినవారు అదృష్టవంతులు, సంతోషం, సదా జయము కలవారు,శారీరకంగా ధృఢమైనవారు, సంపదలు, కీర్తి, పాపపు పనులు చేయనివారగుదురు. సరళయోగమునందు జన్మించిన దీర్ఘాయువు, ధైర్యము,విద్య, శత్రువులపై జయము,అదృష్టము, ప్రసిద్ధి కలిగిన వారగుదురు. విమల యోగమునందు జన్మించినవారు సంతోషము,పొదుపు, స్వేచ్ఛ, మితీమీరిన దౌష్ట్యము కలిగిన వారగుదురు.

వివరణ-ఈ మూడు యోగములను పరిశీలించిన ఒక విషయము అవగతమవుతుంది. దుస్థానాధిపతులైనా వారు దుస్థానములందున్నపుడు వారు యోగ కారకులవ్వడం. ఈ యోగములలో జన్మించిన వారికి శుభఫలితములు చెప్పబడి

నను, అనుభవములో పరిశీలిస్తే దీనికి వ్యతిరిక్తమైన ఫలితాలేర్పడుతున్నట్లు తెలుస్తోంది. పరాశర లోమశులు దుస్థానాధిపతులు ఇతర దుస్థానములందున్న పుడు వారు తమ నైజనమునకు భిన్నంగా శుభఫలితాలు కలుగచేస్తారనే విషయాన్ని అంగీకరించ లేదు. అయితే వీరికి స్వభావసిద్ధంగా ఉండే క్రూరత్వము విశేషంగా తగ్గుతున్నట్లు తెలుస్తోంది. పరాశరల ఉద్దేశంలో షష్ఠాధిపతి షష్ఠంలో ఉంటే బంధువులతో విరోధము, 8,12లందుంటే అనారోగ్యము, విద్వాంసులచే తిరస్కారము, పరస్త్రీ సాంగత్యము కారణంగా ఇబ్బందులు ఏర్పడతాయని చెప్ప బడింది. ఈకారణముచే ఈయోగములను పరిశీలించేప్పుడు వాటికి గల నైసర్గిక శత్రుత్వములను పరిశీలించి ఫలిత విచారణ చేయవలసి ఉంటుంది.

108. శరీర సౌఖ్య యోగము

నిర్వచనం–లగ్నాధిపతి, గురుడు లేదా శుక్రుడు కేంద్రములందున్న అది శరీరసౌఖ్యయోగము అవుతుంది.

ఫలితములు–దీర్ఘాయుర్దాయము, సంపదలు, మరియు రాజకీయ అనుకూలత ఉంటుంది.

వివరణ–పైమూడూ కారకులు అంటే లగ్నాధిపతి, గురుడు,శుక్రుడు కేంద్రములందున్నపుడు ఏర్పడే ఈయోగము పైనతెలియచేసిన సౌఖ్యములన్ని అనుభవములోనికి వస్తాయి. ఈయోగము సర్వసాధరణమైనదైనా పరిశీలించడం కొంచెం అరుదనే చెప్పవచ్చును.

109. దేహపుష్టి యోగము

నిర్వచనం–లగ్నాధిపతి చరరాశిలో ఉండి శుభగ్రహములచే చూడబడిన అది దేహపుష్టియోగము అవుతుంది.

ఫలితములు–ఈ యోగమునందు జన్మించిన సంతోషము, చక్కని దేహము, సంపదలు సుఖములు కలిగి ఉంటారు.

వివరణ–అనేక అవసరములు ఉన్నప్పటికి సంతోషంగా ఉండడమనేది ఒకవరమని చెప్పవచ్చును. లగ్నాధిపతి చరరాశిలో ఉండగా ఏదైనాశుభ గ్రహము తప్పక చూడవలసి వస్తుంది. కొంతమందికి దేహరక్షణ లేకపోయినా సుఖములు కోసం చూసేవారై ఉంటే కొందరు సంపాదనాదులు తక్కువుగా ఉన్నా దేహమును చాలా జాగ్రత్తగా చూసుకుంటారు.

110. దేహకష్ట యోగము

నిర్వచనం–లగ్నాధిపతి పాపగ్రహముతో కూడి ఉన్నను లేదా అష్టమ స్థానము నందున్నను అది దేహకష్టయోగము అవుతుంది.

ఫలితములు–ఈయోగమునందుజన్మించిన ఎటువంటిసుఖములుఉండవు.

వివరణ–ఈ యోగము పేరుకు తగినట్లుగానే దేహానికి ఏ మాత్రము సుఖముఉండదు. శారీరక కష్టము చేసేవారికి ఈయోగము ఉంటుందని చెప్ప వచ్చును. అయితే శుభగ్రహముల దృష్టి లగ్నమునందున్న గ్రహముల స్థితిని విచారణ చేసి ఫలితములను విచారణ చేయవలసి ఉంటుంది.

111. రోగగ్రస్థ యోగము

నిర్వచనం–(అ) లగ్నాధిపతి లగ్నముందు 6,8,12 అధిపతులతో కలిసినను లేదా (ఆ)లగ్నాధిపతి బలహీనుడై కేంద్ర, కోణములందు ఎక్కడున్నను ఆ యోగము రోగగ్రస్థయోగము అవుతుంది.

ఫలితములు–ఈయోగమునందు జన్మించిన బలహీనమైన దేహము మరియు అనారోగ్యములు కలుగును.

వివరణ– ఈయోగము రెండురకములుగా చెప్పబడింది. అవి(1) లగ్నాధిపతి లగ్నమునందే ఉండి 6,8,12 అధిపతులతో కలవడం మరియు (2) లగ్నాధిపతి బలహీనుడై కేంద్రకోణములలో ఎక్కడైనాఉండడం. జ్యోతిష్య శాస్త్రం అనుసరించి ఒక విషయాన్ని గ్రహించవలసి ఉంటుంది. లగ్నాధిపతి బలహీనుడై కేంద్రకోణములందున్నపుడు కొంతమేర బలముపెరుగుతుంది. ఇక్కడ బలహీనుడు అనేమాటకు షడ్బలరీత్యా బలహీనుడైనపుడు అనే అర్థం చెప్పుకోవలసి వస్తుంది. ఇక్కడ కేంద్ర కోణములలో ఎక్కడున్నా ఈ బలహీన స్థితి ఉంటుంది. అదేవిధంగా అనుభవంలో పరిశీలిస్తే 6,8 అధిపతులకంటే వ్యయాధిపతికి పాపత్వం తక్కువనే చెప్పవచ్చును. లగ్నాధిపతి వ్యయాధిపతితో కలసినపుడు కారకత్వబలముచే ఆర్థికంగా ఇబ్బందులు ఏర్పడతాయే కాని దేహకష్టము కాని రోగగ్రస్తుడు అవ్వడంగాని సంభవించదు. ఈ యోగములో పుట్టినవారికి మంచి ఆరోగ్యము ఉండదని చెప్ప వలసి ఉంటుంది.వీరికి రోగ నిరోధక శక్తి తక్కువుగా ఉండడంతో తరచూ అనారోగ్యముల బారీనపడే అవకాశము ఉంటుందని చెప్పవచ్చును.

112 & 113. కృశాంగ యోగము

నిర్వచనం–లగ్నాధిపతి శుష్కరాశులలో ఉన్నను లేదా శుష్కగ్రహ రాశిలో ఉన్నను (112), నవాంశలగ్నము శుష్క గ్రహమునదైనను లేదా పాపగ్రహములు లగ్నమునందున్నను (113) అది కృశాంగయోగము అవుతుంది.

ఫలితములు–కృశించిన శరీరము లేదా సన్నని దేహము లేదా తరచు శారీరక మైన బాధలు కలిగి ఉంటారు.

వివరణ-శుష్కరాశులు అనగా మేషము,వృషభము,మిధునము,సింహము, కన్య, ధనస్సులు అవుతాయి. శుష్కగ్రహములు అనగా రవి,కుజ,శనులు ఆచరణ లో బుధుని కూడా శుష్కగ్రహముగానే పరిశీలించవలసి ఉంటుంది. అలాగా లగ్నము మరియు లగ్నాధిపతులు షడ్వర్గులలో ఎక్కువుగా శుష్క రాశులలో ఉన్నను ఇదే ఫలితాలను చెప్పవలసి ఉంటుంది.

జాతకము 63. జననతేది 8-8-1912 రాత్రి గం.7-23.(ఎల్.ఎమ్.టి) 13^{0} ఉ0', 77^{0}తూ34'.

రాహు		చంద్ర శని	
లగ్న	**రాశి**		రవి
			కుజ బుధ శుక్ర
	గురు		కేతు

	శని	శుక్ర	
రవి రాహు	**అంశ**		
లగ్న			చంద్ర బుధ కేతు
	గురు	కుజ	

జననకాల కుజ మహాదశా శేషం సం.6-0-10రో.

ఈ జాతకము(63)లో అంశలగ్నము శుష్క గ్రహమునకు సంబంధించినది. వీనిపై ప్రధానమైన పాపగ్రహమైన కుజుని దృష్టి ఏర్పడింది. ఈ కారణములచే ఈజాతకులు సన్ననిదేహముకలిగి కృశించినవానిలా కనపడేవారు.

114 & 116. దేహస్థూల్య యోగము

నిర్వచనం- లగ్నాధిపతి, లగ్నాధిపతి ఉన్న నవాంశాధిపతి జలరాశులందు ఉన్నను(114), లగ్నమునందు గురుదున్నను లేదా జలరాశియందున్న గురుడు లగ్నమును చూచినను(115), లగ్నము జలరాశియై శుభులతో కూడుకుని ఉన్నను లేదా లగ్నాధిపతి జలగ్రహమైనను(116) ఈ మూడు యోగములకు దేహస్థూల్య యోగములని పేరు.

ఫలితము-ఈ యోగములందు జన్మించినవారు లావుగా ఉందురు.

వివరణ-ఇక్కడ ధృఢమైన దేహమునకు ఊబకాయమునకు తేడా పరిశీలించవలసి ఉంటుంది. పైమూడు యోగములందు దేహస్థూల్యము అంటే అసహజంగా ఒళ్ళుపెరిగిపోవడమే కాని ధృఢమైన శరీరము కాదు. కర్కాటక, కుంభ, మకర,మీన, వృశ్చిక మరియు తులలు జలరాశులుగాను, చంద్ర,శుక్రులు జల గ్రహములు అవుతాయి. అయితే బుధ,గురుల స్థితి వీక్షణలు స్థూల్యమునకు కారణమగుటచే వీరిని జలగ్రహములుగానే పరిగణించవలసి ఉన్నది.

జాతకము 64. జననతేది 29-7-1909 సూర్యదయాది ఘ. 1-15. 13^{0} ఉ0', 77^{0}తూ34'.

కుజ	శని	రాహు	
	రాశి		లగ్న రవి బుధ
			గురు శుక్ర
	చంద్ర కేతు		

	శని		శుక్ర
చంద్ర	**అంశ**		రాహు
లగ్న కేతు			
	రవి	కుజ గురు	బుధ

జననకాల బుధ మహాదశా శేషం సం.6-5-23 రో.

ఈ జాతకము(63)లో జలరాశైన కర్కాటకము లగ్నము అవ్వడం, లగ్నాధిపతి సంపూర్ణ జలగ్రహమైన చంద్రుడు మరో జలరాశైన వృశ్చికమునందు ఉండడం జరిగింది. లగ్నాధిపతి చంద్రుడు అంశలో జలరాశైన కుంభములో ఉండి గురునిచే చూడబడడం కారణంగా దేహస్థూల్యము ఏర్పడినది.

117. సదాసంచార యోగము

నిర్వచనం-లగ్నాధిపతి లేదా లగ్నాధిపతి ఉన్న రాశ్యాధిపతి చరరాశు లందున్న అది సదాసంచారయోగము అవుతుంది.

ఫలితములు-జాతకులు సదా సంచారము చేస్తుంటారు.

వివరణ-ఈ రకమైన యోగము ట్రావెలింగ్ ఏజంట్లు,సేల్సు రిప్రెజెంటేటివ్‌లు, రాయబారులు, దేశసంచారము చేసేవారిలో సదా కనిపిస్తుంది. లగ్నము నవాంశ లగ్నము రెండు చరరాశులైన పుడు ఒక చోట నిలిచి ఉండలేనివారై ఉంటారని చెప్పవచ్చును.

118 & 122. ధన యోగములు

నిర్వచనం-లగ్నాత్తు పంచమస్థానము శుక్రునిదై, శుక్ర శనులు వరుసగా 5,11 లందున్న అది ధనయోగము(118), బుధుడు స్వక్షేత్రమునందుండగా అదిపంచమస్థానమై, చంద్రకుజులు లాభమునందున్నను (119), శని స్వస్థానము నందుండగా అదిపంచమమై, బుధ,కుజులు 11నందున్నను(120), రవి పంచమ స్థానమునందుండగా అది పంచమమై గురు,చంద్రులు 11నందున్నను (121), గురుడు స్వస్థానమునందుండగా అది పంచమమై, కుజ,చంద్రులు 11 నందున్నను (122) ఈ యోగమలన్నిటిని ధనయోగములు అంటారు.

ఫలితము–జాతకమునందు పై యోగములలో ఏది పట్టినను జాతకులు విశేష సంపాదన, సంపదలు కలిగినవారగుదురు.

